ఆదివారం
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
ఖమ్మం
fb.com/vaartha
Published from Khammam, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
13-6-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 134 పేజీలు: 8+16 వెల: 6.50

ఇటలీలో గాంధీ విగ్రహం ధ్వంసం 3లో
రాయ్‌బరేలి, వయనాడ్.. సందిగ్ధంలో రాహుల్ 5లో

# చంద్రబాబు 4.0 సర్కార్

ఏపిలో 'చంద్ర' హాసం





సింఎంగా ప్రమాణం చేసిన చంద్రబాబు



డిప్యూటీ సింఎంగా ప్రమాణం చేసిన పవన్

అట్టహాసంగా జరిగిన వేడుకలో సింఎంగా చంద్రబాబు, మరో 24 మంద్రి మంత్రులు ప్రమాణం

కొత్త మంత్రుల చేత ప్రమాణం చేయించిన గవర్నర్ నజీర్

డిప్యూటీ సింఎంగా పవన్ కల్యాణ్

మంత్రులలో అధిక శాతం కొత్తవారే

ప్రధాని మోడీ, అమిత్ షా, చిరంజీవి, రజనీకాంత్, పురందేశ్వరి తదితర అతిరథ మహారథులు హాజరు

బాబును ఆలింగనం చేసుకున్న ప్రధాని మోడీ

టిడిపి, జనసేన, బిజెపికి చెందిన అభిమానులు వేల సంఖ్యలో హాజరు

**విజయవాడ, జూన్12, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ నూతన ముఖ్యమంత్రిగా టీడీపీ.జెఎస్పీ,బిజెపి శాసన సభా పక్షనేత నారా చంద్రబాబు నాయుడు బుధవారం ఉదయం 11.27గంటలకు ప్రమాణ స్వీకారం చేసారు.విజయవాడ శివారు కేసరపల్లి ఐటి పార్కు సమీపంలో ఏర్పాటు చేసిన భారీ కార్యక్రమంలో సీఎంగా చంద్రబాబు చేత ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ చేత ప్రమాణ స్వీకారం చేసారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా చేస్తూ చంద్రబాబు అనే నేను అనగా సభకు హాజరైన జనం కేరింతలు కొట్టారు. >>2

## నేడు శాఖలు వెల్లడి

**విజయవాడ ,జూన్12, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోఏర్పడింది టీడీపీ, జెఎస్పీ, బిజెపితో కూడిన ప్రభుత్వం అనే విషయం ప్రతిక్షణం గుర్తుండాలని ఏపీ సీఎం చంద్రబాబునాయుడు నారా స్పష్టం చేసారు.మనం మంత్రివర్గంలో ఎవ్వరిది ఎక్కువ గుర్తింపునిచ్చే శాఖ అనే ఆలోచన చేయవద్దు.,ఎంత మేరకు పనితీరుతో ప్రభుత్వ సమర్దతను ప్రజలకు చూపిస్తామన్నది ముఖ్యమన్నారు. మంత్రిత్వశాఖలు, అధికారుల నడుమ సమన్వయం ఉండాలన్నారు. బుధవారం ఏపీ మంత్రి >>2

# రుణమాఫీపై వారంలో కేబినెట్ భేటీ

## అమలుకు మార్గదర్శకాలపై కసరత్తు

### కటాఫ్ తేదీపై పరిశీలన.. అర్హులైన రైతులందరికీ లబ్ధి

### ఆగస్టు 15లోగా రుణమాఫీ కచ్చితం: సిఎం రేవంత్



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్12:** రైతు రుణమాఫీ అమలు చేసేందుకు అనుసరించాల్సిన మార్గదర్శకాలపై ప్రభుత్వం కసరత్తు మొదలు పెట్టిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆగస్టు 15వ తేదీలోగా రైతులకు రుణమాఫీ చేస్తామని ఇప్పటకే తాను హామీ ఇచ్చానని ఆయన గుర్తు చేశారు. రుణ మాఫీపై చర్చించేందుకు విధివిధానాలు ఖరారు చేసేందుకు వారం రోజుల్లో రాష్ట్ర కేబినెట్ భేటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. రుణమాఫీ చేసేందుకు అవసరమైన ప్రభుత్వపరమైన నిర్ణయాలపై ఈ సమావేశంలో చర్చిస్తారు. ఈ మేరకు బుధవారం ముఖ్యమంత్రి కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది. రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం గడువు లోగా రుణమాఫీ చేసేందుకు సన్నాహాలు చేయాలని ఇటీవలే వ్యవసాయ శాఖ,ఆర్థిక శాఖ అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు.రాష్ట్రంలో రుణమాఫీ అమలు చేసేందుకు ఎన్ని నిధులు అవసరం.. దానికి తగ్గట్టుగా నిధుల సమీకరణకు ఉన్న ప్రత్యామ్నాయ మార్గాలు, అందుబాటులో ఉన్న వనరులన్నింటినీ ప్రభుత్వం పరిశీలిస్తోంది. మరోవైపు రుణమాఫీ అమలుకు ఏ తేదీని కటాఫ్‌గా తీసుకోవాలి, అసలైన అర్హులైన రైతులందరికీ లబ్ధి చేకూరేలా విధివిధానాలు ఎలా ఉండాలనే కసరత్తు మొదలు పెట్టింది. గతంలో జరిగిన రుణమాఫీ అమలు తీరును పరిశీలించడంతో పాటు అవసరమైతే ఇతర రాష్ట్రాల్లో రుణమాఫీ పథకాలు, కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే అమలు చేస్తున్న రైతు సంక్షేమ పథకాలకు అనుసరించిన పద్ధతులను అధికారులు అధ్యయనం చేస్తున్నారు.వాటి ప్రయోజనాలు, అనుసరిస్తున్న విధి విధానాలు నిర్దేశించిన అర్హతలను కూడా పరిశీలిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి(పిఎం కిసాన్) పథకంలో భాగంగా దేశంలో అర్హులైన రైతులందరికీ ప్రతి ఏడాది >>2



కొత్త ఆర్మీచీఫ్‌గా

## ఉపేంద్ర ద్వివేది

**న్యూఢిల్లీ,జూన్ 12:** ఆర్మీ కొత్తచీఫ్‌గా లెఫ్టినెంట్ జనరల్‌ఖ ఉపేంద్ర ద్వివేది నియమితులయ్యారు. ప్రస్తుత సైన్యాధిపతి లెఫ్టినెంట్ జనరల్‌మనోజ్ సి పాండేపదవీకాలం జూన్30తో ముగుస్తోంది. రెండేళ్లక్రిందట 2022 ఏప్రిల్ 30వ తేదీ ఆర్మీచీఫ్‌గా బాధ్యతలుచేపట్టిన మనోజ్ పాండే పదవీకాలం మే 31తోముగియగా లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో నెలరోజులు పొడిగించారు. దీనితో ఆర్మీకి కొత్తచీఫ్ ఎంపిక అనివార్యం అయింది. సీనియార్టీ ఆధారంగా వైస్‌చీఎగా ఉన్న లెఫ్టినెంట్‌జనరల్ ద్వివేదిని కేంద్ర ప్రభుత్వం ఎంపికచేసింది. 1964 జులై 1న జన్మించిన ఉపేంద్ర డిసెంబరు 12వ తేదీ 1984లో ఇండియన్ ఆర్మీకి చెందిన జమ్ముకాశ్మీర్‌రైఫిల్స్ లో >>2

# టెట్‌లో పెరిగిన ఉత్తీర్ణత

## పేపర్-1లో 67.13% ఉత్తీర్ణత... పేపర్-2లో 34.18%..




బుధవారం హైదరాబాద్‌లో టెట్ ఫలితాలు విడుదల చేసిన సిఎం రేవంత్

### ఉత్తీర్ణులైన వారికి ఉచితంగా డిఎస్సీ రాసే అవకాశం

### అర్హత సాధించని వారికి ఉచితంగా మరోసారి టెట్ రాసే అవకాశం

### ఫలితాలు విడుదల చేసిన సిఎం రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్12:** ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్)ఫలితాలు వెల్లడయ్యాయి. బుధవారం మధ్యాహ్నం ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి టెట్ ఫలితాలను విడుదల చేశారు. మొత్తం 2,86,381 మంది అభ్యర్థులు ఇందుకోసం దరఖాస్తు చేసుకున్నారని అధికారులు తెలిపారు. పేపర్-1 పరీక్షకు 85,996 అభ్యర్థులు హాజరు కాగా. 57,725 మంది ఉత్తీర్ణులయ్యారని పేర్కొన్నారు. పేపర్2కు 1,50,491 మంది హాజరు కాగా, వారిలో 51,443 అభ్యర్థులు అర్హత సాధించారని అధికారులు వివరించారు. పేపర్-1లో 67.13శాతం, పేపర్-2లో 34.18 శాతం మంది అర్హత సాధించారని అధికారులు పేర్కొన్నారు. 2023తో పోలిస్తే పేపర్-1లో 30.24శాతం పేపర్-2లో 18.88 శాతం ఉత్తీర్ణత పెరిగిందని చెప్పారు. ఫలితాల వివరాలు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటాయని అధికారులు వివరించారు. టెట్‌ఫలితాల కోసం వెబ్‌సైట్‌ను క్లిక్ చేయాలని సూచించారు. టెట్ అర్హత కాలపరిమితి జీవితకాలం ఉంటుంది. పేపర్-1లో ఉత్తీర్ణులైనవారు ఒకటి నుంచి ఐదు తరగతులకు బోధించే ఎస్జీటీ పోస్టులకు, పేపర్-2కు అర్హత సాధించిన అభ్యర్థులు ఆరు నుంచి 8వ తరగతి వరకు బోధించే స్కూల్ అసిస్టెంట్ ఉద్యోగాలకు అర్హులు. అయితే టెట్ దరఖాస్తుదారులకు రాష్ట్ర ప్రభుత్వం ఉపశమనం కల్పించింది. టెట్ దరఖాస్తుల విషయంలో ఎన్నికల కోడ్ కారణంగా పరీక్ష అర్జీ ఫీజు తగ్గింపుపై నిర్ణయాన్ని >>2



# తెలంగాణలో భూముల ధరలకు రెక్కలు

### 20 నుంచి 40 శాతం పెరిగే అవకాశం

### నెలాఖరు లోగా కొత్త రిజిస్ట్రేషన్ చార్జీలు

### గత యేడాది భారీగా తగ్గిన ఆదాయం

### లోటును పూడ్చుకునేందుకు నిర్ణయం

**హైదరాబాద్, జూన్ 12, ప్రభాతవార్త:** తెలంగాణలో భూముల ధరలు పెరగనున్నాయి. రాష్ట్రంలో వ్యవసాయ, వ్యవసాయేతర భూముల రిజిస్ట్రేషన్ చార్జీలను పెంచేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. భూముల విలువ సవరణపై ఇప్పటికే క్షేత్రస్థాయి అధ్యయనం పూర్తయింది. సీఎం రేవంత్ రెడ్డి ఆమోద ముద్ర పడగానే ఈ నిర్ణయం అమలులోకి రానుంది. దీంతో ఈనెలాఖరు లోగానే భూముల విలువ పెంచుతున్నట్లు ప్రకటన వెలువడే అవకాశం ఉందనీ, దీన్ని బట్టి రాష్ట్రంలో 20 నుంచి 40 శాతం మేర భూముల విలువ పెరిగే అవకాశం ఉందని రిజిస్ట్రేషన్ శాఖ వర్గాలు పేర్కొంటున్నాయి. గత మే నెలలో సీఎం రేవంత్ రెడ్డి స్టాంపులు రిజిస్ట్రేషన్ శాఖపై ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ శాఖ ద్వారా గత ఆర్థిక సంవత్సరంలో రూ.18500కోట్లమేర ఆదాయం సాధించాలని లక్ష్యంగా పెట్టుకోగా, అందులో కేవలం ప్రభుత్వానికి రూ. 14,295 కోట్లు మాత్రమే ఆదాయం సమకూరింది.లక్ష్యంలో 77% మాత్రమే ఆదాయం రావడంపై సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. >>2



బుధవారం ఖమ్మం పాత బస్టాండ్ నుంచి జగన్నాథపురం వరకు బస్సులో ప్రయాణించిన డి.సిఎం భట్టి

# బస్సులు బాగేనా?

## కరెంటు వస్తోందా.. గ్యారంటీలు ఎలా ఉన్నాయి!

### ఆర్టీసీ బస్సులో ప్రయాణించి మహిళలను వాకబు చేసిన డి. సిఎం భట్టి

**ఖమ్మం, జూన్ 12, ప్రభాతవార్త:** కరెంటు మంచిగా వస్తుందా..? ఉచిత ఆర్టీసి బస్సు ప్రయాణం ఎలా ఉంది ? ఎన్నిసార్లు ఉచితంగా ఆర్టీసి బస్సులో ప్రయాణం చేశారు..? అంటూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు బుధవారం సాయంత్రం ఖమ్మం పాత బస్టాండ్ నుంచి బోనకల్లు మండలం జగన్నాథపురం వరకు సామాన్యుడిలా ప్రయాణం చేస్తూ స్థానికులు పలు అంశాలపై ఆరా తీశారు. సామాన్యుడిలా టికెట్ కొనుక్కొని పల్లె వెలుగు బస్సులో డిప్యూటీ సీఎం ప్రయాణించడం అందరి దృష్టిని ఆకర్షించింది. నాగులవంచ గ్రామనికి చెందిన జానమ్మ, అనంతమ్మలతో డిప్యూటీ సీఎం ముచ్చటించారు. డిప్యూటీ సీఎం ప్రశ్నలకు వారు ఇరువురు స్పందిస్తూ బడి గుడి పేరంటాలకు ఉచితంగా బస్సులో వెళ్లడం మూలంగా డబ్బులు మిగులుతున్నాయి. ఆర్థికంగా కొంత వెసులుబాటు కలుగుతోందని సంతోషంగా సమాధానం ఇచ్చారు. ఈ క్రమంలో ఉచితంగా ప్రయాణం చేసే మహిళలకు జారీ చేస్తున్న జీరో టిక్కెట్ల విధానం గురించి కండక్టర్ శైలజను డిప్యూటీ సీఎం వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానికంగా మీడియాతో మాట్లాడుతూ డిప్యూటీ సీఎం పలు అంశాలు వెల్లడించారు. ఫ్రీ బస్సులు వాడుకుంటున్న మహిళలు చాలా సంతోషంగా ఉన్నారని భట్టి విక్రమార్క తెలిపారు. మహిళలకు రాష్ట్రంలో ఉచిత ప్రయాణం అమలు చేయడం వల్ల ఆర్టీసీ బలోపేతం అవుతున్నదని కొత్తగా 300పైగా బస్సులు కొనుగోలు చేశారన్నారు. అంతేకాకుండా ఆర్టీసీ విస్తరణకు దోహదపడుతుందని ఆయన అన్నారు. ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణంతో ప్రయాణీకుల సంఖ్య బస్సుల్లో పెరిగినందున కొత్త బస్సులు కావాల్సిన అవసరం ఏర్పడుతుందని డిప్యూటీ సీఎం వివరించారు. ఈ సందర్భంగా పాత బస్టాండ్‌లో పాతర్లపాడు గ్రామానికి వెళ్లే బస్సును డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రారంభించారు. ప్రతి నెలా రూ.300కోట్లకు పైగా మహిళలు ఉచితంగా ప్రయాణిస్తున్న డబ్బులను రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసికి చెల్లించడం వల్ల ఆ సంస్థ బలోపేతం అవుతుందని అన్నారు. కొత్త బస్సుల కొనుగోలు ఆర్టీసి విస్తరణకు ఉచిత బస్సు పథకం ఎంతగానో దోహదపడుతుందని గత ప్రభుత్వంలో ఆర్టీసి ఉంటుందా..? మూసివేస్తారా...? అమ్మివేస్తారా..? ప్రతినెల జీతాలు ఇచ్చే పరిస్థితి కూడా ఉండేది కాదని, ఆర్టీసి అమ్మేస్తారన్న వార్తలు కూడా వచ్చాయని అలాంటి దుస్థితిలో ఉన్న ఆర్టీసీని ఉచిత ఆర్టీసీ పథకం ద్వారా ప్రజా ప్రభుత్వంలో ఆర్థికంగా బలోపేతం చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలోవైరా శాసన సభ్యులు రాందాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# పుస్తకాలు, యూనిఫాంలు విద్యార్థులకు ఇచ్చేశాం

### -ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 12:** ప్రొఫెసర్ జయశంకర్ బడిబాటలో భాగంగా ఈసారి ప్రభుత్వ పాఠశాలలపై ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టిసారించామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రైవేటు మోజు నుంచి బయటపడేలా పిల్లల తల్లిదండ్రుల్లో మార్పు తెచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు బుధవారం ముఖ్యమంత్రి కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది.నాణ్యమైన విద్యను అందించే సర్కార్ పాఠశాలలు పునఃప్రారంభమైన రోజునే విద్యార్థులకు యూనిఫాం,పుస్తకాలను పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. ఒకటో తరగతి నుంచి 12వ తరగతి వరకు చదువుతున్న 21,19,439 మంది విద్యార్థులకు రెండు జతల యూనిఫాంలను ప్రభుత్వం పంపిణీ చేస్తోంది, ఈసారి రెండు జతల దుస్తులకు అవసరమైన క్లాత్‌ను సరఫరా చేయాలని కోరుతూ విద్యాశాఖ టెస్కో ఎండీకి ఇండెంట్ పెట్టింది, ఇప్పటికే ఒక జతకు సరిపడే క్లాత్ టెస్కో సరఫరా చేసింది. అన్ని ప్రభుత్వ,జెడ్పీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలు,ఎయిడెడ్ పాఠశాలలు, రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ సొసైటీ, మైనారిటీ సొసైటీ,కేజీబీవీ,అర్బన్ రెసిడెన్షియల్ స్కూళ్లు,ట్రైబల్ వెల్ఫేర్ స్కూళ్లలో చదివే విద్యార్థులందరికీ ఈ యూనిఫాం అందిస్తుంది. విద్యార్థులకు యూనిఫాం కుట్టే బాధ్యతలను ఈసారి స్వయం సహాయ సంఘాలకు ప్రభుత్వం అప్పగించింది. దీంతో దాదాపు 30వేల మహిళా సంఘాలకు ఉపాధి లభించింది. పాఠశాలలు పునఃప్రారంభమైన బుధవారం రోజున 21,19,439 మంది విద్యార్థులకు ఒక జత యూనిఫాం అందుబాటులో ఉండేలా ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. ఈనెలాఖరులోగా రెండో జత కూడా పంపిణీ చేసేలా చర్యలు చేపట్టింది. 6వ తరగతి నుంచి 12వ తరగతి వరకు చదివే విద్యార్థుల కోసం 1,11,97,976 నోట్ బుక్‌లను ఇండెంట్ ఉంచారు. వీరిలో తొలిరోజున 11,65,995 విద్యార్థులకు ఈ నోట్ పుస్తకాలు పంపిణీకి అందుబాటులో ఉంచారు. 2024-25 సంవత్సరానికి 25,80,291 మంది విద్యార్థులకు >>2



కువైట్‌లో అగ్ని ప్రమాదం దృశ్యం

# కువైట్‌లో ఘోర అగ్నిప్రమాదం

### 45 మంది సజీవదహనం

### వారిలో పలువురు భారతీయులు

**కువైట్, జూన్ 12:** కువైట్‌లో ఘోర అగ్ని ప్రమాదం సంభవించింది. దక్షిణ కువైట్‌లోని మంగాఫ్ నగరంలోని ఓ అపార్ట్‌మెంట్ భవనంలో మంటలు చెలరేగి పలువురు భారతీయులు సహా 45 మంది సజీవదహనమయ్యారు. అగ్ని ప్రమాదానికి గురైన భవనంలో పెద్ద సంఖ్యలో కేరళకు చెందిన కుటుంబాలు నివాసం ఉంటున్నట్లు స్థానిక మీడియా తెలిపింది. ఈ భవనం యజమాని కూడా కేరళకు చెందిన ఎన్బీటిసి సంస్థల అధినేత కేజీ అబ్రహాం అని పేర్కొంది. బుధవారం తెల్లవారుఝామున 4.30 గంటలప్రాంతంలో భవనంలో ఉన్న లేబర్ క్యాంప్ కిచెన్‌లో మంటలు చెలరేగినట్లు వెల్లడించాయి. మంటలు చెలరేగిన తర్వాత కొంత మంది భవనంపై నుంచి దూకిప్రాణాలు కాపాడుకున్నారు. >>2



# ఒడిశా కొత్త సిఎంగా మోహన్‌చరణ్

### ప్రమాణ స్వీకారానికి హాజరైన ప్రధాని మోడీ, రాజ్‌నాథ్

**భువనేశ్వర్,జూన్ 12:** ఒడిశాలో పాతికేళ్లపాటు కొనసాగిన నవీన్‌పట్నాయక్ బిజెడి ప్రభుత్వాన్ని గద్దెదించి తొలిసారిగా బిజెపి ప్రభుత్వం ఏర్పాటు అయింది. గిరిజన నేత గత ప్రభుత్వంలో పార్టీ విప్‌గా పనిచేసిన మోహన్‌చరణ్ మాఝీ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసారు. ప్రధాని నరేంద్రమోడీ, కేంద్ర మంత్రి అమిత్‌షా, జెపినడ్డా, రాజ్‌నాథ్ ఇతర ఎన్డీయే మంత్రులు తరలి వచ్చిన ఈ వేడుకలో మాఝీ చేత గవర్నర్ రఘుబర్‌దాస్ ప్రమాణం చేయించారు. మోహన్‌తోపాటు డిప్యూటి సీఎంలుగా కనక్‌వర్ధన్‌సింగ్ దేవ్, ప్రవతి పరీదా ఉపముఖ్యమంత్రులుగా ప్రమాణ స్వీకారంచేసారు. మరికొందరు >>2


బుధవారం విజయవాడలో సభావేదికపై అభివాదం చేస్తున్న ప్రధాని మోడీ, చిరంజీవి, పవన్ కల్యాణ్


వేదికపై సూపర్ స్టార్ రజనీకాంత్ దంపతులు, బాలకృష్ణ


మాజీ గవర్నర్ తమిళసైతో మాట్లాడుతున్న కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, చిత్రంలో వెంకయ్య, చిరాగ్‌పాశ్వాన్

# చంద్రబాబు4.0 సర్కార్

>> చంద్రబాబుకు జైజై ,చంద్రన్న జైఅంటూ నినాదాలు చేసారు.తెలుగుదేశం, జనసేన,బిజెపి నేతలు కార్యకర్తలు తమ స్దానాల్లోనే నిలుచుకుని చప్పట్లతో అభినందనలు పలికారు.ఈ ఉత్తేజభరిత వాతావరణలో చంద్రబాబు ముఖ్యమంత్రి చంద్రబాబు సజల నేత్రాలతో ఉద్విగత్నకు గురవుతూ రాజ్యాంగ నిర్దేశిత ప్రమాణపత్ర అంశాలను ప్రస్తావిస్తూ ఆయన ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసారు.చంద్రబాబు ముఖ్యమంత్రి తెలంగాణా లేని ఏపీకి ప్రమాణ స్వీకారం చేయడం ఇది రెండవ సారి.అంతకు ముందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఆయన రెండు పర్యాయాలు ముఖ్యమంత్రిగా వ్యవహరించారు.మొత్తంగా ఆయన నాలుగవ సారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు.అనంతరం చంద్రబాబు మోములో అత్యంత ఉత్సాహం కన్పించింది.దాదాపు వేదికపై ఉన్న అందరిని పలుకరించి.కరచాలనం చేసారు.చంద్రబాబు ప్రమాణం స్వీకారం సందర్భంగా వివిధ ప్రాంతాలను భారీగా కార్యకర్తలు తరలివచ్చారు.ఏపీ నుంచి తెలంగాణా విడిపోయిన తరువాత ఏపీకి ఆయన రెండవ పర్యాయం సీఎంగా ప్రమాణం చేసారు.ప్రమాణ స్వీకారం సందర్భంగా ఆ వేదికపైన,దిగువన దాదాపు చంద్రబాబు కుటుంబ సభ్యులున్నారు.ఎంతో ఉత్కంఠంగా సాగిన అసెంబ్లీ ఎన్నికల్లో అసాధారణ విజయం సాదించారు చంద్రబాబు,.నాలుగవ పర్యాయం ప్రమాణం స్వీకారం చేసిన దార్శనికుడు చంద్రబాబు.అయిదేళ్ళ కితం ఎన్నికల్లో కేవలం 23 స్దానాలకు ఆయన పార్టీ పరిమితం అయిది.ఈ దశలో ఆయన ప్రత్యర్ధి పక్షం నుంచి తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు.జైలు పాలయ్యారు.అయినా వెనుకంజ వేయక జనసేనతో కలిసి ప్రభుత్వంపై పోరాడి విజయం సాధించారు.మిత్ర పక్షాలతో కలిసి 164 స్దానాలు గెలుచుకుని నాలుగవ సారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారంచేసారు.1978లో 28 ఏళ్ళ వయసులో ఎమ్మెల్యేగా ఎన్నికై శాసనసభలో ప్రవేశించిన తరువాత ఇప్పటి వరకు 45 ఏళ్ళ సుదీర్ఘ రాజకీయ ప్రయాణం చేసారు.1995 సెప్టెంబరు1 ఆయన తొలిసారి ముఖ్యమంత్రి పగ్గాలు చేపట్టారు.1999లోను,2014లోను ఏపీ ముఖ్యమంత్రి పనిచేసారు.ఇప్పుడు 2024 జూన్12న ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసారు.రేపు బాధ్యతలు స్వీకరిస్తారు.ఇక చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి వచ్చిన నరేంద్రమోడీని చంద్రబాబు,పవన్ ఘనంగా సత్కరించారు.ఆయనకు శ్రీవెంకటేశ్వరుని శిల్పం అందించారు. చంద్రబాబు,పవన్ ఎప్పటికి కలిసి పనిచేయాలని మోడీ వారిని కోరారు.

**ప్రధాని మోడీని ఆలింగనం చేసుకున్న చంద్రబాబు**

ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం నారా చంద్రబాబునాయుడిని ప్రధాని నరేంద్రమోడీ పుష్పగుచ్చం అందించి అభినందించారు.ఈ సందర్భంలో చంద్రబాబు తీవ్ర భావోద్వేగాని గురయ్యారు.మోడీకి పాదవందనం చేసేందుకు ప్రయత్నం చేయగా ఆయనను మోడీ ఆయనను ప్రేమతో ఆలింగనం చేసుకున్నారు.బాబు భుజం తట్టారు.ఈ ఘటన ప్రమాణ స్వీకార వేదికపై అపూర్వంగా నిలిచింది.చంద్రబాబు మోడీతో మాట్లాడుతున్నంత సేపు చిరునవ్వులు చిందించారు.ఈ సందర్భంలో మీరు దూరదృష్టి కలిగిన మహానేత అవంటూ బాబును మోడీ ప్రశంసించినట్లు సమాచారం.మీ చాణక్యం,ఓర్పు మీకు విజయాన్ని అందించాయంటున్నారు. చంద్రబాబు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి కేంద్రమంత్రులు అమిత్‌షా,జెపి నడ్డా,నీతిన్ గడ్కార్,చిరాగ్ పశ్వాన్,నందమూరి బాలకృష్ణ,పన్నీరుసెల్వం, మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండే,మాజీ గవర్నర్ పన్నీరు సెల్వం,మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు,సుప్రీం కోర్టు పూర్వప్రధాన న్యాయమూర్తి జస్టిస్ నూతల పాటి వెంకటరమణ,తమిళ, తెలుగు మెగాస్టార్లు రజనీకాంత్, చిరంజీవి,రాంచరణ్,బిజెపి ఏపీ చీఫ్ దగ్గుపాటి పురందేశ్వరి.చంద్రబాబు,పవన్ కల్యాణ్ కుటుంబ సభ్యులు హాజరయ్యాయి.

# నేడు శాఖలు వెల్లడి

>> మండలి ప్రమాణ స్వీకారం పూర్తయిన తరువాత సీఎం చంద్రబాబు ఇంట్లో మంత్రులతో ఆయన సమావేశమయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ జగన్ నాశనం చేసిన వ్యవస్దలను బాగు చేయాలని,రాష్ట్ర నిర్మాణంలో మంత్రులదే కీలక బాధ్యత అని చంద్రబాబు స్పష్టం చేసారు.ఓఎస్డీలు,పీఏలు,పీఎస్‌ల విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు.గత ప్రభుత్వంలో మంత్రుల వద్ద పనిచేసిన వారిని చేర్చుకోవద్దు. శాఖల వారిగా శ్వేతపత్రాలు సిద్దం చేసి ప్రజల ముందుంచుదామన్నారు.
పరిపాలనలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి చంద్రబాబు మంత్రులకు వివరించారు.తాను సీఎంగా ఉన్నప్పటి పరిస్దితికి, ఇప్పటి పరిస్దితిపై చాలా వ్యత్యాసం ఉందన్నారు.మంత్రులు అబీష్టాలు,వారి సమర్దత మేరకు గురువారం లోపుగా మంత్రిత్వశాఖలు కేటాయిస్తామన్నారు.మరో మారు అందరికి చెబుతున్నానని,ప్రతి విషయంలో అధికారులతో సమన్వయం చేసుకుని ముందుకు వెళ్ళాలని సూచించారు.మీరు నాపై పెట్టుకున్న నమ్మకాన్ని ఒమ్ముకానివ్వను,. కలిసినడుద్దాం,మళ్ళీ నవ్యాంధ్రకు అభివృద్దిపరంగా గుర్తింపు తెద్దామన్నారు.జగన్ ప్రభుత్వంలో సంక్షేమం పేరిట జరిగిన అక్రమాలు ప్రజలకు వివరించాలన్నారు. చంద్రబాబును పలువురు మంత్రులు వ్యక్తిగతంగాను కలిసి మాట్లాడారు.

# కొత్త సిఎంగా మోహన్‌చరణ్

>> ఎమ్మెల్యేలు మంత్రులుగాప్రమాణస్వీకారంచేసారు. రాజధాని భువనేశ్వర్‌లోని జనతా మైదానంలో జరిగిన ప్రమాణ స్వీకారానికి బిజెడి అధినేత మాజీ ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్‌కూడా హాజరు అయ్యారు.పలువురు బిజెపిరాష్ట్రాలముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులు పలువురు పాల్గొన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీకి పనిచేసిన హేమానంద బిశ్వాల్, గిరిధర్ గమాంగ్ మాత్రమే ఒడిశాకు గిరిజన ముఖ్యమంత్రులుగా పనిచేయగా ఇపుడు మాఝి మూడో గిరిజన ముఖ్యమంత్రిగా నిలిచారు. ముందురోజు జరిగిన శాసనసభా పక్ష సమావేశంలో మోహన్‌చరణ్‌ను తమ నేతగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.
మోహన్‌చరణ్ ప్రముఖ గిరిజన నేతగా గుర్తింపు పొందారు. ఆయన తండ్రి ఒక సెక్యూరిటీ గార్డుగాపనిచేసారు. ఆధ్యాత్మిక భావాలు కల మోహన్‌చరణ్ మాఝి విద్యార్థి దశనుంచి ఆర్ఎస్ఎస్‌కు దగ్గరయ్యారు. డిగ్రీ పూర్తిచేసిన తర్వాత సరస్వతీ విద్యామందిర్‌లో ఉపాధ్యాయునిగాపనిచేసారు. తర్వాత న్యాయవాదిగా కొన్నిరోజులుపనిచేసారు. ఆ తర్వాత 1997నుంచి 2000వరకూ మాఝి సర్పంచిగా పనిచేసారు. బిజెపి గిరిజన మోర్చాకు ప్రధాన కార్యదర్శిగా ఉండేవారు. కియోఝర్ అసెంబ్లీస్థానంనుంచి 2000వ సంవత్సరంనుంచి వరుసగా నాలుగుసార్లు ఎన్నికయ్యారు. 2019 నుంచి 2024వరకూ శాసనసభలో బిజెపి సభాపక్ష కార్యదర్శిగాను, చీఫ్ విప్‌గా విధులునిర్వహించారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో 147 స్థానాలకుగాను బిజెపి 78 చోట్ల గెలిచింది. బిజుజనతాదళ్ 51, కాంగ్రెస్ 14, ఇతరులు నాలుగుచోట్ల గెలిచారు. ముఖ్యమంత్రి అభ్యర్థిపేరును చెప్పకుండానే ఎన్నికల్లో ముమ్మరప్రచారంచేసిన కాషాయ పార్టీప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన సీట్లు సాధించింది. లోక్‌సభ స్థానాల్లోనున బిజెపి ఎక్కువ గెలిచింది. 20 స్థానాల్లో బిజెపి గెలిస్తే కాంగ్రెస్ ఒకస్థానంలోను గెలిచాయి. బిజెడి ఒక్కస్థానం కూడా గెలవలేకపోయింది.

**SINGAM KUIL RED WEDNESDAY**
DrawDate on:12/06/24

DAY - SINGAM SERIES Dr No:243
1st Prize Rs.100000/- 789861
2nd Prize Rs.7000/- 52331
3rd Prize Rs.3500/-
04578 11116 14539 43363 44089
62191 62952 81647 96581 97944
4th Prize Rs.200/-
1289 2730 2895 2936 5433 5502 5641
5774 6334 7720
5th Prize Rs.100/-
0104 0566 2054 2242 3010 4954 5039
7369 7396 8039
6th Prize Rs.50/-
0017 1930 3376 5365 7418 8154 8835
0084 2017 3422 5546 7527 8231 9032
0134 2056 3464 5684 7585 8235 9049
0236 2099 3612 5727 7654 8342 9080
0427 2148 3613 5836 7670 8348 9268
0743 2211 3895 5912 7689 8357 9280
0845 2675 4020 6023 7802 8380 9528
1118 2683 4086 6274 7867 8434 9676
1244 2705 4154 6531 7875 8437 9848
1309 3085 4214 6668 7945 8570 9927
1432 3134 4327 6700 7980 8617
1573 3213 4619 7107 7991 8619
1607 3232 4813 7118 8022 8735
1644 3291 5345 7123 8135 8776
1845 3352 5346 7283 8144 8786

DAY - KUIL SERIES Dr No:243
1st Prize Rs.100000/- 553921
2nd Prize Rs.7000/- 24751
3rd Prize Rs.3500/-
02765 03473 25114 26779 27872
29270 31370 40369 48573 76164
4th Prize Rs.200/-
0082 0627 0644 0821 1883 2702 2727
3512 6879 7766
5th Prize Rs.100/-
0368 0590 0832 2709 2908 5033 6107
9116 9508 9758
6th Prize Rs.50/-
0163 1142 2695 3750 5747 7251 8770
0176 1176 2721 3765 5833 7367 8773
0232 1331 2778 3895 5878 7369 8972
0234 1462 2888 3897 5920 7594 9050
0281 1536 3000 4330 5924 7638 9057
0292 1599 3048 4431 5964 7642 9091
0498 1738 3069 4767 5973 7658 9250
0515 1742 3201 4859 6115 7799 9343
0585 1911 3421 4888 6219 7880 9357
0638 1940 3483 5021 6279 8122 9460
0690 1965 3525 5118 6383 8236
0826 2142 3551 5228 6613 8266
0842 2170 3667 5241 6746 8357
0972 2335 3724 5474 6994 8424
1050 2606 3748 5672 7132 8622

**ROSA DEAR PEARL WEDNESDAY**
DrawDate on:12/06/24

DAY - ROSA SERIES Dr No:243
1st Prize Rs.100000/- 245432
2nd Prize Rs.7000/- 53885
3rd Prize Rs.3500/-
05522 07705 07807 12625 14239
50988 64408 74117 75108 97110
4th Prize Rs.200/-
1433 4163 4367 5391 6025 6082 6832
6857 7037 7048
5th Prize Rs.100/-
0750 1635 1864 1944 2492 3379 8477
9236 9482 9962
6th Prize Rs.50/-
0080 1572 2891 3911 5159 7051 8957
0091 1610 2984 3981 5233 7057 8987
0289 1657 3117 4041 5388 7269 9055
0377 1662 3130 4055 5476 7748 9076
0424 1675 3207 4061 6011 7814 9287
0548 1723 3214 4132 6046 7877 9828
0640 1884 3230 4307 6183 8048 9835
0646 2066 3303 4313 6327 8082 9874
0773 2105 3391 4342 6331 8114 9915
0797 2202 3513 4360 6614 8133 9999
0807 2301 3594 4430 6686 8139
1061 2453 3632 4709 6800 8323
1095 2519 3636 4796 6868 8389
1398 2750 3648 4824 6874 8393
1557 2829 3791 5124 6889 8501

DAY - DEAR SERIES Dr No:243
1st Prize Rs.100000/- 432828
2nd Prize Rs.7000/- 12340
3rd Prize Rs.3500/-
09606 29940 42785 50627 50634
62172 74172 82312 83606 98141
4th Prize Rs.200/-
0671 2970 3316 3431 4484 5526 5611
5910 8490 8497
5th Prize Rs.100/-
0508 0631 1310 3178 3338 5472 6159
8186 8393 9075
6th Prize Rs.50/-
0220 2182 3705 4651 6134 7767 9385
0308 2233 3747 4776 6382 7768 9676
0430 2281 3841 4989 6439 7814 9712
0512 2405 3988 5071 6481 7992 9750
0531 2609 4211 5229 6490 8016 9770
0639 2633 4213 5530 6494 8065 9774
0672 2666 4229 5576 6500 8452 9784
0677 2678 4312 5699 6692 8454 9816
1100 2735 4361 5721 6912 8556 9841
1248 2813 4437 5874 7003 8635 9875
1251 2820 4490 5908 7007 8642
1605 3329 4569 5925 7058 8717
1667 3493 4586 5962 7249 8844
1774 3562 4607 5985 7291 8898
1835 3632 4608 6039 7443 9104

**THANGAM VAIRAM FORTUNE WEDNESDAY**
DrawDate on:12/06/24

DAY - THANGAM SERIES Dr No:243
1st Prize Rs.100000/- 851674
2nd Prize Rs.7000/- 51635
3rd Prize Rs.3500/-
06960 08506 25127 35995 39651
45219 49370 83409 88065 90776
4th Prize Rs.200/-
2324 2426 3512 4336 5619 5954 6204
6858 9381 9674
5th Prize Rs.100/-
0479 0859 2370 2692 4351 4487 6008
6829 9596 9813
6th Prize Rs.50/-
0112 1297 3168 4706 6177 7815 9249
0169 1389 3180 4729 6178 7858 9349
0274 1448 3386 4753 6344 7969 9357
0369 1491 3677 4993 6617 8069 9444
0489 1672 3725 5068 6633 8077 9522
0673 1895 3796 5238 6887 8086 9548
0702 2033 3797 5251 6916 8114 9606
0832 2120 3968 5272 6963 8414 9771
0878 2219 4145 5550 7272 8420 9775
0960 2243 4235 5557 7344 8549 9869
0983 2580 4278 5676 7493 8698
1052 2917 4311 5746 7496 8820
1074 2953 4423 5753 7647 9032
1099 3056 4496 6145 7663 9063
1213 3097 4635 6147 7713 9175

DAY - VAIRAM SERIES Dr No:102
1st Prize Rs.50000/- 768245
2nd Prize Rs.7000/- 78213
3rd Prize Rs.3500/-
11989 19924 29117 35466 39332
66558 69166 82765 89563 98076
4th Prize Rs.200/-
0657 1252 1693 2251 2336 2571 2989
4142 4553 9595
5th Prize Rs.100/-
1753 1970 3695 3996 4528 5514 5786
6273 6906 9079
6th Prize Rs.50/-
0195 1651 4032 5358 7072 7936 9178
0204 1688 4462 5583 7110 7969 9236
0219 1707 4499 5838 7122 8201 9239
0604 1721 4520 6102 7172 8204 9319
0800 1842 4540 6105 7213 8223 9331
0980 1884 4699 6236 7232 8394 9496
1171 2301 4763 6253 7249 8573 9502
1192 2550 4842 6302 7450 8598 9576
1284 2797 4850 6370 7532 8623 9794
1419 3168 5037 6411 7606 8656 9944
1437 3235 5149 6490 7613 8698
1449 3257 5151 6658 7693 8898
1506 3755 5164 6814 7703 8933
1520 3784 5168 6881 7767 8949
1535 4030 5239 7040 7859 9175

**NALLANERAM MANI FORTUNE WEDNESDAY**
DrawDate on:12/06/24

DAY - NALLANERAM SERIES Dr No:243
1st Prize Rs.50000/- 536920
2nd Prize Rs.7000/- 44979
3rd Prize Rs.3500/-
02641 03609 05496 32204 44704
49013 52962 64780 94082 99415
4th Prize Rs.200/-
0922 1074 2729 5225 5787 6947 7693
7798 8267 8322
5th Prize Rs.100/-
0330 0802 2760 2929 3081 3479 4614
6540 8219 9660
6th Prize Rs.50/-
0051 1830 3726 4904 5803 7125 9015
0107 1949 3732 4972 5868 7470 9052
0199 1980 3734 4999 6106 7570 9198
0261 2087 3775 5037 6124 7597 9325
0271 2096 3811 5049 6150 7938 9449
0609 2293 3853 5055 6221 7952 9524
0915 2321 3972 5079 6470 7962 9763
0934 2351 3973 5132 6657 8408 9887
0978 2417 3992 5256 6824 8429 9983
1093 3105 4112 5299 6916 8547 9998
1326 3319 4114 5366 6927 8798
1415 3330 4169 5410 6994 8858
1459 3418 4323 5440 6995 8871
1579 3430 4505 5617 7028 8912
1583 3502 4604 5755 7053 8950

DAY - MANI SERIES Dr No:102
1st Prize Rs.50000/- 719702
2nd Prize Rs.7000/- 65413
3rd Prize Rs.3500/-
00545 12879 32995 35229 49902
51999 58303 71906 89760 94752
4th Prize Rs.200/-
1091 3084 4424 4513 5783 6258 6581
7610 8235 9116
5th Prize Rs.100/-
0168 0951 0994 1726 3866 4144 6950
7246 7636 7739
6th Prize Rs.50/-
0252 1371 3105 4657 6198 7512 9171
0261 1441 3307 4706 6307 7564 9292
0269 1483 3355 4751 6487 7665 9330
0451 1691 3429 4782 6508 7715 9387
0493 1954 3436 4866 6524 7732 9494
0539 2025 3613 5182 6538 7809 9563
0566 2082 3682 5209 6677 8186 9683
0676 2267 3732 5238 6690 8190 9733
0684 2277 3786 5369 6767 8211 9931
0696 2358 3802 5586 6784 8293 9948
0992 2373 3828 5626 6840 8875
1011 2463 3885 5628 6970 9025
1084 2553 4087 5687 7049 9055
1328 2686 4379 6020 7108 9057
1358 2976 4519 6044 7172 9122

**KUMARAN VISHNU STAR WEDNESDAY**
DrawDate on:12/06/24

DAY - KUMARAN SERIES Dr No:243
1st Prize Rs.50000/- 263813
2nd Prize Rs.7000/- 47592
3rd Prize Rs.3500/-
04327 15323 34641 44968 49626
58107 66144 80890 85062 97164
4th Prize Rs.200/-
2515 2701 3266 6360 6895 7850 8097
9084 9150 9979
5th Prize Rs.100/-
0149 2770 3215 4002 4691 4801 7364
7639 9375 9654
6th Prize Rs.50/-
0047 1912 3220 4197 5431 6868 8671
0084 1922 3224 4315 5579 6976 8774
0300 2333 3303 4394 5656 7024 8872
0305 2386 3321 4429 5683 7028 8892
0440 2484 3369 4476 5700 7046 9027
0670 2571 3412 4482 5791 7052 9152
0751 2574 3506 4657 5881 7064 9365
0789 2757 3554 4664 5957 7135 9637
0842 2874 3688 4762 6039 7196 9644
1251 2940 3820 4924 6207 7456 9981
1348 3006 3881 5056 6384 7559
1353 3032 4054 5078 6427 7984
1510 3047 4059 5168 6759 8114
1524 3166 4118 5381 6793 8598
1851 3218 4127 5399 6837 8606

DAY - VISHNU SERIES Dr No:243
1st Prize Rs.50000/- 935204
2nd Prize Rs.7000/- 64630
3rd Prize Rs.3500/-
01650 02644 08732 17896 52817
55209 64807 73996 77767 99818
4th Prize Rs.200/-
0740 1469 1858 3344 4160 5541 6187
6188 8656 8778
5th Prize Rs.100/-
0358 0830 2464 4763 4802 5748 5831
6423 6961 8169
6th Prize Rs.50/-
0211 1223 2932 4406 6400 7953 9101
0222 1381 2958 4493 6484 8179 9330
0449 1576 3073 4556 6526 8322 9419
0460 1583 3213 4592 6591 8378 9620
0739 1603 3243 4730 6692 8432 9650
0741 1662 3348 4773 6822 8446 9651
0750 1758 3399 4892 6832 8476 9801
0870 1797 3411 5171 6863 8514 9814
0995 1875 3625 5268 7099 8524 9961
1014 1915 3914 5299 7309 8613 9982
1080 1955 3921 5747 7454 8672
1087 2686 3987 5839 7584 8765
1089 2728 4215 5932 7833 9063
1147 2780 4262 5962 7837 9080
1218 2823 4323 6089 7931 9097

**SWARNALAXMI LION EMERALD WEDNESDAY**
DrawDate on:12/06/24

SWARNALAXMI SERIES Dr No:243
1st Prize Rs.50000/- 436932
2nd Prize Rs.7000/- 93681
3rd Prize Rs.3500/-
14929 25699 36465 47623 58253
58867 69535 69852 71476 82928
4th Prize Rs.200/-
0023 0198 0883 1700 3412 4167 5642
7764 8744 9330
5th Prize Rs.100/-
0634 1521 2870 3840 4203 5542 7884
7901 8473 8517
6th Prize Rs.50/-
0067 1754 3166 4789 6407 7575 9266
0109 1759 3307 4804 6620 7680 9279
0224 1857 3329 4889 6657 7815 9416
0270 1880 3557 5487 6729 7859 9435
0283 1888 3955 5537 6782 7937 9487
0302 2153 3968 5560 6861 7980 9741
0336 2546 3982 5611 6914 8022 9743
0372 2551 4152 5649 6935 8483 9831
0950 2561 4182 5658 6982 8749 9961
0957 2567 4260 5752 7043 8791 9965
1285 2731 4346 5954 7112 8809
1382 2750 4413 5997 7157 8875
1565 2767 4548 6047 7278 8923
1722 3088 4598 6234 7318 8947
1740 3089 4675 6367 7533 9000

DAY - LION SERIES Dr No:102
1st Prize Rs.50000/- 824926
2nd Prize Rs.7000/- 81849
3rd Prize Rs.3500/-
13748 24211 35113 35929 46564
57490 68399 79309 81490 92756
4th Prize Rs.200/-
1261 1413 1992 2310 2673 3884 4688
6333 8684 9169
5th Prize Rs.100/-
1132 1402 2683 2920 3484 3563 3707
6889 7337 7403
6th Prize Rs.50/-
0076 2105 3539 4970 6189 7899 9059
0183 2151 3577 4978 6244 7947 9071
0435 2182 3595 4986 6403 8064 9094
0577 2183 3624 5046 6704 8068 9175
0813 2244 3779 5070 6759 8106 9428
0887 2422 3864 5256 6871 8215 9430
1062 2512 3899 5271 7011 8253 9654
1190 2602 4052 5393 7027 8297 9798
1369 2776 4145 5622 7037 8350 9982
1422 2825 4229 5662 7068 8377 9983
1665 2975 4277 5758 7428 8440
1678 3265 4462 5924 7432 8744
1814 3325 4710 5998 7473 8746
1903 3341 4944 6000 7601 8827
2077 3524 4959 6089 7636 8996

# టెట్‌లో పెరిగిన ఉత్తీర్ణత

>> ఎన్నికల కమిషన్ అంగీకరించలేదు. ఈసారి టెట్‌కు ప్రభుత్వం భారీగా ఫీజులు పెంచింది. గతంలో పేపర్-1 లేదా పేపర్-2 ఏదైనా ఒకటి రాస్తే రూ.200 ఫీజు ఉండగా, దాన్ని వెయ్యి రూపాయలకు పెంచింది. రెండు పేపర్లు రాస్తే గతంలో రూ.300 ఉండగా, ఆ ఫీజును ఏకంగా రూ.2వేలకు పెంచింది. పెంచిన ఫీజులపై అభ్యర్థులు,విద్యావేత్తలు అభ్యంతరం,ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో ఫీజులు తగ్గించేందుకు అనుమతివ్వాలని ఎన్నికల కమిషన్‌ను కోరగా,ఈసీ తిరస్కరించిందని ప్రభుత్వం వెల్లడించింది. ఈ నేపథ్యంలో టెట్ ఫీజుల విషయంపై ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రత్యామ్నాయ ఉపశమన నిర్ణయాలను ప్రకటించింది. ఈసారి టెట్‌లో అర్హత సాధించలేకపోయిన అభ్యర్థులు తదుపరి టెట్‌ను ఉచితంగా రాయవచ్చునని సిఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. అదే విధంగా టెట్‌లో అర్హత సాధించిన అభ్యర్థులు ఒకసారి డిఎస్సీ ఎలాంటి ఫీజు లేకుండా ఉచితంగా రాయవచ్చునని సిఎం స్పష్టం చేశారు. ఎన్నికల కోడ్ కారణంగా టెట్-2024 ఫీజును తగ్గించలేకపోయామని ప్రభుత్వం తెలిపింది. బుధవారం విడుదల చేసిన టెట్ ఫలితాల్లో ఉత్తీర్ణులైన వారికి ఉచితంగా డిఎస్సీ రాసే అవకాశం కల్పించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో డిఎస్సీ దరఖాస్తు గడువును ఈనెల 20వ తేదీ వరకు పొడిగించింది. డిఎస్సీకి ఇప్పటి వరకు దాదాపు 2.35 లక్షల మంది ఆర్జీ చేసుకున్నారు. ఈ పరీక్షలు జూలై 17 నుంచి 31 వరకు జరగనున్నాయి. ఇదే సమయంలో ఈసారి టెట్ అర్హత సాధించని వారు వచ్చే టెట్‌కు ఉచితంగా దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది.

# రుణమాఫీపై వారంలో కేబినెట్ భేటీ

>> రూ.6వేలు ఆర్థిక సాయం అందిస్తోంది. మంత్రులు,ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు,మేయర్లు,జెడ్పీ చైర్మన్లు,రాజ్యాంగబద్ధమైన పదవుల్లో ఉన్నవారు. కేంద్ర రాష్ట్ర ఉద్యోగులు,అధిక ఆదాయం ఉండి ఐటి పన్ను చెల్లించేవారిని ఈ పథకం నుంచి మినహాయించింది. రుణమాఫీ అమలుకు అటువంటి ప్రత్యేక మార్గదర్శకాలు పాటించాలా? వీటితో అసలైన రైతులకు మేలు జరుగుతుందా? ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న ప్రతి రైతుకు మేలు జరగాలంటే ఎలాంటి విధి విధానాలు ఉండాలి అనే విషయంలో రాష్ట్ర ప్రభుత్వఇం కసరత్తు చేస్తోంది. ప్రభుత్వం రుణమాఫీతో చేయూతను అందించటం ద్వారా రైతుల చేతులను బలోపేతం చేయడానికి రేవంత్‌రెడ్డి ధృఢ నిశ్చయంతో ఉన్నారు. అసలైన రైతులు, ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న రైతుల కుటుంబాలన్నీ ప్రభుత్వం అందించే లబ్ధిని అందుకునేలా మార్గదర్శకాలుండాలని ఇప్పటికే అధికారులను అప్రమత్తం చేశారు. ఇచ్చిన మాట ప్రకారం నిర్ణీత గడువులోగా పంట రుణాలు మాఫీ చేయటాన్ని ముఖ్యమంత్రి అత్యంత ప్రాధాన్యాంశంగా చెపట్టారు. పంట పండించే ప్రతి పేద రైతుకు లబ్ధి చేకూరేలా ఈ పథకం అమలు చేసి తీరాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అందుకే రైతు రుణమాఫీ పథకం అమలు దిశగా ప్రభుత్వం వేగంగా కార్యాచరణ మొదలు పెట్టిందని సిఎం కార్యాలయం వెల్లడించింది.

# కువైట్‌లో ఘోర అగ్నిప్రమాదం

>> శరవేగంగా మంటలు వ్యాపించడంతో పదుల సంఖ్యలో లోపల చిక్కుకుని, ప్రాణాలు కోల్పోయారు. ప్రమాదం గురించి సమాచారం అందిన వెంటనే అక్కడకు చేరుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. గాయపడినవారిని చికిత్స కోసం సమీపంలోని ఆసుపత్రులకు తరలించారు. వీరిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఇక, అగ్నిప్రమాదం జరిగిన భవనం లోపల చాలా మంది ఇంకా చిక్కుకున్నారని, ఈ ఘటనలో కనీసం 40 మంది గాయపడ్డారని వెల్లడించారు. వీరిలో చాలా మంది పరిస్థితి ఆందోళనకరంగా ఉందని వైద్యులు వెల్లడించారు. క్షతగాత్రుల్లో 30 మందికిపైగా భారతీయులేనని సమాచారం. అలాగే, చనిపోయినవారిలో 10 మందికిపైగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇక మలయాళీ వ్యాపారవేత్త ఎన్బీటిసి సంస్థ అధినేత కేజీ అబ్రహాంకు చెందిన ఆ అపార్ట్‌మెంట్ భవనంలో భారత్ నుంచి వెళ్లిన 195 మంది కార్మిక కుటుంబాలు నివాసం ఉంటున్నట్లు తెలుస్తోంది. వీరిలో చాలా మంది కేరళ, తమిళనాడు, మహారాష్ట్ర సహా ఉత్తరాది రాష్ట్రాలకు చెందినవారు ఎక్కువ మంది ఉన్నారు. కాగా కింద అంతస్తులో ఉన్న లేబర్ క్యాంప్ కిచెన్‌లో చెలరేగిన మంటలు క్షణాల్లో మిగతా గదులకు వ్యాపించాయి. ఈ ఘటనపై విదేశీ వ్యవహారాల మంత్రి ఎస్.జైశంకర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ట్విటర్‌లో స్పందించిన ఆయన కువైట్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో 40 మంది మృతిచెందినట్లు, 50 మంది గాయపడినట్లు నివేదికలు వస్తున్నాయి. కువైట్‌లోని భారతరాయబారి ప్రమాదం జరిగిన ప్రదేశానికి చేరుకున్నారు.వివరాల కోసం ఎదురు చూస్తున్నాం ప్రమాదంలో చనిపోయినవారి కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాను. ఈ విషయంలో సంబంధిత అందరికి మా ఎంబసీ పూర్తి సహాయాన్ని అందచేస్తుంది అని ట్వీట్ చేశారు.

# తెలంగాణలో భూముల ధరలకు రెక్కలు

>> ఈ శాఖ ద్వారా ప్రభుత్వానికి వచ్చే ఆదాయం పెంచాలని ఆ శాఖ అధికారులకు స్పష్టం చేశారు. రాష్ట్రంలోని చాలా చోట్ల భూముల మార్కెట్ విలువకు అసలు ధరకు క్రయవిక్రయాలలో భారీగా తేడా ఉన్నదనీ, కాబట్టి భూముల విలువ, స్టాంపు డ్యూటీని సవరించాలని ఆదేశించారు. దీంతో రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు ఏయే ప్రాంతాలలో దరలను సవరించాలి ? వ్యవసాయ భూములు, ఖాళీ స్థలాలు, ప్లాట్లు, అపార్ట్‌మెంట్లలో వేటికి ఎంత మేర సవరించాలి అనే అంశాలపై క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసి నివేదికలు సిద్ధం చేశారు. అలాగే, ఇతర రాష్ట్రాలలో పరిస్థితి ఏ విధంగా ఉన్నది అనే అంశాన్ని సైతం అధ్యయనం చేసి రెవెన్యూ శాఖ మంత్రికి ఇటీవలే వివరాలు అందజేసినట్లు తెలిసింది. వీటిని పరిశీలించిన అనంతరం భూముల విలువను ఎంతమేర సవరించాలో ప్రభుత్వం నిర్ణయం తీసుకోనుంది. ఇదిలా ఉండగా, రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్థాయి బడ్జెట్‌కు కసరత్తులు ప్రారంభించింది. డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క సమీక్షలు నిర్వహిస్తూ ప్రతిపాదనలు సిద్ధం ఆయా శాఖల విభాగాధిపతులను ఆదేశించారు. ఈ క్రమంలో స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖలో పెంచబోయే ధరలకు అనుగుణంగానే అంచనాలు రూపొందించాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిసింది. గత ఆర్థిక సంవత్సరం రూ.18500 కోట్ల రాబడి లక్ష్యం కాగా, లోటును సైతం కలుపుకుని ఈసారి రూ.20 నుంచి 21 వేల కోట్లు మధ్యలో అంచనాలు ఉండవచ్చని రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు పేర్కొంటున్నారు.

# పుస్తకాలు, యూనిఫాంలు విద్యార్థులకు ఇచ్చేశాం

>> పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయాల్సి ఉంది. మొత్తం 1,50,17,812 పాఠ్య పస్తకాలు పంపిణీ చేస్తారు. ఒకటి నుంచి 5వ తరగతి విద్యార్థులకు వర్క్ బుక్స్‌ను కూడా ప్రభుత్వం పంపిణీ చేస్తుంది. తొలి రోజున 10,09,464 మంది విద్యార్థులకు వర్క్ బుక్స్ అందుకునేలా విద్యాశాఖ ఏర్పాట్లు చేసింది, అన్ని పాఠశాలలకు పాఠ్య పుస్తకాలు,వర్క్ బుక్స్ ఇప్పటికే సరఫరా అయ్యాయి.

## వారం - వర్జ్యం

తేది : 13-06-2024, గురువారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
జ్యేష్ఠమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం,
సప్తమి, రా.9.34,
పుబ్బ తె.5.08,
వర్జ్యం ఉ.11.10-12.58,
దు.ఉ.10.04-10.57, 2) 3.20-4.13
శుభ సమయం : ఉ.7.30-8.15,
సా.5.40-6.13
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** కుటుంబ సమస్యలు ఎదురైనా అధికమించి ముందుకు సాగుతారు.

**వృషభం :** వృత్తి, వ్యాపారాలు ఆశా జనకంగా ఉంటాయి. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది.

**మిథునం:** ప్రయాణాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా వుండును.

**కర్కాటకం :** ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తిచేస్తారు. సంఘంలో ఆదరణ లభిస్తాయి.

**సింహం:** కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి విజయవంతంగా పూర్తిచేస్తారు. సంతానం నుండి శుభవార్తలు వింటారు.

**కన్య :** నూతన విద్యలపై ఆసక్తి చూపుతారు. విందు, వినోదాలు, శుభ కార్యాలలో చురుకుగా పాల్గొంటారు.

**తుల :** కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం. పాత మిత్రుల నుండి శుభవార్తలు అందుతాయి.

**వృశ్చికం:** దూరప్రాంతాల నుండి వచ్చిన సమాచారం ఆనందం కలుగు తుంది. బంధువులతో ఉల్లాసంగా గడుపుతారు.

**ధనుస్సు:** చేపట్టిన పనులలో ఆటంకాలు ఎదురైనా సన్నిహితుల సహాయం పొందుతారు.

**మకరం:** వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం పొందుతారు. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది.

**కుంభం:** కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. ఆదాయం ప్రోత్సాహకరంగా ఉంటుంది.

**మీనం :** ముఖ్యమైన పనులు నిదానంగా సాగుతాయి. మిత్రులతో ఏర్పడిన కలహాలు తొలగుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# కొత్త ఆర్మీచీఫ్‌గా ఉపేంద్ర ద్వివేది

>> విధుల్లోచేరారు. తన 40 ఏళ్ల సర్వీసులో అనేకస్థాయిల్లో ఆయన బాధ్యతలు నిర్వహించారు. జమ్ముకాశ్మీర్ 18 రైఫిల్స్ రెజిమెంట్‌కమాండ్‌సహా అసోం రైఫిల్స్ బ్రిగేడ్ డిఐజిగా 9 కార్ప్స్ డిఐజి ఆయనవిధులు నిర్వర్తించినట్లుప్రభుత్వం ప్రకటించింది. ఆర్మీ వైస్‌చీఫ్‌గా నియమితులు కావడానికి ముందు నార్తర్న్ కమాండ్‌కు డైరెక్టర్‌జ నరల్;ఇన్‌ఫాంట్రీ, జనరల్ ఆఫీసర్‌కమాండింగ్‌ఇన్‌చీఫ్‌గా2022 నుంచి 2024వరకూ ఉన్నారు. ద్వివేది సేవలకు గుర్తుగా పరమవిశిష్ట సేవా మెడల్ అతివం ఇశిష్ట సేవామెడల్‌లులభించాయి కొత్తసైన్యాధిపతిగా జూన్‌30న మధ్యాహ్నం జనరల్ ఉపేంద్రద్వివేది బాధ్యతలు స్వీకరిస్తారు.



## లైంగిక వేధింపులకేసులో కర్ణాటక మాజీ సీఎంకు సిఐడి నోటీసులు

**బెంగళూరు, జూన్ 12:** కర్ణాటకమాజీ సీఎం బిఎస్ యెడియూరప్పకు సిఐడి నోటీసులు జారీచేసింది. ఆయనపై నమోదయిన పోక్సో కేసు విచారణలోభాగంగా వాటిని ఇచ్చిందని ధికారిక వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతం ఢిల్లీలోఉన్న ఆయన అక్కడినుంచి వచ్చినతర్వాత విచారణకు హాజరవుతారని బిజెపి సన్నిహితులు వెల్లడించారు. సార్వత్రిక ఎన్నికలు ప్రారంభానికి కొద్దిరోజుల ముందు యెడియూరప్పపై లైంగిక వేధింపుల ఆరోపణలు వచ్చిన సంగతి తెలిసిందే. 17 ఏళ్ల బాలికపై ఆయన లైంగిక దాడికి పాల్పడినట్లు ఆఫిర్యాదుల్లో సారాంశం. పోలీసు వర్గాల సమాచారంప్రకారంమోసం కేసులో సాయం చేయాలంటూ బాధితురాలు ఆమె తల్లిఫిబ్రవరి రెండున యెడియూరప్పను కలిసారు. ఆ సమయంలో తన కుమార్తెను బిజెపినేత బలవంతంగా గదిలోకి లాక్కెళ్లి లైంగిక దాడికి పాల్పడ్డారంటూ బాధితురాలి తల్లి ఫిర్యాదులోపేర్కొన్నారు. దాంతో ఆయనపై పోక్సో కేసు నమోదయింది. ఆ కేసును సిఐడి దర్యాప్తు చేస్తోంది. అయితే ఆయనపై ఆరోపణలుచేసిన మహిళ ఊపిరితిత్తుల కేన్సర్‌తో ఇటీవల చనిపోయింది. బాధితురాలు ఆమెతల్లి వాంగ్మూలాలను సిఐడి గతంలోనే రికార్డుచేసింది. కర్ణాటకకు నాలుగుసార్లు సీఎంగా పనిచేసిన యెడియూరప్ప సీఎం పదవి వీడిన తర్వాత బిజెపి రాష్ట్ర అధ్యక్షుడుగా వ్యవహరించారు. గత ఏడాది నవంబరులో ఆబాధ్యతలను హైకమాండ్ ఆయన కుమారుడు విజయేంద్రకు అప్పగించింది. ప్రస్తుతం యెడియూరప్ప బిజెపి పార్లమెంటరీ పార్టీ బోర్డు సభ్యులుగా ఉన్నారు. తనపై వచ్చిన ఆరోపణలను ఆయన అప్పుడే ఖండించారు.



## కేంద్ర ఆర్థిక మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన నిర్మలాసీతారామన్

**న్యూఢిల్లీ, జూన్ 12:** కేంద్ర ఆర్థిక శాఖ మంత్రిగా నిర్మలాసీతారామన్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. మోడీ మంత్రివర్గంలో వరుసగా రెండోసారి ఆర్థిక మంత్రిత్వ శాఖను చేపట్టిన తొలి మహిళగా ఆమె రికార్డుకెక్కారు. కేంద్ర మంత్రివర్గంలో వరుసగా మూడోసారి చోటు దక్కించుకున్న మహిళగా కూడా నిలిచారు. ఆర్థిక మంత్రిగా రెండోసారి బాధ్యతలు స్వీకరించేందుకు బుధవారం నార్త్‌బ్లాక్ కార్యాలయానికి చేరుకున్నప్పుడు ఆర్థిక శాఖ కార్యదర్శి టివి సోమనాథన్, ఆర్థిక, కార్పొరేట్ వ్యవహారాల కార్యదర్శులు ఆమెకు సాదర స్వాగతం పలికారు. త్వరలోనే 2024,25 ఆర్థిక సంవత్సరానికి పూర్తి స్థాయి బడ్జెట్‌ను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనున్నారు. కాగా మోడీ తొలి విడత మంత్రివర్గంలో పరిశ్రమలు, వాణిజ్యశాఖ మంత్రిగా నిర్మలాసీతారామన్ బాధ్యతలు చేపట్టారు. 2017లో కీలకమైన రక్షణ శాఖ బాధ్యతలు అప్పగించారు. ఆ తర్వాత 2019లో రెండోసారి ప్రధాని మోడీ ఎన్నికైన తర్వాత ఏర్పాటైన కేంద్ర మంత్రివర్గంలో చోటు దక్కించుకున్న నిర్మలాసీతారామన్‌కు అత్యంత కీలకమైన ఆర్థికశాఖను అప్పగించారు. అప్పటి నుంచి దేశీయ ఆర్థిక రంగంలో మలి విడత ఆర్థిక సంస్కరణలను పరుగులెత్తించారు. కొవిడ్ సమయంలో ఆర్థిక వృద్ధిని ముందుకు తీసుకువెళ్లడం ద్వారా ప్రశంసలు అందుకున్నారు.

## నేడు బాధ్యతలు స్వీకరించనున్న కిషన్‌రెడ్డి, బండి సంజయ్

**హైదరాబాద్,జూన్ 12 ప్రభాతవార్త:** కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి మంత్రి కిసన్‌రెడ్డి, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా బండి సంజయ్‌కుమార్‌లు గురువారం బాధ్యతలు స్వీకరించనున్నారు. గురువారం ఉదయం 9.45గంటలకు తెలంగాణ భవన్‌లో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటిస్తారు. శాస్త్రీభవన్‌లో ఏ బ్లాక్‌లో ఉన్న బొగ్గు, గనుల మంత్రిత్వ శాఖ కార్యాలయలో 11 గంటలకు బాధ్యతలు స్వీకరించనున్నారు. అదేవిధంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా బండి సంజయ్ సైతం గురువారం బాధ్యతలు స్వీకరించనున్నారు. ఉదయం 10.35ంగటలకు నార్త్‌బ్లాక్‌లోని హోంమంత్రిత్వ శాఖ కార్యాలయంలో పదవి బాధ్యతలు స్వీకరించనున్నారు.

# ఇటలీలో గాంధీజీ విగ్రహం ధ్వంసం

### ప్రధాని మోడీ పర్యటనవేళ ఖలిస్థాన్ ఉగ్రవాదుల దుడుకు చర్య

**అంకారా, జూన్ 12:** ఇటలీ రాజధాని అంకారాలో నిర్మించిన మహాత్మాగాంధీ విగ్రహాన్ని ఖలిస్థానీ వాదులు ధ్వంసంచేసారు. అంతేకాకుండా విగ్రహం బేస్‌మట్టంపై ఖలిస్తాన్ అనుకూల నినాదాలుచేసారు. ఖలిస్థానీ ఉగ్రవాది హర్‌దీప్ సింగ్ నిజ్జర్‌ను ప్రస్తావిస్తూ విగ్రహం దిమ్మెపై రాతలు రాసినట్లు తేలింది.స్థానిక అధికారులు ఈసంఘటనపై వెంటనే స్పందించి ఆ ప్రాంతాన్ని వెంటనే పరిశుభ్రంచేసినట్లు తెలిపారు. జి7 సదస్సుకు వేదిక అయిన ఇటలీలో మరికొన్ని రోజుల్లోనే ప్రారంభం కానుండగా ఈలోపు ఈసంఘటన జరగడం రెండు దేశాల మధ్య కొంత అంతరాన్ని పెంచింది. గురువారం




ప్రధాని మోడీ ఇటలీకి వెళ్లి అక్కడ జి7 వార్షిక సదస్సులో పాల్గొంటారు. విదేశాంగ కార్యదర్శి వినయ్ క్వాత్రా మాట్లాడుతూ మోడీ జి7సదస్సులో పాల్గొనడం ద్వారా గత ఏడాది భారత్‌లో నిర్వహించిన జి20 సదస్సు సమీక్షచేసుకున్నట్లవుతుందని అన్నారు. విదేశాంగ కార్యదర్శి వినయోమోహన్ క్వాత్రా మాట్లాడుతూ విగ్రహ ధ్వంసం సంఘటనకు సంబంధించి ఇటలీ అధికారులతో చర్చలుజరుపుతున్నామన్నారు. అయితే విగ్రహం ధ్వంసంచేసిన చోట ఇప్పటికే ప్రత్యామ్నాయం ఏర్పాటు చేసారని అన్నారు. గత ఏడాది కూడా ఇలాగే మహాత్మా గాంధీ విగ్రహాన్ని కెనడాలోని బ్రిటిష్ కొలంబియా ప్రావిన్స్‌లో ఖలీస్థానీ ఉగ్రవాదులు ధ్వంసంచేసారు. ఈనెల 13నుంచి 15వ తేదీవరకూ ఇటలీలో జి7 సదస్సు జరుగుతుంది. ఉక్రెయిన్; గాజా యుద్ధవివాదాలు కీలక అజెండా అవుతాయని భావి స్తున్నారు. అమెరికా అధ్యక్షుడు జోబైడెన్, ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్, జపాన్ ప్రధాని ఫుమియో కిషిడా, కెనడా ప్రధాని జస్టిన్‌ట్రుడో వంటి అగ్రనేతలు హాజరవుతున్నారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోదిమిర్ జెలెన్‌స్కీ కూడా రష్యా తమ దేశంపై కొనసాగిస్తున్న దండయాత్రకు సంబంధించి ప్రసంగిస్తారని చెపుతున్నారు.

## ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా పూర్తి బడ్జెట్‌కు కసరత్తు

### ప్రతిపాదనలు సమర్పించాలని శాఖలకు మెమో

### 12 నుండి 15 వరకూ ఆర్థిక శాఖ పోర్టల్‌లో నమోదు

### జూలైతో ముగియనున్న ఓట్ ఆన్ అకౌంట్

**హైదరాబాద్, జూన్ 12, ప్రభాతవార్త:** ప్రస్తుత 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను పూర్తి స్థాయిలో అంచనా బడ్జెట్‌ను రూపొందించే పనిలో తెలంగణ సర్కార్ నిమగ్నమైంది. దేశ వ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్ నేపథ్యంలో ఏప్రిల్ నుండి ప్రారంభం కావల్సిన పూర్తి స్థాయి బడ్జెట్‌కు బదులుగా 2 లక్షల 75 వేల 891 కోట్ల రూపాయలతో ఓట్ ఆన్ అకౌంట్‌ను ప్రవేశపెట్టి అసెంబ్లీలో ఆమోదింప చేసింది. ఇది జూలై నెలాఖరుతో ముగియనున్న నేపథ్యంలో లోక్‌సభ ఎన్నిక కోడ్ ముగిసిన తరుణంలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి పూర్తి స్థాయి బడ్జెట్ అసెంబ్లీలో ప్రవేశపెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఆదాయం తెచ్చే పెట్టే శాఖల మంత్రులు, అధికారుతో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క ఇటీవల సమావేశమై లక్ష్యాలు, సాధించిన ప్రగతి, అదనపు ఆదాయ వనరుల తదితర అంశాలపై సమీక్షించారు. దీంతో ఈ పూర్తి స్థాయి బడ్జెట్ కూర్పుపై ఆర్థిక శాఖ చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా అన్ని ప్రభుత్వ శాఖల నుండి ప్రతిపాదనలను సమర్పించాలని ఆర్థిక శాఖ అధికారులు నోట్ పంపించారు. ఈ ప్రతిపాదనలను ఈ నెల 12 నుండి 15వ తేదీ వరకూ ఆర్థిక శాఖ పోర్టల్‌లో ఆన్‌లైన్ విధానంలో పొందుపర్చాలని పేర్కొంది. వీటిని ఆయా శాఖల పరిపాలనా విభాగాలు పరిశీలించి, అభిప్రాయాలతో ఈ నెల 18వ తేదీ నాటికి ఫైనల్ చేసి పంపాలని వెల్లడించింది. బడ్జెట్ అంచనాలు హేతబద్ధంగా ఉండాలని పేర్కొంది. ప్రభుత్వానికి వచ్చే ఆదాయానికి సంబంధించి ఆయా శాఖల పనితీరు సూచికల ఆధారంగా నిర్దేశించిన లక్ష్యాల పూర్తి వివరాలను సమర్పించాలని ఈ నోట్‌లో స్పష్టం చేసింది. ఓట్ ఆన్ అంకౌంట్ బడ్జెట్‌లో సంబంధిత శాఖలు ప్రతిపాదించిన వ్యయ, ఆదాయ అంచనాలను క్షణ్ణంగా సమీక్షించాలని పేర్కొంది. నిర్వహణా వ్యయానికి సంబంధించి గతంల ఇచ్చిన ప్రతిపాదనల ఆధారంగా కేటాయింపులు ఉండాలి. ముఖ్యంగా ప్రతిపాదనలను రూపొందించే సమయంలో ప్రభుత్వ ప్రాధాన్యతలను దృష్టిలో ఉంచుకుని అందుకు అనుగుణంగా కేటాయింపులు జరిపేలా చూడాలని సూచించింది. అలాగే ఉపాధి హామీ పథకం, విద్య, గృహనిర్మాణం తదితర కేంద్ర ప్రాయోజిత పథకాలకు సంబంధించి రాష్ట్ర అవసరాలను గమనంలోకి తీసుకుని వీలైనంత ఎక్కువ నిధులు పొందేలా ప్రతిపాదనలు చేయాలని తెలిపింది. కేవలం పథకాలకు సంబంధించిన వ్యయ ప్రతిపాదనలను మాత్రమే ఇవ్వాలని పేర్కొంది.

## విభజన చట్టంలోని హామీలను అమలు చేయాలి

### మీడియా కమిటీ చైర్మన్ సామ రాంమోహన్‌రెడ్డి

**హైదరాబాద్,జూన్ 12 ప్రభాతవార్త:** బిజెపి ప్రభుత్వం పది సంవత్సరాల నుంచి విభజన చట్టంలోని హామీలను నెరవేర్చలేదని మీడియా కమిటీ చైర్మన్ సామ రాంమోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. విభజన చట్టంలోని హామీలను నెరవేర్చాలని, సాకులు చెప్పడానికి అవకాశం లేదన్నారు. రద్దు చేసిన ఐటిఐఆర్‌ను పునరుద్దరణ చేయాలన్నారు. పేరుకే పరిమితమైన పసుపు బోర్డు, సమ్మక్క సారక్క ట్రైబర్ యూనివర్సిటీ జూన్ 24న కేంద్రబడ్జెట్ సమావేశాల్లో నిధులు కేటాయించాలన్నారు. తన నియోజకవర్గం నుంచి వెళ్లే మూసి నది ప్రక్షాళన కోసం కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఈ బడ్జెట్‌లో నిధులు సాధించాలన్నారు. మోడి వైఫల్యాలను కెసిఆర్ ఏనాడు ఎండగట్ట లేద న్నారు. తెలంగాణ ప్రజల చెవులో పూలు పెట్టిన పరిస్థి తులు ఇక ఉంచి సాగనియం అన్నారు. బిజెపి వైఫల్యా లను ప్రతి రోజు ఎండగడతామన్నారు. మీరు కేంద్రానికి మంత్రులు అయినా తెలంగాణ ముద్దుబిడ్డలు అన్నారు.

## బాబు, నితీష్ చాలా కాలం మోడితో ఉండలేరు

### టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్

**హైదరాబాద్,జూన్ 12 ప్రభాతవార్త:** ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్ వ్యాఖ్యలు దేశ వ్యాప్తంగా దుమారం లేపుతున్నాయని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు నిరంజన్ అన్నారు. బుధవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. నిజమైన ప్రజా సేవకుడికి అహంకారం ఉండదని భగవత్ అన్నారని, ఇది మోడిని ఉద్దేశించి అన్నారని అనుకుంటున్నారు అన్నారు. ఈ ఎన్నికల్లో జరిగిన ప్రచారంలో సమాజంలో విద్వేషాలు పెరిగాయని ఆయన అన్న మాటలు విశేషం అన్నారు. మణిపూర్ అల్లర్ల గురించి భగవత్ మాటలు మోడి వైఫల్యాలను ఎండగట్టారన్నారు. మోడి మ్యాజిక్‌కు కూడా పరిమితులు ఉండాలని సంఘ్ అధికార ప్రతికలు వచ్చాయన్నారు. భవిష్యత్తులో బిజెపిలో జరగబోయే పరిణామాలను ఇచ్చి సాక్ష్యంగా ఉన్నాయన్నారు. ఇలాంటి పరిణామాలు బిజెపి అంతర్గత విభేదాలకు అవకాశాలను చూపుతున్నారన్నారు. మోహన్ భగవత్ మాటలను గమనిస్తే బిజెపి పార్లమెంటు పార్టీ నాయకుడిగా కూడా ఎన్నికయ్యే అవకాశం లేకుండా పోతుండే అన్నారు.

పాతవారికే పాత శాఖలు కేటాయించి మోడి తన అశక్తతను ప్రకటించుకున్నా రన్నారు. హోంమంత్రిత్వ శాఖ నుంచి అమిత్ షాను తప్పించాలన్నారు. ఇంట్లో పాము ఉన్నట్లే అమిత్ షా దేవంలో హోంమంత్రిగా ఉన్నట్లు ఉందన్నారు. బాబు నితీష్‌లు చాలా కాలం మోడితో ఉండలేరు అన్నారు.

## కేంద్ర పన్నుల్లో వాటా రాష్ట్రానికి రూ.2,937 కోట్లు విడుదల

**హైదరాబాద్, జూన్ 12, ప్రభాతవార్త:** కేంద్ర పన్నుల్లో వాటా కింద రాష్ట్రాలకు 1,39,750 కోట్ల రూపాయలు విడుదలయ్యాయి. దీంతో కేంద్ర పన్నుల్లో వాటాగా ప్రస్తుత 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకూ రాష్ట్రాలకు మొత్తం 2,79,500 కోట్ల రూపాయలు పంపిణీ చేయడం జరిగినట్లయిందని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ వెల్లడించింది. కాగా తాజాగా విడుదల చేసిన 1,39,750 కోట్ల రూపాయల్లో తెలంగాణకు 2,937.58 కోట్ల రూపాయలు పంపిణీ చేశారు. అత్యధికంగా ఉత్తరప్రదేశ్‌కు 25,066.88 కోట్ల రూపాయలు, బీహార్‌కు 14.056.12 కోట్ల రూపాయలు, మధ్యప్రదేశ్‌కు 10,970.44 కోట్ల రూపాయలు, పశ్చిమబెంగాల్‌కు 10,513.46 కోట్ల రూపాయలు, ఆంధ్రప్రదేశ్‌కు 5,655.72 కోట్ల రూపాయలు విడుదల చేసింది.

## ఇక ఎపి, టిజిల మధ్య ఉద్యోగుల బదలీలు షురూ

**హైదరాబాద్, జూన్ 12, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వాల మధ్య సత్ సంబంధాలు ఉండటంతో ఇక తెలుగు రాష్ట్రాల మధ్య పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల అంతరాష్ట్ర బదిలీల సమస్యకు ముగింపు పలికే వీలు ఏర్పడింది. ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణకు, ఇక్కడనుండి ఆ రాష్ట్రానికి బదిలీ కావాలనుకునే ఉద్యోగుల విషయంలో తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సాధారణ పరిపాలనాశాఖ అధికారులకుసూచించినట్లు తెలియవచ్చింది. ఈ బదిలీలకు సంబంధించి రెండు రాష్ట్రాలు పరస్పర అంగీకారానికి వచ్చినతదుపరే ఈ అంతరాష్ట్ర బదిలీలకు అవకాశమున్నట్లుఅధికారవర్గాలు చెబుతున్నాయి.

# టి.నాబ్‌కు చిక్కిన డ్రగ్స్ స్మగ్లర్లు

**హైదరాబాద్, జూన్ 12, ప్రభాతవార్త:** తెలంగాణ యాంటి నార్కోటిక్ బ్యూరో (టి.నాబ్)కు ఐదుగురు డ్రగ్స్ స్మగ్లర్లు పట్టుబడ్డారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి 34 గ్రాముల ఎండిఎంఎ మాత్రలతో పాటు ఆరు సెల్‌ఫోన్లను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టి.నాబ్ డైరక్టర్ సందీప్ శాండిల్యా బుధవారం మీడియా కు వెల్లడించారు. నగరంలోని అంబర్‌పేట్‌కు చెందిన సయ్యద్ ఫైసల్ (27), ఇతని భార్య మస్రత్ ఉన్నీసా బేగం అలియాస్ నదియా (27)లు పాత నేరగాళ్లు. ఈ దంపతులు కొన్నేళ్లుగా మాదకద్రవ్యాల స్మగ్లింగ్‌కు పాల్పడుతున్నారు. వీరిద్దరిపై జంట నగరాలు, శివార్లలోని పలు పోలీసు స్టేషన్లలో కేసులు న్నాయి. వీరికి అనుచరులుగా వున్న బెంగళూరు నివాసి జునైద్ ఖాన్ (29) (ఇతను కార్ డ్రైవర్), పాతబస్తీలోని డబీర్‌పురాకు చెందిన మహమ్మద్ అబ్రారుద్దీన్ (28), (ఇతను కూడా కార్ డ్రైవర్), చందూలాల్ బారాదూరికి చెందిన రహమత్ ఖాన్ (46) (ఇతనికి నీళ్ల వ్యాపారం వుంది)లు కొన్నేళ్లుగా మాదకద్రవ్యాల వ్యాపారం చేస్తున్నారు.

పలురకాల మాదకద్రవ్యాల వ్యాపారంలో ఆరితేరిన వీరు బెంగళూరులో తక్కువ ధరకు ఎండిఎంఎ మాత్రలను కొని దానిని హైదరాబాద్‌లో ఎనిమిది వేల రూపాయలకు ఒక గ్రాము చొప్పున అ మ్ముతున్నారు. ఈ కేసులో నదియా తప్పించి మిగతా నలుగురిపైనా పలు పోలీసు స్టేషన్లలో డ్రగ్స్ సంబం ధించిన కేసులున్నాయి. కాగా ఈ ముఠా మరోసారి బెంగళూరు వెళ్లి అక్కడ ఎండిఎంఎ మాత్రలు కొని దా నిని హైదరాబాద్‌లో అమ్మేందుకు యత్నిస్తుండగా దీనిపై పక్కా సమాచారం అందుకున్న టి.నాబ్ సిబ్బంది, బహదూ ర్‌పురా పోలీసులు మంగళవారం రాత్రి దాడిచేసి ఐ దుగురిని అరెస్టు చేశారు. వీరి వద్ద 34 గ్రాముల ఎండిఎంఎ మాత్రలతో పాటు ఆరు సెల్‌ఫోన్లను జప్తు చేశారు. ప ట్టుబడ్డ మాదకద్రవ్యాల విలువ నాలుగు లక్షల రూపాయలు. కాగా నిందితులను తదుపరి విచారణ నిమిత్తం బహదూర్‌పురా పోలీసులకు అప్పగించారు.

## మొదటి రోజే పిల్లలకు దుస్తులు పుస్తకాలు పంపిణీ

### రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు

### అట్టహాసంగా పాఠశాలల పునఃప్రారంభ మహోత్సవం



**ఖమ్మం, విద్యావిభాగం, జూన్ 12, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర చరిత్రలో మొట్ట మొదటిసారిగా ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభమైన మొదటిరోజే పిల్లలకు దుస్తులు, పంపిణీ చేసిన చరిత్ర ప్రజా ప్రభుత్వానికి దక్కుతుందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇందన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం ఎన్ఎస్ కెనాల్ కాలనీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల పునః ప్రారంభ మహోత్సవంలో రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్, సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ఉపముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తు నిర్మాణం కోసం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. విద్యాభివృద్ధికి బడ్జెట్లో ఎన్ని నిధులైన కేటాయిస్తామని ఆయన తెలిపారు. నేటి బాలలే రేపటి పౌరులని, బాలల బంగారు భవిష్యత్తుపై రాష్ట్ర భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు అంటే నిర్లక్ష్య ధోరణి ఉండేదని, ఆ ధోరణి నుండి ఇష్టమని భావన ప్రజల్లో కలిగే విధంగా ప్రభుత్వ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రతి విద్యార్థికి కావాల్సిన తరగతి గది, త్రాగునీరు, టాయిలెట్ రన్నింగ్ వాటర్‌తో సదుపాయాల కల్పన చేస్తున్నట్లు తెలిపారు. పాఠ్యపుస్తకాలు,నోట్ పుస్తకాలు, యూనిఫామ్ సరైన సమయంలో అందిస్తే మంచి ఫలితం ఉంటుందని పాఠశాల తెరిచిన రోజునే అందేలా కార్యచరణ చేశామన్నారు. ఇంగ్లీష్‌మీడియంను బాగా ప్రోత్సహించాలని రాష్ట్ర ప్రభుత్వం పట్టుదలతో ఉన్నట్లు తెలిపారు. విద్యా వ్యాప్తిలో భాగంగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ ప్రభుత్వంలో పాఠశాలలపై ప్రజలకు నమ్మకాన్ని కలిగిస్తామన్నారు. ఆనాటి యూపిఏ చైర్ పర్సన్ సోనియాగాంధీ ఆనాటి ప్రధాని మన్మోహన్ సింగ్ ఆధ్వర్యంలో తీసుకువచ్చిన విద్యాహక్కుచట్టాన్ని తెలంగాణ రాష్ట్రంలో సంపూర్ణంగా అమలు చేయాలని ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తున్నట్లు ఆయన అన్నారు. మారుతున్నకాలానికి అనుగుణంగా ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న టీచర్లు సాంకేతికతను అందిపుచ్చుకోవడానికి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు.

రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్,సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. విద్యపై ఎంత ఖర్చైన ప్రభుత్వం వెనుకాడదని అన్ని ప్రభుత్వపాఠశాలల్లో మౌళిక సదుపాయాలు కల్పన చేస్తుందని అన్నారు. 2వేల కోట్ల నిధులతో మిగిలిన సగం పాఠశాలలకు వసతుల కల్పన చేసి కార్పొరేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు తీర్చిదిద్దుతామని అన్నారు.పేద పిల్లలే అగ్రస్థానంలో ఉండేలా విద్యాశాఖకు సంబంధించి ఎక్కడా లోటు లేకుండా చేస్తామన్నారు. మెగా డిఎస్సిద్వారా సుమారు 10వేల పోస్టుల భర్తి చేయనున్నట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ ఆలోచన విధానాలకు అనుగుణంగా అధికారుల విధుల నిర్వర్తించాలని అన్నారు. అనేక కష్టాలున్న ప్రభుత్వ పాఠశాలలు, వైద్యశాలల్లో ఆధునిక విద్య, ఆధునిక వైద్యం అందేట్లు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి అన్నారు.

జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ మాట్లాడుతూ పాఠశాలలు పునః ప్రారంభంనాడే పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ అందించడం చాలా హర్షించదగ్గ పరిణామమని అన్నారు. విద్యార్థుల యూనిఫామ్ మహిళా స్వయం సహాయక సంఘాల మహిళలచే తయారు చేయించామన్నారు. కటింగ్, కాజా బటన్ మిషన్ల పట్ల మహిళలకు ప్రత్యేక శిక్షణ ఇప్పించినట్లు ఆయన తెలిపారు. యూనిఫామ్ మంచి నాణ్యతతో ఉన్నట్లు ఆయన అన్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియంలో బోధన చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమలరాజ్, నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం నగర పాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.సత్యప్రసాద్, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, జిల్లా విద్యాశాఖాధికారి సోమశేఖరశర్మ, కార్పొరేటర్ కమర్తపు మురళి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో అదనపు ఎస్పీలు భుజంగరావు, తిరుపతన్నల బెయిల్ పిటిషన్ డిస్మిస్

**హైదరాబాద్, జూన్ 12, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ ఉదంతంలో అరెస్టయి చంచల్‌గూడ జైల్లో వున్న అదనపు ఎస్పీలు భుజంగరావు, తిరుపతన్నలు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్లను నాంపల్లి కోర్టు బుధవారం డిస్మిస్ చేసింది. వీరి బెయిల్ పిటిషన్లపై మంగళవారం వాదనలు ముగియడం విదితమే. భుజంగరావు, తిరుపతన్నల తరపున వాదించిన న్యాయవాది ఫోన్ ట్యాపింగ్‌లో తన క్లయింట్లను అన్యాయంగా ఈ కేసులో ఇరికించారని, ఇందులో తమ వారి ప్రమేయం ఎంతమాత్రం లేదని వాదించారు. ఈ కేసులో వీరి పాత్ర వున్నట్లు ఇప్పటి వరకు కోర్టుకు ఎలాంటి ఆధారాలు సమర్పించలేదని ఆయన తెలిపారు. అయితే దీనిని పబ్లిక్ ప్రాసిక్యూటర్ తిప్పికొట్టారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో అదనపు ఎస్పీలు భుజంగరావు, తిరుపతన్న లు ముమ్మాటికీ నిందితులేనని, ఈ విషయం వారి వాంగూమ్లంలో వుందని ఆయన వాదించారు. ఈ కేసు విచారణ ఇంకా పూర్తి కాలేదని, అసలు నిందితులు ఇద్దరు ఇంకా పట్టుబడ లేదని పిపి కోర్టుకు తెలిపారు. ఈ తరుణ ంలో భుజంగరావు, తిరుపతన్నలకు బెయిల్ ఇవ్వడం అం త మంచిది కాదని ఆయన వాదించారు. దీనిపై నాంపల్లి కోర్టు బుధవారం నాడు తీర్పు ఇస్తూ అదనపు ఎస్పీలు భుజంగరావు, తిరుపతన్నల బెయిల్ పిటిషన్లను డిస్మిస్ చేసింది. ఈ విషయంలో న్యాయమూర్తి పిపి వాదనలతో ఏకీభవిస్తున్నట్లు తెలిపారు.

# ఆన్‌లైన్ డేటింగ్ యాప్‌లు..యువతులతో వల..

### పబ్‌కు పిలిపించి అధిక బిల్లులతో దోపిడీ

### మోష్ పబ్ ఘటనలో విస్తుపోయే విషయాలు

### ఢిల్లీకి చెందిన డెవిల్స్ క్లబ్ ముఠా అరెస్టు

**హైదరాబాద్ (గచ్చిబౌలి), జూన్ 12 ప్రభాతవార్త:** తీగ లాగితే డొంక కదిలిన చందంగా మోష్ పబ్ కన్నింగ్ కుట్రలో ఢిల్లీకి చెందిన డెవిల్స్ నైట్ క్లబ్ ముఠా ఆగడాలు బయటకు వచ్చాయి. అందమైన అమ్మాంఎలను ఏరగా వేసి, డేటింగ్ యాప్‌ల సహాయంతో యువకులను మోసం చేస్తున్న ఢిల్లీకి చెందిన ముఠా ఆగడాలు బట్టబయలు అయ్యాయి. గతంలో ఢిల్లీ, బెంగళూరుల్లో ఇదే తరహాలో మోసాలకు పాల్పడిన ఈ ముఠా నగరంలోనూ తమ పాచికను పారించింది. నాగపూర్‌లో కొత్త మోసానికి తెరలేపేం దుకు పథకం వేసిన ముఠాను సైబరాబాద్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధిం చిన వివరాలు మాదాపూర్ డిసిపి వినీత్ బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు.

ఢిల్లీ విశ్వాస్‌నగర్‌కు చెందిన ఆకాష్‌కుమార్(27), సూరజ్‌కుమార్(23)లు ఈవెంట్ మేనేజర్లుగా గతంలో ఢిల్లీలో డెవిల్స్ నైట్ క్లబ్‌ను నిర్వహించారు. క్లబ్‌కు కస్టమర్లు రావడం కోసం అందమైన అమ్మాయిలతో డేటింగ్ యాప్‌ల ద్వారా యువకులను ఆకర్షించి, పబ్‌కు రప్పించి అధిక బిల్లులు వేసి యువకుల జేబులు గుల్ల చేసేవారు. ఢిల్లీకే చెందిన అక్షాంత్ నారుల్ల(23), తరుణ్(30),శివరాజ్ నాయక్(27), రోహిత్ కుమార్(19) ల తో కలిసి ఓ ముఠాగా ఏర్పడ్డారు. అనంతర కాలంలో బెంగళూరుకు మాకాం మార్చిన ఈ ముఠా అక్కడ నష్టాల్లో ఉన్న పబ్‌ను సంప్రదించి తమ కన్నింగ్ ప్లాన్‌ను వివరించి, అక్కడా మోసానికి పాల్పడ్డారు. అనంతరం ఈ ముఠా కన్ను హైదరాబాద్ నగరం మీద పడింది. గత ఏప్రిల్ 16వ తేదీన నగరానికి వచ్చిన ఈముఠా ఉద్యోగం పేరుతో దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన 6గురు యువతులను సైతం నగరానికి రప్పించి ఆర్‌టిసి క్రాస్‌రోడ్డు వద్ద మకాం వేశారు. అనంతరం నష్టాల్లో ఉన్న పబ్ కోసం గాలించి మాదాపూర్‌లోని మోష్ పబ్‌ను ఎంపిక చేసుకున్నారు. మోష్ పబ్ మేనేజర్ చెరుకుపల్లి సాయికుమార్(32)ను సంప్రదించి తమ పథకం వివరాలు చెప్పారు. వచ్చిన లాభాల్లో 10శాతం వాటా తీసుకునే విధంగా సాయికుమార్ పథకాన్ని అమలు చేసేందుకు ఒప్పుకున్నాడు. పథకంలో భాగంగా ఈ ముఠాకు చెందిన సభ్యులు పబ్‌లో ఈవెంట్ మేనేజర్లుగా, క్యాషియర్, బౌన్సర్, వెయిటర్లుగా తిష్టవేశారు.





బుధవారం సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న మాదాపూర్ డిసిపి వినీత్

వీరి మోసానికి నగరానికి చెందిన దాదాపు 50నుంచి 60మంది యువకులు బలయ్యారు. ఒక్కో యువకుడి వద్ద 10వేల నుంచి 40వేల వరకు బిల్లు వసూలు చేసేవారు. వీరు ముఖ్యంగా వారాంతాల్లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగులే లక్ష్యంగా తమ ప్లాన్‌ను అమలు చేశారు. ఈ విధంగా మోసపోయిన యువకులు పరువుపోతుందని ఎక్కడా చెప్పేందుకు సైతం ఇష్టపడేవారు కాదు. ఏప్రిల్ 17నుంచి జూన్ 1వ తేదీ మధ్య ఈ ముఠా దాదాపు 60మంది వద్ద నుంచి 25లక్షల రూపాయలు కొల్లగొట్టింది. ఇందులో పబ్‌కు 16లక్షలు చెల్లించగా, మిగిలిన సొత్తు ముఠా సభ్యులు పంచుకున్నారు. గతకొన్ని రోజుల క్రితం ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి సైతం ఇదే విధంగా మోసపోయి మోష్ పబ్‌లో 40వేల బిల్లు చెల్లించాడు. అనంతరం తాను మోసపోయిన విషయం గమనించి మాదాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టగా, ఢిల్లీకి చెందిన డెవిల్స్ నైట్ క్లబ్ ముఠా బండారం బయటపడింది.

ఈ ముఠాలోని 6గురు సభ్యులతో పాటు పబ్ మేనేజర్ సాయికుమార్, యజమానులు తరుణ్, జగదీష్‌లను పోలీసులు అరెస్టు చేశారు. వీరి వద్ద నుంచి 40లక్షల విలువైన రెండు కార్లు, సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.

## తెలుగు రాష్ట్రాల ప్రజలు సంతోషంగా ఉండాలి

### శ్రీవారి సేవలో తెలంగాణ ఎమ్మెల్యే మురళినాయక్



**తిరుమల,జూన్ 12ప్రభాతవార్తప్రతినిధి:** కలి యుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో తెలుగురాష్ట్రాల ప్రజలకు శుభాలు కలగాలని స్వామివారికి వేడుకున్నట్లు తెలంగాణా ఎమ్మెల్యే మురళీనాయక్ తెలిపారు. బుధవారం ఉదయం ఆయన తిరుమల ఆలయంలోనికి చేరుకున్నారు. టిటిడి అధికారులు స్వామివారి దర్శనం చేయించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

మనం తలపెట్టిన కార్యం మంచిదనే నమ్మకం మనకున్నప్పుడు అవాంతరాలెన్ని ఎదురైనప్పటికీ పట్టించుకోరాదు.

-ఫిలప్ మాసింగర్

# విద్యావ్యాపారంలో ఎవరిపాలెంత?

'చెట్టుకు మడికట్టి ఉంది కదా చెట్టు ఎలా ఎక్కుతారు, కాయలు ఎటుపోతాయి' అన్నట్లు గా ఉంది విద్యారంగం విషయంలో అధికార యంత్రాంగం వ్యవహరిస్తున్న వైఖరి.ప్రభుత్వంనుంచి ఎలాంటి అనుమతి, గుర్తింపు లేకుండా నడుస్తున్న ప్రైవేట్ పాఠశాలల విషయంలో పాలకులు వ్యవ హరిస్తున్న తీరే ఈ ప్రైవేట్ విద్యావ్యాపారానికి మరింత ప్రోత్సాహాన్ని ఇస్తుందని చెప్పకతప్పదు. తెలుగు రాష్ట్రాల్లో వేలాది ప్రైవేట్ పాఠశాలలు గుర్తింపు లేకుండా నడుస్తూ పిల్లల భవిష్యత్తుతో ఆటలాడుకుంటున్నా ఎన్నిసార్లు ప్రభుత్వాలకు ఫిర్యాదులు అందినా పట్టించుకున్న దాఖలాలు లేవు. ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతి, గుర్తింపు లేకుండా నడుస్తున్న పాఠశాలల్లో పిల్లలను చేర్చవద్దని పత్రికా ప్రకటనలు ఇచ్చాం కదా ఇంకెవరూ మోసపోరు అంటూ చేతులు ముడుచుకొని కూర్చోవడం అత్యంత దురదృష్టకరం. ప్రైవేట్ విద్యావ్యాపారం విషయంలో పాలకులు ఎంత ఉదాసీనంగా బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్నారో ఈ ప్రకటనలే వెల్లడిస్తున్నాయి.ఎంతోకాలంగాప్రభుత్వ గుర్తింపు లేకుండా కనీస మౌలిక వసతులు కల్పించకుండా ఎన్నో పాఠశాలలు నిరాటంకంగా నడుస్తున్నాదక్షిణలతోనో, పైరవీలతోనో వీటన్నింటిని మించి రాజకీయ ఒత్తిడిలతోనో పాలకులు కళ్లుమూసుకుంటున్నారనే ఆరోపణలను కొట్టివేయలేం. బుధవారంనుండి తెలంగాణలో, గురువారం నుండి ఆంధ్రప్రదేశ్‌లో కొత్త విద్యాసంవత్సరం ఆరంభం అవుతున్నది.ఈ సమయంలో నైనా అటు ఆంధ్రప్రదేశ్‌లోనూ, ఇటు తెలంగాణలోనూ ప్రభుత్వాలు ఈవిషయంలో శ్రద్ధతీసుకొని ఈ గుర్తింపు, అనుమతి లేని పాఠశాలల విషయంలో చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా విద్యాబోధన ప్రామాణికాల ఆధారంగా వాటికి గుర్తింపు ఇవ్వడమో లేక వాటిని మూసివేయించడమో చేయాలి. ఇలాంటి పాఠశాలల విషయంలో విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని అవసరమైతే నిబంధనలను సవరించి ఏదోఒక నిర్ణయం తీసుకోవాల్సిన తరుణమిది. అసలు గుర్తింపు లేని పాఠశాలలు ఎవరికి తెలియకుండా రహస్యంగా ఏమీ నడవడం లేదు. వాటి యాజమాన్యాల పెద్దపెద్ద బోర్డులు, కరపత్రాల ప్రకటనలతో భారీఎత్తున ప్రచారం చేసుకుంటున్నాయి. ఇదంతా విద్యాశాఖకు తెలియకుండా జరుగుతుందని అనుకోలేం.అలాఅక్రమంగా నడిచే పాఠశాలల తనిఖీకి వివిధ స్థాయిల్లో ఎందరో అధికారులు ఉన్నారు. ఈ పాఠశాలలు అధికార యంత్రాంగం వెళ్లలేనంత దూరంలో మారుమూల ప్రాంతాల్లో లేవు. నగరాల్లో, పట్టణాల్లో లెక్కకు మించి పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చాయి. అంతెందుకు సాక్ష్యాత్తు ముఖ్యమంత్రి, మంత్రులు, సీనియర్ అధికారులు ఉండే తెలంగాణ రాజధాని హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో దాదాపు పదమూడువందలకుపైగా గుర్తింపులేని పాఠశాలలున్నట్లు అంచనా. ఈ పాఠశాలల్లో ఒకటో తరగతి నుంచి ఐదోతరగతి వరకు మరికొన్నింటిలో ఏడో తరగతి వరకు ఇంకొన్నింటిలో పదోతరగతి వరకు కూడా విద్యార్థులు చదువుకుంటున్నారు. అధికారులు ప్రతియేడు విద్యాసంవత్సరం ఆరంభమైన రెండు, మూడు నెలల తర్వాత ఇలాంటి ప్రకటనలు ఇవ్వడంతో గందరగోళంలో పడేస్తున్నాయి. గుర్తింపులేని పాఠశాలలు ట్రాన్స్‌ఫర్ సర్టిఫికేట్లు ఇచ్చినా అవి చెల్లవు.పోని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పిద్దామనుకుంటే వాటి పరిస్థితి ఎలాఉందో వేరే చెప్పక్కర్లేదు. మధ్యాహ్నభోజనం పెడతాం,ఉచితంగా పుస్తకాలు ఇస్తాం, ఫీజులు అక్కర్లేదు అంటూ ఎన్నో ఆశలు చూపినా, ఇంటింటికి పోయి బడిబాటపేరుతో తల్లిదండ్రులను ప్రాధేయపడుతున్నా పేదలు సైతం వాళ్లవైపు కన్నెత్తిచూడడం లేదు. రోజుకూలీ చేసేవారు సైతం తమ పిల్లలను అప్పోసొప్పో చేసి ప్రైవేట్ పాఠశాలల్లో చేరుస్తున్నారే తప్ప సర్కారు బడులవైపు పోవడం లేదు.ఏ అవకాశం లేనివారు, మరోదారిలేనివారు మాత్రమే ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చేరుస్తున్నారు. గతంలో ఈ ప్రైవేట్ విద్యావ్యాపారం నగరాలకు, పట్టణాలకే పరిమితమై ఉండేది. ఇప్పుడు మండల కేంద్రాలకు, చివరకు గ్రామాలకు విస్తరించింది. రకరకాల పేరుతో ఆ పాఠశాల స్థాయిని బట్టి ఫీజులు వసూలు చేస్తున్నారు. ఫీజుల నియంత్రణకు ప్రభుత్వం ఎన్ని నిబంధనలు విధించినా, మరెన్ని చట్టాలు చేసినా శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలన్నట్లు ఏదో ఒకరూపంలో ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. చదువుల్లో కూడా పేద,ధనిక వ్యత్యాసం రోజురోజుకు పెరిగిపోతున్నది. అభంశుభం తెలియని పిల్లలను నర్సరీ, ఎల్‌కెజి, యుకెజిల్లో చేర్చేందుకు ఇంటర్వ్యూల పేరుతో తల్లిదండ్రులను ప్రశ్నలు అడుగుతున్నారు. వారిలో డబ్బులు చెల్లించే స్తోమత ఉందా? లేదా?, వారి ఆర్థిక పరిస్థితి ఏమిటి తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతనే తాము అడిగిన డబ్బుఇస్తేనే సీటు ఇస్తున్నారు.చివరకు గుర్తింపు పొందని పాఠశాలల్లో కూడా ఇలా చేయడం ఆశ్చర్యకరం. ఇన్నేళ్లుగా వేలాది రూపాయలు డొనేషన్ల రూపేణ వసూలు చేసుకుంటూ విద్యావ్యాపారాలు చేసుకుంటున్నారంటే ప్రభుత్వ అసమర్థత అద్దం పడుతున్నది. తల్లిదండ్రులు ఎన్నోసార్లు రోడ్లపైకి వచ్చి ఈ ఫీజుల దోపిడీని నియంత్రించాలని ధర్నాలు కూడా చేశారు.అయినా ఫలితం లేకుండాపోతున్నది. రోజురోజుకు విద్యావ్యాపారం అంతకంతకు విస్తరిస్తున్నది. నాణ్యమైన విద్య పేదలకు దూరమవుతున్నది. లక్ష్మిప్రసన్నులకు మాత్రమే సరస్వతి కటాక్షం లభిస్తుందనే వాదనను తోసిపుచ్చలేం.ఇప్పటికైనా పాలకులు ఆలోచించాలి. ఈ విద్యాసంవత్సరం నుంచిఅయినా పిల్లలకు ఉత్తమ ప్రమాణాలతో విద్యను అందించే దిశగా మార్గదర్శకాలను నిర్దేశించుకొని అమలుకు త్రికరణశుద్ధిగా ప్రయత్నం చేయాలి.

ఎంత సైంటిస్ట్ అయినా ఫార్ములాస్‌తో మాట్లాడలేడు కదా. ప్రధానంగా భాష సహాయంతోనే మాట్లాడాలి.



ఐన్‌స్టయిన్

ఆత్మవిశ్వాసం లేకపోవడమే మన అపజయాలెన్నింటికో ప్రధాన కారణం.



వినోబా భావే

# ప్రజావాక్కు



### చట్టప్రకారం శిక్షపడాలి!

**అత్యధిక** ప్రజల మద్దతుతో నాల్గవసారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. చంద్రబాబు గారు చెప్పినట్లు తప్పులు చేసిన వారికి శిక్షపడకపోతే అదే అలవాటుగా మారుతుంది. ఇప్పటికే నమోదు అయిన ప్రతి కేసుని సాధ్యమైనంత త్వరగా పరిష్కారం అయ్యేలా చూడాలి. తప్పు చేసినవారు ఎవరైనా ఎట్టిపరిస్థితుల్లోనూ ఉదాసీనంగా ఉండకూడదు.అలాగే అనేక మందిపై అక్రమ కేసులు కూడా బనాయించడం జరిగింది.వారందరికీ న్యాయం జరగాలి. చాలా మంది అధికారులు కోర్టు తీర్పుల ఉల్లంఘనలకు పాల్పడ్డారు.వారికి చట్టపరంగా శిక్షపడాల్సిందే. కేసుల తక్షణ పరిష్కారానికి, సరైన ఆధారాల సేకరణకు ఒక ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసి ప్రజల్లో వ్యవస్థలపై విశ్వాసం పెరిగేలా ప్రభుత్వం పనిచేయాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### ఆరు గ్యారంటీలు

తెలంగాణ ఆవిర్భావదినోత్సవ వేడుకలను ఘనంగా నభూతో నభవిష్యత్ అన్నరీతిలో నిర్వహించింది కాంగ్రెస్ ప్రభుత్వం. పరేడ్ గ్రౌండ్స్‌లో టాంక్‌బండ్ వద్ద చేసిన ఏర్పాట్లు కన్నుల పండుగల ఉంది.అందరిని ఆకర్షించాయి. ఇందుకోసం ముఖ్యమంత్రి, మంత్రులు, అధికారుల అనధికారుల ఎంతో కష్టపడ్డారు. చాలా శ్రద్ధచూపించారు. అయితే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు, ఆరుగ్యారంటీల అమలు చేయడంలోనూ వారు ఇలానే కష్టపడాలి. ఇంతకన్న ఎక్కువ శ్రద్ధచూపించాలి. ప్రజలు మెప్పుపొందేలా కాంగ్రెస్ నాయకులు పనిచేయాలి.

-మిధునం, హైదరాబాద్

### భయానక పరిస్థితులు

ఏడు నెలల నుంచి పాలస్తీనియన్లకు నెలవైన గాజా నెత్తురోడ్డుతోంది. ప్రపంచంలోకెల్లా ఏకైక తీవ్రవాద దేశమైన ఇజ్రాయిల్ పాలస్తీనియన్ జాతినే అంతమొందించాలన్న కసితో గాజాపై నిరంతరం బాంబుల వర్షం కురిపిస్తోంది. యుద్ధతంత్రంలో భాగంగా ఇజ్రాయిల్ గాజా పౌరులను ఆకలికి మాడ్చి చంపుతున్నారు.యుద్ధంతో ఏమాత్రం సంబంధం లేనివారిని అమానుషమైన బాధలు పెడ్తున్నారు. ఈ యుద్ధంలో ఇంతవరకు కనీసం 35వేల మందికిపైగా మరణించారని అంచనా.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### చెరువుల నిర్మాణం చేపట్టాలి

ప్రధాన మంత్రి కృషి సించాయియోజనలోని ఒకభాగం అయిన వాటర్ షెడ్‌పథకం ద్వారా చెరువుల నిర్మాణంచేపట్టాలి. తద్వారా రెండు ప్రయోజనాలు ఒనగూరుతాయి. ఒకటి రైతుల చెలకలకు విస్తృతంగా నీరు అందడంతోపాటు చేపల పెంపకం కూడా ఉంటుంది. అలాగే నీటిని నిలువ చేసే సామర్థ్యం ఉంటుంది. ఇది తెలంగాణ లాంటి ఎత్తు కలిగిన రాష్ట్రాలలో నీటి ఎత్తిపోతల పథకాలు తప్పనిసరి. దానికి విరుగుడుగా ఇది కొంతవరకు అయిన పనిచేసే అవకాశం ఉన్నది. అంతమాత్రమే కాదు. స్థిరమైన వ్యవసాయ వృద్ధిరేటు అవకాశం కూడా ఉంది. రైతులకు నీరుసమృద్ధిగా దొరకడంవల్ల పంట ఉత్పాదకత పెరిగే అవకాశంఉంది. పంట ఉత్పాదకతను పెంచడమే ఈ పథకం ఉద్దేశం కాబట్టి తద్వారా ఉత్పత్తికూడా పెరిగే అవకాశం ఉన్నది.

-భారత అవినాష్, జనగామ

### రాసిపెట్టి ఉంటుంది

**తాము** అమిత బలవంతులమని దైవభక్తులమని తమను ఎవరూ ఏమీచేయలేరని విర్రవీగి ఎన్నో ఆకృత్యాలకి పాల్పడి తమ చావుని తామే కొనితెచ్చుకున్నారు.పురాణకాలంలోని రాక్షసులు. చరిత్రలో కూడా కొందరు రాజులు, చక్రవర్తులు ఇదే విధంగా కన్నుమిన్ను కానక ప్రవర్తించి చివరికి కాలగర్భంలో కలిసిపోయారు. మరికొందరు రాజ్యాలను పోగొట్టుకుని అడవులు పట్టిపోయారు. ఇలాంటి వారి కథలను విని కూడా నేటి పాలకులకి బుద్ధిరావడం లేదు. అధికారాన్ని అడ్డపెట్టుకుని వైరిపక్షాల పట్ల కఠినంగా వ్యవహరిస్తుంటారు. ఇష్టానుసారం ప్రవర్తిస్తుంటారు. నోటికి వచ్చినట్లు తిడుతుంటారు. చులకనగా చూస్తూ అవమానిస్తుంటారు.ప్రతిపక్ష నాయకులను ముప్పుతిప్పలు పెట్టి మూడు చెరువుల నీళ్ల తాగిస్తున్న బిజెపికి ఈ లోక్‌సభ ఎన్నికలు మంచి గుణపాఠం చెప్పాయి.

-ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

### వివేకం అవసరం

రాష్ట్రంలోని సచివాలయం వాలంటీర్లు ఎన్నికల సందర్భంగా రాజీనామా చేసి కొందరు స్వల్పకాలానికి, జీతం తక్కువైనా ప్రభుత్వ సేవల విలువను గుర్తెగక చేసినది కచ్చితంగా స్వయం కృతాపరాధమే. జయ,అపజయాలు ఒక్కొక్కసారి ఊహాకులతీతం. వారి పరిస్థితి బాధాకరం. వివేకంతో వృత్తిపట్ల నిర్ణయం తీసుకోవాలి. ఇప్పటికైనా కొత్త ప్రభుత్వం వాలంటీర్లు కోరితే బాధ్యతగా విధిని చేస్తామని హామీతో చేరితే సంతోషమే.

-బొల్లోజు మేఘనాథమ్, విశాఖపట్నం

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# 2024 ఎన్నికలు.. కొన్ని గుణపాఠాలు

**చంద్రబాబు, నితీష్‌కుమార్ లాంటి నాయకులను అవసరానికి తగ్గట్లు తనతో ఉంచుకొని ఏకాభిప్రాయాన్ని ప్రజలు స్వీకరించే రీతిలో నమ్మించే సామర్థ్యం, నేర్పు మోడీకి ఉన్నాయి. అయితే కొన్ని సమస్యలను ఇలాంటి నాయకులు పట్టుపట్టినప్పుడు పరిష్కరించక తప్పని పరిస్థితిలో ప్రస్తుతం (బిజెపికి సీట్లు తక్కువ కావటంతో) మోడీ ఉండటం చరిత్ర పునరావృతం కాక తప్పదేమో అన్న సందేహాన్ని కలిగిస్తున్నది. ఆ విషయంలో వాజ్‌పాయ్ సహజంగానే ఉండే కలుపుగోలు తనంతో రాజకీయ నీతిజ్ఞుడితో ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు మంచి ప్రభుత్వాన్ని,దేశంలోని అన్ని రాష్ట్రాలలోని ప్రజలకు సంతృప్తికర పాలనను ఇవ్వగలిగారు.ప్రధానిమోడీ ఈ టర్మ్‌లో వాజ్‌పాయ్‌ని మార్గదర్శ కంగా తీసుకుంటే సిద్ధహస్తుడైన ప్రధానమంత్రి గానే కాకుండా స్టేట్స్‌మాన్‌గా కూడా పేరు తెచ్చుకొనే అవకాశం ఉంది. ఆ విధంగా ఉండగలుగుతే సుపరిపాలనను ప్రమాణ స్వీకారం ఉత్సవంలో చెప్పినట్లు భారతదేశ ప్రజలకు ఇవ్వగలరు.**



రావులపాటి సీతారాంరావు

రెండువేల ఇరవైనాలుగు లోక్‌సభ సార్వత్రిక ఎన్నికల ఫలితాలు ఒక విధంగా భారతీయ జనతాపార్టీత కూటమికి (ఎన్.డి.ఎ) ఆశాభంగాన్నే కలిగించాయి. హిందుత్వం కానీ అయోధ్యరాముడు కానీ ఎన్నికలలో బిజెపికి పూర్తి మెజార్టీతో ఆశీర్వదించలేదు. అందరూ సమానులే అన్నట్లు తటస్థంగా ఉన్నట్లుంది. ముచ్చటగా మూడవసారి ప్రధానమంత్రిగా ఎన్నికలు, జవహర్‌లాల్ నెహ్రూ రికార్డుతో సమం చేయగలిగారు కానీ ప్రధాని మోడీకి ముఖ్యంగా 2019 కలిగించిన సంతృప్తి ఈ ఎన్నికలు కలిగించలేదు. నరేంద్రమోడీ ఆకర్షణ తగ్గిందా, ప్రాంతీయ పార్టీల ఆకర్షణ రాష్ట్రాలలో పెరిగిందా, లేక కాంగ్రెస్ పార్టీ పునరుద్ధరణ కార్యక్రమం గట్టిగానే దెబ్బతీసిందా అన్న విషయాలు విశ్లేషకులకు ప్రగాఢ ఆలోచనలను కలిగించే స్థాయిలోనే ఉన్నాయి. మేధావులు తేటతెల్లం చేసే విశ్లేషణలు ఇంకా మొదలుపెట్టలేదు. సర్వేలన్నీ కలిసికట్టుగా తప్పుదోవపట్టాయన్న అంశం ఎవరూ లేవనెత్తటం లేదు. ఛానెళ్లు, సర్వేల అధిపతులు ఈ దేశంలో ఏకతాటిపై నడిచే ధోరణిలోనే ఉండటం చేత ఎవరికి వారు తేలుకుట్టినా నొప్పి తెలియనివ్వకుండా సర్దుకొనిపోతున్నారు. రాహుల్‌గాంధీని అంతగా ప్రక్కన పెట్టాల్సిన అవసరం లేదని రెండు చోట్లా, యుపిలోనూ, కేరళలోనూ గెలిచి చిన్నపాటి వార్నింగ్ ఇచ్చినట్లయింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు ఎంత కాదనుకున్నా బిజెపిని ఊపిరి పీల్చుకొనేట్లు చేశాయి. ఎన్డీయేలోని మిత్రపక్షాలు నామమాత్రంగానే సీట్లు గెలిచినా ఈ రెండుతెలుగు రాష్ట్రాలూ ఈ ఎన్నికలలో ప్రధానికి అక్కరకొచ్చాయి. ముఖ్యంగా చంద్రబాబు నాయుడు చరిత్రను తిరగరాసినట్లుగా ఢిల్లీ రాజకీయాలకు సెంటర్ ఆఫ్ ఎట్రాక్షన్‌గా మిగిలిపోయిన మాటవాస్తవం. జాతీయ మీడియా చాలా సంవత్సరాలు ఈ చక్రధారిని మరిచిపోయింది! కానీ పదహారు సీట్లు గెలిచి గత ప్రాభవాన్ని గుర్తుకు తెచ్చేవిధంగా మళ్లీ బాబు చక్రాన్ని సవరించుకోవడం, ఢిల్లీలోని పత్రికలూ, ఛానెళ్లు ఆయన చుట్టూ చేరటం, దేశంలో రాజకీయ ఆసక్తి కలిగిన చాలా మంది ఫలితాల తర్వాత మొదలుపెట్టారు. లోక్‌నీతి (డియస్‌డియస్) పోస్టుపోల్ సర్వేలో 'నిరుద్యోగం' 'ధరల పెరుగుదల' విషయంలో ముఖ్యమైన కారణాలుగా ఓట్ల తగ్గుదల విషయంలో ప్రస్తావించడం గమనార్హం. ఎన్.డి.ఏకు 43.6 శాతం ఓట్ల షేరు ఈ ఎన్నికలలో వచ్చింది కానీ అది 1.4 పాయింట్లు 2019లో సాధించిన ఓట్ల కంటె తక్కువ అన్న లెక్క తేల్చింది. అంతేకాదు ఇండియా బ్లాక్ దాదాపు 41.4 శాతం (తృణముల్ కాంగ్రెస్ ఓట్ల షేరు కల్పుకుంటే) ఓట్ల షేరు సాధించడం ఒకవిధంగా 2019 కంటే మెరుగనే చెప్పకతప్పదు. భారతీయ జనతా పార్టీ గత ఎన్నికలోల పియమ్ కిసాన్ స్కీమ్, బాల్‌కోట్ యాక్షన్, 10 శాతం రిజర్వేషన్లు ఆర్థికంగా వెనుకబడినవారికి కల్పించడం లాంటివి బాగా కలిసివచ్చింది. దానితో 303 సీట్లు సాధించి ఈసారి 400 మార్కు దాటడం అంతకష్టం కాదనే బిజెపి నమ్మింది! రాజకీయ సమస్యలను ప్రాజెక్టు చేయడంలో ఇండియా కూటమి విజయం సాధించడంవల్లనే 400 సంఖ్య గడ్డుగా మారింది. ఒడిశాలో ఎన్‌డియే గెలుపు సాధించడం కూడా సంఖ్య పెంచటంలో అక్కరకు రాలేకపోయింది. యుపిలో సమాజ్‌వాదీ పార్టీ గణనీయ విజయాలు సాధించింది. దళితులు, ఇతర ఓబిసి, మైనార్టీలు కూడా కాంగ్రెసుకు, యుపితోపాటు ఇతర ఉత్తర ప్రాంతాల రాష్ట్రాలలో సపోర్టు చేయడం కూడా కలసివచ్చింది. బిజెపి రాజ్యాంగాన్ని మారుస్తుందేమోనన్న భయం కూడా ఆ ప్రాంతాలలో కారణంగా మారి ఉండవచ్చు. ఆశ్చర్యకరంగా రాహుల్ గాంధీకి 36 శాతం ఓటర్లు యుపిలో, మోడీకంటే నాలుగు పాయింట్లు (32 శాతం) ఎక్కువగా పియం బెటర్ అని సర్వేలో చెప్పటం బిజెపి ముందు ముందు ఆలోచించాల్సిన విషయంగా, ఒక హెచ్చరికగా తీసుకోక తప్పదు. హిందుత్వ ఎజెండాను ఆధారం చేసుకొని బిజెపి ఓట్లు గణనీయంగా ముందు ముందు సాధించలేదేమోననే అనుమానం యుపి ఫలితాలు కలిగిస్తున్నాయి. ఉత్తరాంచల్, మధ్యప్రదేశ్, గుజరాత్ లాంటి రాష్ట్రాలలో మాత్రం హిందుత్వవాదం ఇంకా బలంగానే ఓటర్లను బిజెపివైపు తిప్పుకోగలుగుతున్నది. కేవలం దాన్ని ఆధారం చేసుకొని బిజెపి బీహార్ లాంటి రాష్ట్రాలలో రాబోయే ఎన్నికలలో అతివిశ్వాసంతో ఉంటే ఎదురుదెబ్బ తినే అవకాశం ఉండొచ్చు. నిజానికి కాంగ్రెసు, ఇండియా కూటమి 2024 ఎన్నికలలో ఎన్.డిఏ కూటమికి వార్నింగ్ బెల్స్ మ్రోగించింది. కర్ణాటకలో లోక్‌సభ సీట్లు ఎక్కువగా రాలేదు కానీ కాంగ్రెసు ఓట్ల షేరు గత ఎన్నికలతో పోలుస్తే పెంచుకున్నది. కాంగ్రెసు ప్రతిసారీ ప్రతిపక్షంలోనే ఉండక తప్పదేమో అన్న బలహీనత నుంచి బయటపడాలి. ఇండియా కూటమిలో ముఖ్యంగా మమతను, కేజ్రీవాల్ లాంటి నాయకులను మరింతగా ప్రాముఖ్యతను ఇచ్చి బిజెపికి మేమూ అధికారంలోకి రాగలం అన్న బలమైన సంకేతాన్ని ఇచ్చే కార్యక్రమం చేస్తూనే ఉండాలి. బిజెపి కేవలం పడికట్టు పదాలతో ఎప్పుడూ చెప్పే వాదాలతో సైద్ధాంతిక దృక్పథం మాకే ఉంది అన్నవాదనతో ఇకముందు తేలిగ్గా గెలవటం కష్టం అన్న నిజాన్ని 2024 ఎన్నికలు హెచ్చరిక రూపంలో చెప్పకనే చెప్పాయి. ఇప్పటి దాకా ప్రధాన మంత్రి మోడీ మాజిక్ పనిచేసింది. ఎల్లకాలం నాయకత్వ ఆకర్షణ పనిచేయకపోవచ్చు. ఇందిరాగాంధీ, ఎన్.టిఆర్ లాంటి వారు ఎంతటి ఆకర్షణ కలిగిన నాయకులు అయినా ఓటమిని చవిచూశారు. ప్రజలు అవసరమనుకుంటే ఎవరినైనా కాదనగలిగే చొరవను చాలా ఎన్నికలలో మనదేశంలో చూపించారు. ప్రధానమంత్రి మోడీ అవసరమనుకున్నప్పుడు ఎక్కడ తగ్గాలో తెలిసిన నాయకుడు. బహుముఖ ప్రజ్ఞాశాలి కావటం చేత అంతర్జాతీయ స్థాయిలో భారతదేశానికి ప్రముఖమైన స్థానాన్ని, నెహ్రూ తర్వాత కల్పించగలిగారు. ఇప్పుడు ఆర్థికంగా భారతదేశం అంతర్జాతీయంగా నిలదొక్కుకొనే స్థాయికి సంస్కరణల ద్వారా తీసుకొని రాగలుగుతే 2024 లో కూడా ఎన్.డిఏ కూటమికి తిరుగులేని నాయకుడిగా ఉండగలరు. ఇండియా కూటమిలోని లుకలుకలు బహిర్గతమవుతున్నట్లుగా ఎన్.డిఏ కూటమిలోని మిత్రపక్షాల మధ్య ఉండే భేదాభిప్రాయాలను బయటపడనివ్వకుండా చాకచక్యంగా మోడీ పరిష్కరించగలరు. చంద్రబాబు, నితీష్‌కుమార్ లాంటి నాయకులను అవసరానికి తగ్గట్లు తనతో ఉంచుకొని ఏకాభిప్రాయాన్ని ప్రజలు స్వీకరించే రీతిలో నమ్మించే సామర్థ్యం, నేర్పు మోడీకి ఉన్నాయి. అయితే కొన్ని సమస్యలను ఇలాంటి నాయకులు పట్టుపట్టినప్పుడు పరిష్కరించక తప్పని పరిస్థితిలో ప్రస్తుతం (బిజెపికి సీట్లు తక్కువ కావటంతో) మోడీ ఉండటం చరిత్ర పునరావృతం కాక తప్పదేమో అన్న సందేహాన్ని కలిగిస్తున్నది. ఆ విషయంలో వాజ్‌పాయ్ సహజంగానే ఉండే కలుపుగోలు తనంతో రాజకీయ నీతిజ్ఞుడితో ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు మంచి ప్రభుత్వాన్ని, దేశంలోని అన్ని రాష్ట్రాలలోని ప్రజలకు సంతృప్తికర పాలనను ఇవ్వగలిగారు.ప్రధానిమోడీ ఈ టర్మ్‌లో వాజ్‌పాయ్‌ని మార్గదర్శకంగా తీసుకుంటే సిద్ధహస్తుడైన ప్రధానమంత్రిగానే కాకుండా స్టేట్స్‌మాన్‌గా కూడా పేరు తెచ్చుకొనే అవకాశం ఉంది. ఆ విధంగా ఉండగలుగుతే సుపరిపాలనను ప్రమాణ స్వీకారం ఉత్సవంలో చెప్పినట్లు భారతదేశ ప్రజలకు ఇవ్వగలరు. ●



# కల్తీ విత్తనాలను నియంత్రించలేరా?

బి.కిరణ్ ఫిషర్

మన రాష్ట్రంలో వివిధ రకాల పంటలను పండించడం జరుగుతుంది. అందులో ఆహార పంటలు, వాణిజ్య పంటలు ఎక్కువగా ఉండటం మనం చూస్తూనే ఉన్నాం. ఒక్కో ప్రాంతంలో ఒక్కో విధంగా పంటలు పండించడం జరుగుతుంది. అయితే పెద్ద మొత్తంలో రైతులు వివిధ రకాల నకిలీ మందులు వాడుతూ మోసపోతున్నారు. అది తెలంగాణలో మరీ ఎక్కువగా జరుగుతుంది. ప్రధాన పంట అయిన పత్తి, సాధారణంగా వర్షాధార పంట అది. పత్తిని పెద్దమొత్తంలో రైతులు పండిస్తారు. ఎందుకంటే అది వర్షాధార పంట కాబట్టి ఎలాంటి నెలలో అయిన పంట వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఇటీవల కాలంలో నకిలీ విత్తనాలు ఎక్కువ అయ్యాయి. మార్కెట్‌లోకి ఎన్ని రకాలుగా అందుబాటులో ఉన్నాయి. కొత్త కంపెనీలు పుట్టుకొస్తున్నాయి. రైతులు కొత్తగా వచ్చిన వాటినే వాడుతూ ఉన్నారు. అందులో మంచిది ఏమిటి కల్తీ ఏమిటి అని గుర్తించలేని స్థితిలో ఉన్నారు. తీరా పంటవేశాక రైతుకి నకిలీవిత్తనాలు అని తెలుస్తుంది. అందులో రైతులు కూడా పెద్దగా చదువుకోని వారు ఉంటారు. కాబట్టి అగ్రికల్చర్ ఆఫీసర్‌లు ముందస్తుగానే మార్కెట్‌లో ఉన్న విత్తన కంపెనీలపై కన్నేసి కల్తీ విత్తనాలు, ఎరువులు గుర్తించి రైతులను ఆదుకోవాలి. పుట్టగొడుగులా పుట్టుకొస్తున్న ఫెర్టిలైజర్ షాప్లకు లైసెన్సులు ఇవ్వకూడదు. కనీసం బిఎస్సీ అగ్రికల్చర్ డిగ్రీ ఉంటేనే షాపు పెట్టుకోవడానికి అనుమతి ఇవ్వాలి. లేకుంటే కనీస అవగాహనరాహిత్యం వల్ల మందుల అమ్మకం వల్ల రైతులు నష్టపోతున్నారు అని చెప్పుకోవచ్చు. గ్రామీణ ప్రాంతాలలో విచ్చలవిడిగా క్రిమిసంహారక మందులు వినియోగం పెర గడం జరుగుతుంది. పంట లాభం సంగతి దేవుడెరుగు. కానీ విత్తనాలకు ఎరు వులకు క్రిమిసంహా రక మందులకు మాత్రమే ఉన్న డబ్బు అంతా పోయి పంటనష్టం వాటిల్లితే రైతు పూర్తిస్థాయిలో మగ్గిపోతూ, కొంతమంది రైతులు ఆత్మహత్య లు చేసుకుంటున్నారు. రోజురోజూకి సేంద్రియ వ్యవసాయం తగ్గి, ఉత్పత్తి కోసం అధిక ఎరువుల వాడకం, ఆరోగ్యానికి మంచిదికాదు అని తెలుస్తుంది. ఇప్పుడు ఏ పంట వేసినా పిచికారిలేని పంటలేదు. అంతా మందులు వాడే పంటలే ఎక్కువగా ఉన్నాయి. ఎందుకంటే మార్కెట్‌లో పెద్దమొత్తంలో రైతులకు అందుబాటులో ఉండటమే దీనికి కారణంగా చెప్పవచ్చు. ఎందుకు ఇలాఉంది. కార్పొరేట్ కంపెనీల వల్ల ఉత్పత్తి కోసం అధికఎరువుల, క్రిమిసంహారక మందుల వాడకంవల్ల ప్రజలు తీవ్రఅనారోగ్యానికి గురవుతున్నారు అనిచెప్పుకోవచ్చు. ఎందుకు సేంద్రియ పద్ధతిని మనం కోల్పోతున్నాం. ప్రభుత్వాలు సైతం రైతుల విషయంలో ఆలోచించి సబ్సిడీ పెంచే విధంగాచేయాలి. సేంద్రియ వ్యవసాయం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చర్యలు తీసుకోవాలి. ఇలా అడ్వాన్స్ ఎరువుల వాడకంవల్ల భూమిలో ఉన్నసారం శాతంతగ్గి యేటా పంట తగ్గి, దిగుబడి కూడా దెబ్బతింటుంది అని చెప్పవచ్చు. ఇప్పుడున్న పరిస్థితులలో ఎక్కువమొత్తంలో రాష్ట్రంలో వ్యవసాయం చేసేది కౌలు రైతులు మాత్రమే. కొన్ని యేళ్ల నుండి కౌలు రైతులకు కన్నీళ్లే మిగిలాయి. రైతూ బంధు అందదు, రైతూబీమా అందదు, రైతులకు ఉచిత ఎరువులు సబ్సిడీ ఉండదు, పంట నష్టపరిహారం రాదు,తీరా నష్టంవచ్చినా కౌలు రైతుకి ఉచ్చు బిగుస్తోంది. అటూ ప్రభుత్వాలు కౌలు రైతులకు మద్దతు ధర ఇచ్చే విధంగా చూడాలి. కౌలురైతుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ పెట్టాలి. వారికి కూడా సహాయం అందే విధంగా చేయాలి. కాబట్టి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చర్యలు తీసుకోవాలి.నకిలీవిత్తనాలు ఎరువులు, క్రిమిసంహా రక మందులు తక్కువ మొత్తంలో వాడే విధంగా చేయాలి. లేకుంటే భవిష్యత్తులో ప్రజలు ప్రమాదంలో పడే అవకాశం ఉంటుంది. ●



# 'బడిబాట' ఆశించిన ఫలితాలు సాధించేనా?



మిద్దె సురేష్

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా బడిబాట కార్యక్రమం ముమ్మరంగా కొనసాగుతుంది.ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచడమే లక్ష్యంగా విద్యాశాఖ రూపొందించిన బడిబాట కార్యక్రమంలో ఉపాధ్యాయ, ఉపాధ్యాయనీయులు పాల్గొని ప్రతి ఇంటిఇంటికి వెళ్లి బడికి వెళ్లే పిల్లల సంఖ్య తెలుసుకుంటూ స్కూల్‌కు వెళ్లని పిల్లలను గుర్తించి వారి తల్లి దండ్రులకు అవగాహన కల్పిస్తూ బాలకార్మిక నిర్మూలనకై కృషి చేస్తున్నారు. రోజూ జిల్లాలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థ సభ్యులు అవగాహన ర్యాలీని అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. టీచర్లు గ్రామాల్లో ఇంటింటికి తిరుగుతూ తమ పిల్లలను ప్రభుత్వబడులకు పంపాలని కోరుతున్నారు. సర్కార్ పాఠశాలల్లో 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియంలో విద్యాబోధన, విశాలమైన తరగతి గదులు, ఆటస్థలం, డిజిటల్ స్మార్ట్‌బోర్డు, నాణ్యమైన విద్యాబోధన అందిస్తున్నాయని వారి తల్లిదండ్రులకు వివరిస్తున్నారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం జూన్ 19వరకు కొనసాగనున్న ఈ బడిబాటలో భాగంగా ప్రభుత్వ స్కూళ్లలో విద్యార్థుల సంఖ్య ను పెంచడమే ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకుంది. కానీ ఇది ఎంతవరకు అమలు అవుతుందో వేచిచూడాలి. పిల్లలు ప్రభుత్వ స్కూళ్లలో చదివితే వచ్చే విద్యా,ఆపై అవకాశాలపై తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు వివరించబోతున్నారు.కానీ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ఉత్తీర్ణత సాధించలేకపోతున్నా రు. బడిబాట కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం జూన్ 12న స్కూళ్లను ప్రారంభించింది. ఈకార్యక్రమానికి సరికొత్త విధానం అమలు చేయనున్నారు. అధికారులు గత ప్రభుత్వం కూడా ప్రభుత్వ బడుల బలోపేతానికి విశేషమైన కృషిచేసింది. ప్రస్తుత గవర్నమెంట్ గతం కన్నా మెరుగైన పనిచేస్తుందని చెప్పుతున్న ఫలితాలు ఎలా ఉంటాయని ముందు ముందు చూడవచ్చు. కాంగ్రెస్ ప్రభుత్వం బడిబాట ప్రచారాన్ని అమ్మ కమిటీలకే బాగోగులు, బాధ్యతలను అప్పగించారు. ప్రైవేట్ మోజు నుంచి తల్లిదండ్రుల్లో మార్పు తెచ్చే ప్రయత్నం చేయనున్నారు సంబంధిత అధికారులు. బడిబాట కార్యక్రమంలో అనేక అంశాలను అధికారులు ప్రచారం చేయనున్నారు. అవి ఏమిటంటే ప్రభుత్వ పాఠశాలలకు పూర్వవైభవం తీసుకు రావడం, విద్యార్థుల నమోదు శాతం పెంచడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం బడిబాట కార్య క్రమం నిర్వహిస్తుంది. ఈసారి ప్రభుత్వం వినూత్నంగా ప్రచారం ప్రారంభించింది. కానీ ఎంతవరకు ప్రభుత్వ పాఠ శాలల్లో పిల్లలను జాయిన్ చేస్తారన్నది చర్చ. గవర్నమెంట్ బడులలో నాణ్యమైన విద్యను పిల్లలకు అందించాలని తల్లి దండ్రులను



చైతన్యవంతులను చేస్తుంది ప్రభుత్వం. ప్రైవేట్ స్కూల్స్‌లో చేరితే రూ. 50వేల నుంచి రూ.1.50 లక్షల వరకు ఖర్చవుతుందని, ఇప్పుడు ఆదా చేసే డబ్బును మీ పిల్లల ఉన్నత చదువులకు పొదుపు చేయమంటూ సరికొత్త గా ప్రచారం చేపట్టింది.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలపై ప్రత్యేకంగాదృష్టి సారించింది. కానీ దాంట్లో ఎంతవరకు విజయం సాధి స్తుందో చూడాలి. ప్రైవేట్‌పై మోజు తగ్గించేందుకు గతంలో ఎన్నడూ లేనివిధంగా తల్లిదండ్రుల్లో మార్పు తీసుకురావాలని ప్రయత్నాలు ప్రారంభించింది. రాష్ట్రమంతటా ప్రతి పాఠ శాలలో అమ్మ ఆదర్శపాఠశాల కమిటీలను ఏర్పాటుచేసింది. వీటి ఆధ్వర్యంలో అన్ని పాఠశాలలను కొత్త హంగులతో తీర్చిదిద్దుతోంది. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్, తెలుగు మీడియంలో విద్యాబోధనతోపాటు విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, దుస్తులు, మధ్యాహ్నభోజనం అందిస్తోంది. ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థులకు ఒక జత షూస్‌ను ఉచితంగా అందిస్తోంది ప్రభుత్వం బడిఈడు పిల్లలను, బడి మానేసిన విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు అమ్మ ఆదర్శ కమిటీలతోపాటు, విద్యాశాఖాధికారులు, హెడ్మాస్టర్లు, యువజన సంఘాలు, ప్రజాప్రతినిధులు ఇందులో పాల్గొంటారు.ఇదే బడిబాట సందర్భంగా ప్రైవేటు స్కూళ్లపై మోజు తగ్గించి ప్రభుత్వపాఠశాలల పునర్వైభవానికి కృషి చేసేలా విస్తృత ప్రచారం చేపట్టాలని, తల్లిదండ్రుల్లో మార్పుతెచ్చేందుకు ప్రయత్నం జరగాలని ముఖ్యమంత్రి విద్యాశాఖ అధికారులకు,జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీచేశారు. పాఠశాలల బాగోగులు, బాధ్యతలను అమ్మ కమిటీలకు అప్పగించిన ఈ ప్రభుత్వం ఈ విద్యాసంవత్సరంలో ఆశించిన స్థాయిలో విద్యార్థుల నమోదుశాతం పెరిగి ఆశించిన ఫలితాలు వస్తాయని ప్రభుత్వం భావిస్తుంది. రాష్ట్రంలో మొత్తం 26,823 పాఠశాలలను గుర్తించింది. 20,680 చోట్ల ఇప్పటికే అమ్మ ఆదర్శపాఠశాలల కమిటీలను ఏర్పాటు చేశారనిసమాచారం. 17,729 పాఠశాలల్లో అవసరమై న పనులన్నీ ఈ కమిటీలకు అప్పగించారు.పాఠశాలల్లో తలుపులు,కిటికీలు, బ్లాక్ బోర్డులు, ఎలక్ట్రిక్ స్విచ్‌బోర్డులు, ఫ్యాన్లు, మరుగుదొడ్ల తాత్కాలిక మరమ్మతుల పనులన్నింటినీ ప్రభుత్వ పాఠశాల పునర్ ప్రారంభానికి ముందే మొదలు పెట్టింది.ఈ పనులకు రూ. 667.25 కోట్లు కేటాయిం చింది.అందులో ఇప్పటికే రూ.147 కోట్లు కమిటీలకు అడ్వాన్సుగా కూడా చెల్లించిందని సంబంధిత అధికారులు తెలుపుతున్నారు. ప్రభుత్వం చేస్తున్న హడావుడి మంచిదేకానీ ఎంత వరకు అనుకున్న లక్ష్యాలు నెరవేరుస్తుందని అందరుఎదురు చూస్తున్న తరుణం. ప్రభుత్వానికి సంపూర్ణ అక్షరాస్యతను తీసుకురావడం ఒక సవాలుగా మారనుంది. కేంద్ర, స్వచ్ఛంద సంస్థలు బాలకార్మికుల నిర్మూలనకై పోరాడుతున్న పూర్తి స్థాయిలో బాలకార్మికులను గుర్తించడంలో రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయి. అదే విధంగా ప్రైవేట్ స్కూళ్లలో ఫీజులను నియంత్రించలేకపోతున్నాయి.దీంతో చదువువ్యాపారంగా మారింది. పేద విద్యార్థులకు నాణ్యమైన చదువు అందలేకపోతుంది. ఐఐటి, సిబిఎస్, ఎస్ఎస్‌సి, వంటి సిలబస్‌లు ప్రభుత్వ పాఠశాలలో పెడితే బాగుంటుందని విద్యార్థులు అభిప్రాయపడుతున్నారు. ఈ బడిబాట కార్యక్రమం ఎంత వరకు విజయవంతం కానుంది అని వేచి చూడాలి. ●

## భారత్‌లో నాలుగేళ్ల చిన్నారికి బర్డ్‌ఫ్లూ..

### వెల్లడించిన డబ్ల్యుహెచ్‌ఓ

**న్యూఢిల్లీ, జూన్ 12:** భారత్‌లో నాలుగేళ్ల చిన్నారికి బర్డ్‌ఫ్లూ సంక్రమించినట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది. సాధారణంగా పక్షులకు సోకే బర్డ్‌ఫ్లూ అడపాదడపా మనుషుల్లో కూడా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలోనే పశ్చిమబెంగాల్‌లో ఈ కేసు వెలుగుచూసింది. తీవ్రమైన శ్వాసకోశ సమస్యలు, జ్వరంతో బాధపడిన ఆ చిన్నారిని ఫిబ్రవరిలో ఆసుపత్రిలో చేర్చారు. ఐసియులో ఉంచి చికిత్స అందించారు. కోలుకున్న తర్వాత కొద్దిరోజుల క్రితమే ఆసుపత్రి నుంచి డిశ్చార్జి చేశారు. ఆ చిన్నారి ఇంటితో పాటు సమీపంలో కోళ్లు ఎక్కువగా ఉండేవని ఆరోగ్యసంస్థ పేర్కొంది. అయితే ఆ కుటుంబంలో మరెవరికీ ఈ వైరస్ నిర్ధారణ కాలేదని తెలిపింది. భారత్‌లో హెచ్9ఎన్2 బర్డ్‌ఫ్లూను మనుషుల్లో గుర్తించడం ఇది రెండోసారి. 2019లో ఒకరు దీని బారినపడ్డారని డబ్ల్యుహెచ్‌ఓ తెలిపింది. ఈ వైరస్ రకంతో వ్యాధి లక్షణాలు స్వల్పంగా ఉంటాయని వెల్లడించింది. ఇదిలా ఉంటే బర్డ్‌ఫ్లూ హెచ్5ఎన్2 వేరియంట్‌తో మెక్సికోలో ఓ వ్యక్తి మరణించినట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపింది. ఈ వైరస్ వల్ల ప్రపంచంలో నమోదైన తొలి మరణం అదే అని వెల్లడించింది. అయితే పౌల్ట్రీ, జంతువుల వద్దకు అతడు వెళ్లిన ఆధారాలు కూడా లేవని తెలిపింది. ఆయనకు మొదటి నుంచే కొన్ని అనారోగ్య సమస్యలు ఉన్నాయని వాటి వల్ల పరిస్థితి మరింత దిగజారి ఉండవచ్చని పేర్కొంది.

## రాయ్‌బరేలి లేదా వయనాడ్

### సందిగ్ధంలో రాహుల్‌గాంధీ



**వాయనాడు, జూన్ 12:** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ సందిగ్ధంలో పడ్డారు. సార్వత్రిక ఎన్నికల్లో రాహుల్ రెండు నియోజకవర్గాల్లోపోటీచేసి రెండుచోట్లాకూడా భారీ మెజార్టీతో గెలిచారు. కేరళలోని వాయనాడు, ఉత్తరప్రదేశ్‌లోని రాయ్‌బరేలిల్లో ఆయన గెలుపొందిన సంగతి తెలిసిందే. అయితే రెండింటిలో ఏదో ఒక నియోజకవర్గంలోనే ఆయన కొనసాగాల్సి ఉంది. దీనిపై తాను ఎటూ తేల్చుకోలేకపోతున్నానని త్వరలోనే ఒక నిర్ణయం ప్రకటిస్తానని అన్నారు. తాను ఎలాంటి నిర్ణయం తీసుకుంటున్నది త్వరలోనే మీరు చూడబోతున్నారని వాయనాడు పర్యటనలో రాహుల్ నియోజకవర్గ ప్రజలకు స్పష్టంచేసారు. నియోజకవర్గంనుంచి భారీ మెజార్టీతో గెలిచిన తర్వాత తొలిసారిగా ఆయన నియోజకవర్గంలో పర్యటించారు. కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీ సమావేశంలో కూడా రాహుల్ రెండింటిలో ఒక నియోజకవర్గానికి రాజీనామాచేయనున్నట్లుపార్టీ పెద్దలకు చెప్పారు. మరికొద్దిరోజుల్లోనే పార్టీ పెద్దలు రాహుల్ నిర్ణయాన్ని ప్రకటించనున్నారని తెలుస్తోంది. ఈసందర్భంగానే రాహుల్‌ప్రధాని మోడీపై సెటైర్లు వేసారు. తాను ప్రధాని మోడీ లాగా దేవుడు పంపించిన మనిషిని కాదని, తనకు పేద ప్రజలు, దేశమే దైవం అని అన్నారు. అయోధ్యప్రజలచేతిలో బిజెపి ఓడినట్లే వారణాసిలో తన చెల్లెలు పోటీచేసి ఉంటే ప్రధాని మోడీ ఓటమి చవిచూసేవారన్నారు. ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన సీట్లను సొంతంగా గెలుచుకోనందుకు మోడీ నైతిక బాధ్యత వహించాలని రాహుల్ సవాల్‌చేసారు. ఎన్నికలముందు రాజ్యాంగాన్ని మార్చేస్తామంటూ బిజెపి నాయకులు మాట్లాడారని, అయితే అదే రాజ్యాంగానికి ప్రమాణస్వీకారం వేళ మోడీ దండంపెట్టుకున్నారని ఎద్దేవాచేసారు. దేశప్రజలు వారికి ఏంకావాలో ప్రధానికి స్పష్టంగా తెలిసేలా చేసారన్నారు. ఆదాని అంబానీలకు మేలుచేసేందుకే బహుశా దేవుడు మోడీని పంపించి ఉంటాడని ఛలోక్తులు విసిరారు. మోడీ పరమాత్మ అన్ని నిర్ణయాలను ఆదాని అంబానిలకు అనుకూలంగా తీసు కుంటారని ఎద్దేవాచేసారు. ముంబయి ఎయిర్ పోర్టు, లక్నో ఎయిర్‌పోర్టు, పవర్‌ప్లాంట్‌లను ఆదానికి కట్టబెట్టాలని ఆపరమాత్మ మోడీని కోరారన్నారు. తనకు దేశంలోని పేదలందరూ వాయనాడు ప్రజలు దేవుళ్లనిరాహుల్ స్పష్టం చేసారు.

## కేంద్రంలో కొత్త మంత్రుల్లో ఆరుగురు శత కోటీశ్వరులు

# 28మందిపై క్రిమినల్ కేసులు

**న్యూఢిల్లీ, జూన్12:** కేంద్రంలో కొత్తగా కొలువుదీరిన మంత్రి మండలి సభ్యుల్లో 99 శాతం లేదా 70 మంది కోటీశ్వరులేనని ప్రజాస్వామ్య సంస్కరణల సంఘం ఓ నివేదికలో తెలిపింది. మంత్రుల సగటు ఆస్తి రూ.107.94 కోట్లని వెల్లడించింది. మంత్రుల్లో ఆరుగురు రూ.100 కోట్లు అంతకన్నా ఎక్కువ ఆస్తులను ప్రకటించారని పేర్కొంది. కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ల శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ రూ.5,705.47 కోట్ల ఆస్తులు ప్రకటించి ఈ జాబితాలో తొలిస్థానంలో నిలిచారు. ఆ తర్వాత రూ.424.75 కోట్ల విలువైన ఆస్తులు ప్రకటించిన కేంద్ర కమ్యూనికేషన్లు, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి, టెలికాం మంత్రి జ్యోతిరాదిత్య సింధియా రెండో స్థానంలో ఉన్నారు. ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్.డి.కుమార్‌స్వామి రూ.217.23 కోట్ల విలువైన ఆస్తులతో మూడో స్థానంలో నిలిచారు. రాష్ట్రపతి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో నరేంద్రమోడీ ప్రధానమంత్రిగా, 71 మంది కేంద్రమంత్రులు, సహాయమంత్రులుగా ప్రమాణస్వీకారం చేసిన సంగతి తెలిసిందే. మంత్రులుగా ప్రమాణం చేసిన 71 మందిలో 66 శాతం మంది వయసు 51 సంవత్సరాల నుంచి 70 సంవత్సరాల మధ్య ఉంది. 51 ఏళ్ల నుంచి 60 ఏళ్ల మధ్య వయసున్న మంత్రులు 22 మంది ఉన్నారు. 24 శాతం మంది మంత్రులు లేదా 17 మంది వయసు 31 ఏళ్ల నుంచి 50 ఏళ్ల మధ్య ఉండగా, వారిలో ఇద్దరి వయసు 31,40 మధ్య ఉండడం విశేషం. కొత్త మంత్రుల్లో 28 మందిపై క్రిమినల్ కేసులు ఉండగా, వారిలో 19 మందిపై హత్యాయత్నం, మహిళలపై నేరాలు, విద్వేష ప్రసంగం వంటిఅభియోగాలతో తీవ్రమైన క్రిమినల్ కేసులు నమోదైనట్లు ఎడిఆర్ విశ్లేషణలో వెల్లడయింది. పోర్టులు, నౌకాయానం, జలరవాణా శాఖ సహాయమంత్రి శాంతను ఠాకుర్, విద్య, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖ సహాయమంత్రి సుఖాంత మజుందార్‌లు ఐపిసి 307 కింద హత్యాయత్నం అభియోగాలను ఎదుర్కొంటున్నారు. కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండిసంజయ్, పెట్రోలియం,

సహజవాయువు, పర్యాటక శాఖల సహాయమంత్రి సురేష్‌గోపి సహా అయిదుగురు మంత్రులపై మహిళలపై నేరాలకు సంబంధించిన కేసులు నమోదయ్యాయి. మంత్రిమండలి సభ్యుల్లో 11 మంది విద్యార్హత 12వ తరగి మాత్రమే. అదే సమయంలో 57 మంది మంత్రుల విద్యార్హత గ్రాడ్యుయేట్ లేదా అంతకంటే ఎక్కువగా ఉంది.



## అత్తయ్యను 95 సార్లు పొడిచి చంపిన కోడలికి మరణశిక్ష

**రేవా(మధ్యప్రదేశ్), జూన్ 12:** వరుసకు అత్తయ్యే మహిళను 95 సార్లు పొడిచి హత్యచేసిన 24 ఏళ్ల యువతికి రేవా కోర్టు మరణశిక్ష విదించింది. రేవా జిల్లాలోని నాల్గవ అదనపు సెషన్స్ జడ్జి పద్మాజాతవ్ ఈ తీర్పు వెలువరించారు. తన 50 ఏళ్ల అత్త సరోజ్ కోల్‌ను పొడిచి చంపిందని కోడలు కంచన్‌కోల్‌కు మరణశిక్ష విధించినట్లు అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ వికాస్ ద్వివేది తెలిపారు. మంగావా పోలీస్‌స్టేషన్‌పరిధిలోని అత్రేలా గ్రామంలో ఈసంఘటన జరిగింది. అక్కడే నివసిస్తున్న కంచన్ తన అత్తను ఒక కొడవలితో 95 సార్లు పొడిచిందని పోలీసులు కేసునమోదుచేసి కోర్టుకు హాజరుపరిచారు. 2022 జులై 12వ తేదీ ఈ సంఘటన జరిగింది. హత్యజరిగిన సమయంలో వృద్ధురాలు ఇంట్లో ఒక్కరే ఉన్నట్లు పోలీసులకు విచారణలో తెలిపింది. ఆమె కుమారుడు పోలీసులకు సమాచారం అందించి ఆసుపత్రికి తీసుకెళ్లాడు. అక్కడే డాక్టర్లు ఆమెను చనిపోయాకా తీసుకువచ్చారని డిక్లేర్‌చేసారని వికాస్ ద్వివేది తెలిపారు. బాధితురాలు సరోజ్‌కోల్ భర్త వాల్మీక్‌కోల్ కూడా ఈ కేసులో సహనిందితుడిగా ఉన్నట్లు ఎపిపి తెలిపారు. అత్తను హత్యచేసేందుకు మామ పురికొలిపాడని అయితే సాక్ష్యాధారాలు లభించకపోవడంతో ఆతడిపై అభియోగాలనుకొట్టివేసారని ఎపిపి తెలిపారు.

## నా భర్త సిఎం అని టివిలో వచ్చాకే తెలిసింది!

### ఒడిశా కొత్త సిఎం సతీమణి ప్రియాంక

**భువనేశ్వర్, జూన్ 12 :** ఒడిశాకు కొత్త ముఖ్యమంత్రి ఎన్నికైన మోహన్ చరణ మాఝి నేడు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. సీఎం పదవి దక్కడంపై ఆయన కుటుంబం అమితానందం వ్యక్తం చేస్తోంది. శాసనసభ్యులంతా ఆయన్న ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని బీజేపీ అగ్రనాయకత్వం ప్రకటించింది. మోహన్ చరణ మాఝి సీఎంగా ప్రమాణం చేయనున్నారు. మీడియాలో ఈ వార్త చూసిన ఆయన కుటుంబం సంభ్రమాశ్చర్యాలకు గురైంది. ఇలాంటి ఓ సందర్భం ఒకటి వస్తుందని అనుకోలేదంటూ మీడియా ఆనందం వ్యక్తం చేసింది. మోహన్ సతీమణి ప్రియాంక మాట్లాడుతూ.. 'నా భర్త సీఎం అవుతారని నెనెప్పుడు అనుకోలేదు. ఆయనకు మంత్రి పదవి దక్కుతుందని భావించా. ఇది మాకు చాలా గొప్పవిషయం' అని చెప్పారు. కొత్త మంత్రి ఎవరొస్తారా..? అని టీవీని చూస్తున్న తమకు ఈ విషయం తెలిసిందన్నారు. రాష్ట్ర ప్రజలు సంక్షేమ దిశగా ఆయన పాలన సాగిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. 'యువకుడిగా ఉన్నప్పుడే తోటివారికి సహాయం చేయడంలో ముందుండేవాడు. సర్పంచ్, ఎమ్మెల్యేగా పనిచేసిన నా కుమారుడు ఇప్పుడు ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగాడు' అని ఆయన తల్లి బాలే మాఝి పుత్రోత్సాహం పొందారు. మోహన్‌కు ఇద్దరు కుమారులు. తమ స్నేహితులు ట్రీట్ అడుగుతున్నారంటూ వారు



వెల్లడించారు. ఆయన స్వస్థలం రైకలాలో గ్రామస్థులు సంబరాలు చేసుకున్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన హేమానంద బిస్వాల్, గిరిధర్ గమాంగ్ మాత్రమే ఒడిశాకు గిరిజన ముఖ్యమంత్రులుగా పనిచేయగా, ఇప్పుడు మాఝి మూడో గిరిజన ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యత చేపట్టనున్నారు. ఆయన తండ్రి సెక్యూరిటీ గార్డుగా పనిచేసేవారు. 1997 నుంచి 2000 వరకు మాఝి సర్పంచ్‌గా పనిచేశాడు. దాంతోపాటు బీజేపీ గిరిజన మోర్చాకు ప్రధాన కార్యదర్శిగా ఉండేవారు. న్యాయశాస్త్ర పట్టభద్రుడైన మాఝి.. కెఝర్ అసెంబ్లీ నుంచి నాలుగుసార్లు 2000, 2009, 2019, మళ్లీ 2024లో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2019 నుంచి 2024 వరకూ శాసనసభలో బీజేపీ సభాపక్ష కార్యదర్శిగా, చీఫ్ విప్‌గా విధులు నిర్వహించారు.




## రూ.300 కోట్ల ఆస్తికోసం మామను హత్యచేయించిన కోడలు

**నాగ్‌పూర్, జూన్ 12:** మహారాష్ట్ర పోలీసులు కేసుల దర్యాప్తులో నంబర్‌వన్ టీమ్ అని దేశవ్యాప్తంగా పేరున్న సంగతి తెలిసిందే. 82 ఏళ్ల వృద్ధుడిని హిట్ అండ్ రన్ కేసును పరిశోధించిన నాగ్‌పూర్‌పోలీసులు ఇది ప్రమాదం కాదు కుట్రపూరిత హత్య అని నిగ్గుతేల్చారు. అందులోనూ ఈ కుట్రకు పాల్పడిందికూడా స్వయంగా ఆతని కోడలే కావడంతో మరింత ఆశ్చర్యం కలిగించింది. ఆ వృద్ధుడికి ఉన్న 300 కోట్ల ఆస్థిని కాజేసేందుకే కోడలు ఈకుట్రకు పాల్పడినట్లు పోలీసులు తేల్చారు. టౌన్‌ప్లానింగ్ విభాగంలో అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న అర్చనా మనీష్ పుట్టేవార్‌ను పోలీసులు గత వారంలో అరెస్టుచేసారు. పక్షంరోజులక్రితం ఆమె మామగారు పురుషోత్తం పుట్టేవార్‌పైనుంచి ఒక కారు దూసుకుపోవడంతో హత్యకు గురయ్యాడు. ఈకేసులో దర్యాప్తుచేసిన పోలీసులు కోడలే ప్రధాన నిందితురాలని తేల్చారు. అర్చన ఆమె మామను హత్యచేసేందుకు కోటి రూపాయలు ఖర్చుచేసి కొంతమందిని కిరాయికి తీసుకుందని, ఒకసారి వినియోగించిన కారును కొనుగోలుచేసేందుకు ఆమె ఈ నిందితులకు సొమ్ములు ఇచ్చింది. ఈకారుతోనే వారు ఆమె మామగారిని ఢీకొట్టి వెళ్లిపోయారు. నిజానికి హత్యజరిగినా చూసేవారికి కేవలం ప్రమాదంగా మాత్రమే కనిపించింది. 53 ఏళ్ల ఈ మహిళ తన భర్త డ్రైవర్ బాగ్డే, మరో ఇద్దరు నిందితులను కిరాయికి తీసుకుంది. మరో నిందితుడు నీరజ్ నింజే, సచిన్ ధార్మిక్‌లు కూడా ఈ హత్యలో పాలుపంచుకున్నాడు. పోలీసులు వారిపై హత్య అభియోగాలతో కేసులునమోదుచేసారు. మోటారు వాహణ చట్టంకిందకూడా మరో కేసు నమోదుచేసి రెండు కార్లు, బంగారు ఆభరణాలు, మొబైల్‌ఫోన్లను సీజ్‌చేసారు. హత్యకు ప్లాన్‌చేసిన రోజున పురుషోత్తం పుట్టేవార్ తన భార్య శకుంతలను కలిసేందుకు ఆసుపత్రికి వెళ్లారు. ఆమె శస్త్రచికిత్స నుంచి కోలుకుంటున్నది. తిరిగి వస్తూన్న సమయంలోనే హంతకులు అద్దెకు తీసుకున్న కారును ఆయనపైనుంచి పోనిచ్చారు. పుట్టేవార్ కుమారుడు అర్చన భర్త మనీష్ వైద్యుడుకావడంతో ఆసుపత్రిలోనే ఆపరేషన్ చేయించున్న భార్యను చూసి తిరిగి వస్తున్న క్రమంలో ఈ హత్యజరిగింది. అంతేకాకుండా టౌన్‌ప్లానింగ్ విభాగంలో పుట్టేవార్ పనులు కూడా చాలా అవకతవకలున్నట్లు తేలింది. ఆమెపై అనేక ఫిర్యాదులున్నాయి. ఇప్పటివరకూ ఆమెపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఆమెకు రాజకీయ పలుకుబడి కూడా ఎక్కువగా ఉండటమే ఇందుకు కారణం. అక్రమ లే అవుట్‌లకు అనుమివ్వడం, నిబంధనలను అతిక్రమించి ప్లాన్లు అప్రూవ్‌చేయడం వంటివి అనేకం ఆమె పరిధిలోజరిగాయని తేలింది. ఆమె స్వయంగా తన మామనే హత్యచేయించిన కేసులో ఇవుడు ఆమె విధినిర్వహణలోని అక్రమాలు అవినీతి, అవకతవకలపైనా మరింత లోతుగా దర్యాప్తుచేయాలని నాగ్‌పూర్ పోలీసులు నిర్ణయించారు.



## టికెట్‌లేని ప్రయాణికులతో వందేభారత్ రష్..

**లక్నో, జూన్ 12 :** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా రూపొందించిన వందేభారత్. టికెట్ లేని ప్రయాణికులతో కిక్కిరిసిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. దీనిపై రైల్వేశాఖ స్పందించింది. సాధారణ రైళ్లు సామాన్య ప్రయాణికులతో నిత్యం రద్దీగా ఉంటాయి. కొందరు టికెట్ కొనుగోలు చేయకుండా ప్రయాణిస్తూ టీసీకి దొరికిపోయిన సందర్భాలు చాలానే చూశాం. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన వందేభారత్ రైలులోనూ ఇదే పరిస్థితి నెలకొని ఉన్న వీడియో ఒకటి నెట్టింట వైరల్‌గా మారింది. అత్యాధునిక సౌకర్యాలతో రూపొందించిన ఈ రైలు.. టికెట్ కొనుగోలు చేయకుండా ప్రయాణిస్తున్న వారితో కిటకిటలాడింది. లక్నో నుంచి డెహ్రాడూన్ మధ్య ప్రయాణించిన వీడియోను షేర్‌చేసిన ఓ వ్యక్తి ప్రీమియం రైలులో ఈ పరిస్థితి తలెత్తడంపై ఆందోళన వ్యక్తం చేశారు. నెటిజన్లు స్పందిస్తూ.. దేశంలో మరికొన్ని రైళ్లను నిర్మించడం లేదా బోగీలను పెంచే ఏర్పాటు చేయాలని కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కోరారు. వైరల్‌గా మారిన ఈ వీడియోపై ఉత్తర రైల్వేశాఖ స్పందించింది. ఇది పాత వీడియో అని స్పష్టం చేసింది. 'కొందరు రైతులు బలవంతంగా రైలులోకి ఎక్కినప్పుడు జరిగిన సంఘటన ఇది. పాత వీడియోను ప్రస్తుతం షేర్ చేశారు. దయచేసి ఇలాంటివి ప్రచారం చేయకండి. ప్రయాణికులను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు మానుకోండి' అని ఎక్స్ వేదికగా పేర్కొంది.

## ఎన్‌కౌంటర్‌కు ముందు ఇంటింటికీ తిరిగి మంచినీళ్లడిగిన ఉగ్రవాదులు



### గ్రామస్తులు అనుమానంతో కాల్పులు చుట్టుముట్టిన భద్రతా బలగాలు

### ఇద్దరు ఉగ్రవాదులు హతం, సిఆర్‌పిఎఫ్ జవాను మృతి

**శ్రీనగర్, జూన్ 12:** జమ్ములోని కతువ జిల్లాలో కాల్పులు జరిపిన ఉగ్రవాదులు ఇద్దరిని భద్రతా దళాలు మట్టుపెట్టాయి. ఈ ఎదురుకాల్పుల్లో పారా మిలిటరీ సైనికుడు కూడా ఒకరు చనిపోయారు. జమ్ములో రాత్రిపూట జరిగిన రెండు ఎన్‌కౌంటర్లు తెల్లవారేవరకూ కొనసాగాయి. దోడా వద్ద జరిగిన కాల్పుల్లో ఐదుగురు సైనికులు, ఒక ప్రత్యేక పోలీస్ అధికారికి గాయాలయ్యాయి. ఉగ్రవాదులు ఆర్మీపోస్టుపై దాడులకు తెగబడటంతో ఎదురు కాల్పులు జరిపారు. అంతకుముందు రెండు రోజుల ముందే ఉగ్రవాదులు జమ్ములో ఒక యాత్రీకుల బస్సుపై దాడిచేసి తొమ్మిదిమందిని హత్యచేయడంతోపాటు 33 మందిని తీవ్ర గాయాలపాలుచేసిన సంగతి తెలిసిందే. జమ్ముజోన్ అదనపు డిజిపి కతువాలో ఉగ్రవాదుల ఏరివేతను పర్యవేక్షిస్తున్నారు. ఈ ఉదయం జరిగిన ఎన్‌కౌంటర్ల వివరాలను ఆయన మీడియాకు విడుదలచేసారు. దోడా సంఘటనలో ఉగ్రవాదులు పోలీసులు, రాష్ట్రీయ రైఫిల్స్ ఉన్న ఆర్మీబేస్ ఛత్తర్‌గాలా వద్ద గత రాత్రి ఈ ఎన్‌కౌంటర్ జరిగిందని అదనపు డిజి వివరించారు. చత్తర్‌గాలావద్దనే ఎగువ ప్రాంతంలో ఉగ్రవాదులు, ఆర్మీకి ఎన్‌కౌంటర్ తీవ్ర స్థాయిలో కొనసాగిందన్నారు. కతువా దాడిలో ఇద్దరు ఉగ్రవాదులు పాల్గొన్నారని, గత రాత్రి ఒకడు చనిపోయాడు. రెండో ఉగ్రవాది అమెరికా తయారీ ఎం4 కార్బైన్ అస్సాల్ట్ రైఫిల్‌తో ఉన్నట్లు గుర్తించిన దళాలు చుట్టుముట్టాయి. చివరకు బుధవారం ఉదయం ఆతడిని మట్టుపెట్టారు. ఉగ్రవాదులు ఇంటింటికి తిరిగి నీటిని అడిగారు. దీనితో గ్రామస్తులకు అనుమానాలు వచ్చాయి.

కొందరు గ్రామస్తులు ప్రశ్నించి నందుకు కాల్పులకు తెగబడినట్లు కూడా పోలీసులు తెలిపారు. ఒక పౌరుడు ఈ కాల్పుల్లో గాయపడ్డాడు. అనేకమందికి గాయాలు, ముగ్గురుచనిపోయారన్న వార్తలు వాస్తవం కాదన్నారు. సిఆర్‌పిఎఫ్ జవాను ఒకరు ఈకాల్పుల్లో చనిపోయాడు.

కతువా దాడి తాజా చొరబాట్లను స్పష్టంచేస్తోందని తెలిపారు. ఈ దాడులతోనే జమ్ముప్రాంతంలో ఉగ్రవాదులు చొరబాట్లకు భారీగా యత్నిస్తున్నట్లు భద్రతా దళాలు అనుమానిస్తున్నాయి.

## ఎన్సీపి అజిత్ వర్గం నుంచి భార్యకు రాజ్యసభ?




**ముంబయి, జూన్ 12:** మహారాష్ట్రలో సార్వత్రిక ఎన్నికలు ముగిసిన తర్వాత ఇపుడు రాజ్యసభ ఎన్నికలపై గురిపెట్టాయి రాజకీయ పార్టీలు. అజిత్‌పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ ఈసారి తన భార్య సునేత్రను కాని లేదా కుమారుడు పార్థ్ పవార్‌ను కాని రాజ్యసభ ఎన్నికల్లో పోటీచేయించాలని నిర్ణయించారు. రాజ్యసభకు ఉప ఎన్నికలు జరుగనున్నాయి. ఎన్సీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రఫుల్‌పటేల్ రాజీనామాచేసారు. ఫిబ్రవరిలో ఆయన ఎగువసభకు మళ్లీఎన్నికయ్యారు. అజిత్‌పవార్ మంత్రులు, ఎ మ్మెల్యేలకు సునేత్ర పవార్ నామినేషన్‌పై వివరించాలనిచూస్తున్నట్లు సమాచారం. ఆమె పేరునే ఖరారుచేసినట్లు తేలింది. ఎన్సీపీ ఎస్పి విభాగానికిచెక్‌పెట్టేందుకే ఇపుడు సునేత్ర పవార్‌ను రాజ్యసభకు పంపించాలని చూస్తున్నారు. ఆమెపై పోటీచేసిన సుప్రియా సూలే బారామతినుంచి ఎన్నికయానయరు. ఇపుడు రాజ్యసభకు సునేత్ర కానీ ఆమె కుమారుడు పార్థ్‌పవార్‌ను కాని పంపించాలని చూస్తున్నారు. ఇద్దరూ కూడా లోక్‌సభ ఎన్నికల్లో ఓటమి చవిచూసారు. బారామతినుంచి సునేత్రపోటీచేసి శరద్‌పవార్‌కుమార్తె సుప్రియా సూలే చేతిలో ఓటమి పాలయ్యారు. 2019లో పార్థ్ కూడా మావల్ లోక్‌స భ స్థానంనుంచి పోటీచేసి ఓటమి పాలయ్యారు. శివసేన అభ్యర్థి శ్రీరంగ్ బార్నే ఆయనపై గెలిచారు. ఇపుడు రాజ్యసభ సీటుపై కన్నేసిన అజిత్‌కుమారుడు ఎన్సీపీ వర్కింగ్‌ప్రెసిడెంట్‌ప్రఫుల్ పటేల్, రాష్ట్ర అధ్యక్షుడు సునీల్‌తత్కారేను కలిసి 45 నిమిషాలపాటు చర్చలుజరిపారు. నారిమన్ పాయింట్‌లోని పార్టీకార్యాలయంలోనే వీరు కలుసుకున్నారు.

గతంలో ఫిబ్రవరిలో కూడా ఒకసారి పార్థ్ రాజ్యసభపై దృష్టిపెట్టి కసరత్తులుచేసారు. అయితే పార్టీనాయకత్వం ఆయన్ను వ్యతిరేకించింది. గురువారమేరాజ్యసభ నామినేషన్లకు చివరిరోజు కావడంతో పవార్ కుటుంబ

## రామ మందిరంతో అయోధ్యలో ఓట్లు వస్తాయనుకున్నారు.. శరద్‌పవార్!



**ముంబయి,జూన్ 12 :** ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో ప్రజలు తమ ఓట్ల ద్వారా ప్రజాస్వామ్యానికి ఉన్న శక్తి చాటిచెప్పారని ఎన్సీపీ(ఎస్పీ) నాయకుడు శరద్‌పవార్ అన్నారు. లోక్‌సభ ఎన్నికల ద్వారా ప్రజలు రాజకీయాలును ఎలా సరిదిద్దగలరో చూపించారని ఎన్సీపీ (ఎస్పీ)నాయకుడు శరద్ పవార్ అన్నారు. బీజేపీ అభ్యర్థిని ఓడించడం ద్వారా అయోధ్య ప్రజలు మతపరమైన రాజకీయాలను ప్రోత్సహించమని చెప్పకనే చెప్పారన్నారు. ప్రజలు రాజకీయాలను, మత విశ్వాసాలను కలిపి చూడరని ముందే ఊహించారన్నారు. బారామతిలో జరిగిన ఓ సమావేశంలో పవార్ మాట్లాడుతూ ఐదేళ్ల క్రితం ఎన్నికల్లో 300 కంటే ఎక్కువ సీట్లు సాధించిన బీజేపీ ఈసారి 240 సీట్లుతో సరిపెట్టుకుందన్నారు. 'బీజేపీ రామమందిరాన్ని ఎన్నికల ఎజెండాగా ఉపయోగించుకుకోవాలని అనుకుంది. కానీ మన దేశప్రజలు చాలా తెలివైనవారు. ఆలయం పేరు చెప్పి ఓట్లు అడుగుతున్నారని గ్రహించారు. అందుకే కాషాయ పార్టీకి 60 సీట్లు తగ్గాయి. ఈ విషయంలో ఉత్తరప్రదేశ్ కీలక పాత్ర పోషించింది. ఇక్కడి ప్రజలు వారు అనుకున్న దానికంటే భిన్నమైన తీర్పు ఇచ్చారు. ఒక విధంగా చూస్తే బీజేపీ ఓటమిని ఎదుర్కోవాల్సి వచ్చింది' అని శరద్ పవార్ అన్నారు. భారతదేశంలో ప్రజాస్వామ్యం చెక్కుచెదరకుండా ఉందని దానిని అంతం చేయడం రాజకీయాల వల్ల సాధ్యం కాదని ఆయన వ్యాఖ్యానించారు. గత 10 ఏళ్లుగా అధికారంలో ఉన్నవారు వారికి నచ్చిన విధంగా మార్పులు చేశారని అందువల్లే ప్రజలు వారిని తిరిగి నేలమీదకు తెచ్చారని విమర్శించారు. ఇప్పుడు

మోడీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని సొంతంగా సాధించిన మెజారిటీతో కాదన్నారు. చంద్రబాబు నాయకుడు(టీడీపీ), నితీష్‌కుమార్(జేడీయు), సహాయం తీసుకుని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారన్నారు.

## అంత్యక్రియలు జరిగిన 13 రోజుల తర్వాత ఇంటికి తిరిగొచ్చిన వ్యక్తి!

**భోపాల్, జూన్12:** రోడ్డు ప్రమాదానికి గురైన వ్యక్తిని గుర్తించిన ఒక కుటుంబం మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించింది. అయితే పెద్ద కర్మ ముందు రోజు ఆ వ్యక్తి తన కుటుంబానికి ఫోన్ చేశాడు. ఆ తర్వాత ఇంటికి తిరిగి వచ్చాడు. అతడు బతికే ఉన్నాడని తెలుసుకున్న కుటుంబం షాక్ అయింది. మధ్యప్రదేశ్‌లోని షియోపూర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. లహచోరా గ్రామానికి చెందిన సురేంద్రశర్మ, రాజస్థాన్ రాజధాని జైపూర్‌లోని క్లాత్ ఫ్యాక్టరీలో పనిచేస్తున్నాడు. కాగా రాజస్థాన్‌లోని సవాయ్ మాధోపూర్ సమీపంలోని సుర్వాల్‌లో గత నెలలో రోడ్డు ప్రమాదం జరిగింది. తీవ్రంగా గాయపడిన వ్యక్తిని గుర్తించాలని కోరుతూ సామాజిక కార్యకర్త ఒక ఫొటోను సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. ఆ వ్యక్తిని సురేంద్రగా అతడి కుటుంబ సభ్యులు గుర్తించారు. జైపూర్‌లోని ఆసుపత్రికి వారు తరలిచగా చికిత్స పొందుతూ అతడు మరణించాడు. దీంతో రాజస్థాన్ పోలీసులు పోస్టుమార్టం తర్వాత ఆ వ్యక్తి మృతదేహాన్ని సురేంద్ర కుటుంబానికి అప్పగించారు. మే 28న అంత్యక్రియలు నిర్వహించారు. మరోవైపు 13వ రోజున సురేంద్రకు దశ దిన కర్మలు చేసేందుకు అతడి కుటుంబం సిద్ధమైంది. అయితే ముందు రోజు సురేంద్ర నుంచి ఫోన్ వచ్చింది. నమ్మని సోదరుడు వీడియో కాల్ చేయాలని చెప్పాడు. అతడు వీడియో కాల్ చేయగా సురేంద్ర బతికే ఉన్నాడని కుటుంబ సభ్యులు తెలుసుకుని షాక్ అయ్యారు. వెంటనే ఇంటికి తిరిగి రావాలన్నారు. అలాగే 13 రోజున నిర్వహించాల్సి న కర్మకాండలను వాయిదా వేశారు. కాగా ఇంటికి తిరిగి వచ్చిన సురేంద్ర తన ఫోన్ పాడైందని తెలిపాడు. అందుకే రెండు నెలలుగా కుటుంబానికి ఫోన్ చేయలేదని చెప్పాడు. అయితే అతడు బతికే ఉన్నాడని రాజస్థాన్ పోలీసులకు తెలిసింది. ఈ నేపథ్యంలో రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని తప్పుగా గుర్తించిమృతదేహానికి



అంత్యక్రియలు నిర్వహించిన సురేంద్ర కుటుంబంపై దర్యాప్తు చేస్తున్నారు.

## భద్రతా విధుల నుంచి తప్పకోనున్న 'బ్లాక్ క్యాట్'

**న్యూఢిల్లీ, జూన్ 12 :** దేశంలోని ప్రముఖ భద్రతా తీరుతెన్నులు కేంద్రంలో కొత్తగా కొలువుదీరిన మోడీ ప్రభుత్వం సమీక్షించనున్నట్లు అధికారిక వర్గాలు వెల్లడించారు. దేశంలోని ప్రముఖుల భద్రతా తీరుతెన్నులు కేంద్రంలో కొత్తగా కొలువుదీరిన మోడీ ప్రభుత్వం సమీక్షించనున్నట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. ఆ దిశగా అడుగులు పడినట్లు, కేంద్ర హోంమంత్రి శాఖ కసరత్తు చేపడుతోందని పేర్కొన్నాయి. వీఐపీలకు వ్యక్తిగత భద్రత విధుల్లో ఉన్న ఎన్‌ఎస్‌జీ కమెండోలతో పాటు ఐటీబీపీ సిబ్బందినీ ఉపసంహరించనున్నారు. 'జడ్' విభాగంలోని తొమ్మిది కేటగిరీల్లో ఉన్న వారి రక్షణ బాధ్యతలను సీఆర్పీఎఫ్‌కు, సీఐఎస్ఎఫ్‌లోని స్పెషల్ సెక్యూరిటీ గ్రూఫ్ (ఎస్‌ఎస్‌జీ)కు అప్పగించనున్నట్లు తెలుస్తోంది.



బుధవారం హైదరాబాద్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న జాజుల శ్రీనివాస్‌గౌడ్

# తక్షణమే బిసి కులగణన చేపట్టాలి

### రేపు అఖిల పక్ష బిసిల విస్తృత స్థాయి సమావేశం

### 3వ వారంలో బిసిల చైతన్య బస్‌యాత్ర

### బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్

**హైదరాబాద్ (సైఫాబాద్), జూన్ 12 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే బిసి కులగణన కమిషన్‌ను ఏర్పాటు చేసి రాష్ట్ర వ్యాప్తంగా బిసి కుల గణన చేపట్టాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. బిసి కులగణన చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 14వ తేదీన నగరంలో అఖిల పక్ష బిసి కుల సంఘాలతో విస్తృతస్థాయి సమావేశాన్ని నిర్వహిస్తామని, మూడవ వారంలో రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల్లో బస్‌యాత్ర చేపట్టి ప్రభుత్వంపై వత్తిడీ పెంచి న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని ఆయన హెచ్చరించారు. బుధవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిసి కుల సంఘాల జెఎసి ఛైర్మన్ కుందారం గణేషాచారితో కలిసి జాజుల మాట్లాుతూ రాష్ట్రంలో ఎన్నికల కోడ్ ముగిసినందున జివో నెంబరు 26 ప్రకారం కమిషన్ ఇంటింటికి వెళ్ళి సామాజిక ఆర్థిక సర్వేను నిర్వహించాలని కోరారు. కుల జనాభా ఆధారంగా బిసి రిజర్వేషన్‌లను స్థానిక సంస్థల్లో 42 శాతంకు పెంచాలని డిమాండ్ చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రిజర్వేషన్‌ల శాతాన్ని 42 శాతంకు పెంచుతామని హామీ ఇచ్చి అసెంబ్లీలో తీర్మానం చేసి, జివో నెంబరు 26ను విడుదల చేసిందని, 150 కోట్లు బడ్జెట్ విడుదల చేసిందని గుర్తు చేశారు. ఈ సమావేశంలో బిసి నాయకులు తాటికొండ విక్రమ్‌గౌడ్, కనకాల శ్యాం, ఎస్.దుర్గయ్యగౌడ్, మహేష్‌యాదవ్, వేములవాడ మదన్‌మోహన్ తదితరులు పాల్గొన్నారు.

### రాజన్న సిరిసిల్ల జిల్లాలో రోడ్డు ప్రమాదం

## కామారెడ్డి జిల్లాకు చెందిన ఇద్దరు మృత్యువాత

**సిరిసిల్ల బ్యూరో, జూన్ 12, ప్రభాతవార్త:** రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే మృత్యువాత పడ్డారు. బుదవారం జిల్లాలోని గంభీరావుపేట మండలం పెద్దమ్మ స్టేజీ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో కామారెడ్డి జిల్లా బిక్కునూర్ మండలం మల్లుపల్లెకు చెందిన షేక్ అబ్దుల్, సయ్యద్ చాంద్‌లు చనిపోయారు. పెద్దమ్మ స్టేజీ వద్ద డిసిఎం వ్యాన్ ద్విచక్రవాహనం ఢీకొన్న సంఘటనలో ఇద్దరు మృతి చెందారు. వ్యాన్ ఢీకొని ముందర బాగంలో ద్విచక్రవాహనంపై ప్రయాణిస్తున్న ఇద్దరు పడి చనిపోయారు. మల్లుపల్లె నుంచి ద్విచక్రవాహనంపై గల్ఫ్‌కు వెళ్లడం కోసం ఏజంట్ వద్దకు వేములవాడకు వెళుతుండగా కామారెడ్డి వైపు వెళుతున్న వ్యాన్ ఢీకొనడంతో రెండు ప్రాణాలు గాలిలో కలిసాయి. వెంటనే వ్యాన్ డ్రైవర్ ప్రమాద దృశ్యాలను చూసి అక్కడి నుంచి పారిపోయాడు. ఈ సంఘటనపై గంభీరావుపేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

### మేడ్చల్ జిల్లా మత్స్య సహకార సొసైటీ ఎన్నికల నోటిఫికేషన్

## నేడు నామినేషన్లు, 18న పోలింగ్

**ఘట్‌కేసర్, జూన్ 12, ప్రభాతవార్త:** మేడ్చల్ జిల్లా మత్స్య సహకార సొసైటీ ఎన్నికలకు నోటిఫికేషన్ వెలువడింది. జిల్లా పరిధిలో 74 మత్స్యకార సహకార సొసైటీలు ఉండగా జిల్లా సొసైటీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకునేందుకు నోటిఫికేషన్ జారీ చేశారు. గురువారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 వరకు నామినేషన్ల స్వీకరణ, 1:30 గంటల నుంచి 3 గంటల వరకు నామినేషన్ల పరిశీలన, 3:30 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణ ఉంటుందని ఎన్నికల ఆథారిటీ అధికారి తెలిపారు. ఈనెల 18న ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు పోలింగ్ జరుగుతుందని, వెంటనే ఓట్ల లెక్కింపు అనంతరం ఫలితాలు ప్రకటిస్తారని పేర్కొన్నారు. ఫలితాలు వెలువడిన మూడు రోజులకు ఆఫీస్ బేరర్స్ (సొసైటీ కార్యవర్గం) ఎన్నిక జరుగుతుందని తెలిపారు. జిల్లా సొసైటీ ఎన్నికలకు సంబంధించి ఘట్‌కేసర్ మండలం నుంచి ఐదుగురు ఓటు వేయడానికి అవకాశం ఉంది. ఆయా మత్స్య సహకార సొసైటీల అధ్యక్షులు జిల్లా ఎన్నికల్లో ఓటు వేయనున్నారు.

ఘట్‌కేసర్ మండలం వెంక టాపూర్ ఎఫ్‌సీఎస్ అధ్యక్షులు నిరుడి లింగం, ఘట్‌కేసర్ ఎఫ్‌సీఎస్ అధ్యక్షులు పెంటెం ఈశ్వర్, ఎదులాబాద్ ఎఫ్‌డబ్ల్యుసీఎస్ అధ్యక్షురాలు పి.రేణుక, కొండాపూర్ ఎఫ్‌సీఎస్ అధ్యక్షులు రాము, ఎన్ఎఫ్‌సీనగర్ ఎఫ్ఎంసీఎస్ అధ్యక్షులు మెడబోయిన వెంకటేశ్‌లకు జిల్లా సొసైటీ ఎన్నికల్లో ఓటు వేసే అవకాశం ఉంటుంది.

## గొర్రెల కొనుగోలు స్కామ్‌లో ముగిసిన నిందితుల కస్టడీ

### రూ.700కోట్ల స్కాంలో కీలక సమాచారం రాబట్టిన ఎసిబి

**హైదరాబాద్, జూన్ 12, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన గొర్రెల కొనుగోలు, పంపిణీ స్కాంకు సంబంధించి పశు సంవర్ధక శాఖ మాజీ సీఈఓ సభావత్ రామచందర్ నాయక్, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ మాజీ ఓఎస్‌డి కల్యాణ్ కుమార్‌ల మూడు రోజుల ఎసిబి కస్టడీ బుధవారంతో ముగిసింది. సోమవారం ఉదయం వీరిని ఎసిబి అధికారులు చంచల్‌గూడ జైలు నుంచి కస్టడీలోకి తీసుకోవడం తెలిసిందే. అప్పటి నుంచి వీరిద్దరు ఎసిబి అదుపులోనే వుండడం విదితమే. ఈ మూడు రోజులు వీరిద్దరిని ఎసిబి అధికారులు మొత్తం 18 గంటలకు పైగా విచారించారు. మొత్తం 700 కోట్ల రూపాయల ఈ స్కాంలో అప్పట్లో అంటే బిఆర్ఎస్ హయాంలో ఏం జరిగిందనే దానిపై ఎసిబి అధికారులు ఇద్దరు నిందితులను విచారించి కీలక సమాచారం రాబట్టారు. ఇందులో అప్పట్లో చక్రం తిప్పిన రాజకీయ నాయ కుల పేర్లు కూడా వున్నట్లు తెలిసింది. పక్కదారి పట్టిన 700 కోట్ల రూపాయలు ఎవరెవరి ఖాతాలో వెళ్లాయి....? ఎంత మేరకు వెళ్లాయి...? అనే వివరాలను ఇద్దరు నిందితులు ఎసిబి అధికారులకు వివరించినట్లు సమాచారం. దీనిపై ఎసిబి అధికారులు కోర్టుకు నివేదిక అందించనున్నారు. అనంతరం సర్కారుకు మరో నివేదిక ఇచ్చి తదుపరి చర్యలకు దిగే వీలుంది. ఈ కేసులో మొత్తం పది మంది నిందితులు వుండగా ఇప్పటి వరకు ఆరుగురిని అరెస్టు చేయగా మిగతా వారు పరారీలో వున్నారు. తాజాగా వెలుగుచూస్తున్న సమాచారం మేరకు నిందితుల సంఖ్య పెరిగే వీలుంది. కాగా రాంచందర్ నాయక్, కల్యాణ్ కుమార్‌ల కస్టడీ ముగియడంతో ఎసిబి అధికారు లు బుధవారం సాయంత్రం ఇద్దరికి వైద్య పరీక్షలు నిర్వహించి ఆ తరువాత చంచల్‌గూడ జైలుకు తరలించారు.

## శ్రీరంగనాయకస్వామి బ్రహ్మోత్సవాలకు రండి

### మంత్రి కొండా సురేఖకు ఆహ్వానం

**హైదరాబాద్,జూన్12,ప్రభాతవార్త:** నాగర్ కర్నూలు జిల్లా లోని అతి పురాతనమైన వైష్ణవాలయాల్లో ఒకటైన శ్రీరంగాపురం శ్రీరంగనాథస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలకు రావాలని రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు ఆహ్వానం అందింది. ఈమేరకు బుధవారం ఆలయ కమిటీ సభ్యులు జూబ్లీహిల్స్ లోని మంత్రి నివాసంలో ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ పురాతన ఆలయాల ప్రాశస్త్యాన్ని కాపాడుతామనీ, వాటి అభివృద్ధికి భక్తుల సదుపాయాల కల్పన కోసం ప్రభుత్వ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మురళీధరాచార్యులు, శ్రీధర్‌రెడ్డి, సునీల్ రెడ్డి, నరేందర్ రెడ్డి, మల్లికార్జున్, విశ్వేశ్వర్ తదితరులు ఉన్నారు.

## 14 నుంచి ఉద్యోగుల బదలీల దరఖాస్తులకు అవకాశం

### కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులైన భార్యాభర్తలకూ ఆప్షన్

### జీవో 317పై ఏర్పాటైన క్యాబినెట్ సబ్ కమిటీ నిర్ణయం



**హైదరాబాద్, జూన్ 12, ప్రభాతవార్త :** జీవో 317లో భాగంగా బదిలీలకు ఉద్యోగులు దరఖాస్తు చేసుకునేందుకు ఈనెల 14 నుంచి 30వ తేదీ వరకు అవకాశం ఇవ్వాలని క్యాబినెట్ సబ్ కమిటీ నిర్ణయించింది. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులైన భార్తాభర్తలకు కూడా బదిలీకి దరఖాస్తు చేసుకునేందుకు ఆప్షన్ ఇచ్చింది. ఈమేరకు బుధవారం తెలంగాణ సచివాలయంలో జీవో 317పై ఏర్పాటైన క్యాబినెట్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కమిటీ చైర్మన్, రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మా, సభ్యులు, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సమావేశం అనంతరం సమావేశంలో పలు కీలక నిర్ణయాలను క్యాబినెట్ సబ్ కమిటీ వెల్లడించింది. వెబ్ సైట్ ద్వారా దరఖాస్తులకు లోకల్ స్టేటస్ ఆప్షన్ ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. అలాగే, మల్టిపుల్ ఆప్షన్లకు దరఖాస్తులకు సైతం అవకాశం కల్పించడం జరిగిందని వెల్లడించారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న ఉద్యోగులకు రిసిప్ట్ ఇవ్వడం జరగుతుందనీ, ఇప్పటి వరకు 12 వేల 11 దరఖాస్తులను వెబ్‌సైట్ ద్వారా స్వీకరించడం జరిగిందనీ, ఈ దరఖాస్తులను వీ వెరిఫికేషన్‌కు అవకాశం కల్పించడం జరుగుతుందన్నారు. ఉద్యోగులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న తరువాత ఆ దరఖాస్తుల స్టేటస్‌ను వారి సెల్‌ఫోన్‌కు మెసేజ్ రూపంలో ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈసబ్ కమిటీ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు శివశంకర్, రఘునందన్‌రావు, జీఏడి అధికారులు పాల్గొన్నారు.

# సాగునీటి ప్రాజెక్టుల పనులు వేగవంతం చేయాలి

### ఖమ్మం జిల్లాను అభివృద్ధిలో అగ్రగామిగా ఉంచాలి

### సాగు నీటిపారుదల,విద్యాశాఖల ప్రగతి సమీక్ష సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

### సమీక్ష సమావేశానికి హాజరైన మంత్రులు తుమ్మల, పొంగులేటి






బుధవారం జిల్లా స్థాయి సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క, హాజరైన అధికారులు తదితరులు

**ఖమ్మంబ్యూరో, ప్రభాతవార్త:** సాగునీటి ప్రాజెక్టుల పనులు వేగవంతం చేయాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇందన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం ఖమ్మం కలెక్టరేట్‌లో సాగు నీటిపారుదల, విద్యా శాఖల ప్రగతిపై రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవిన్యూ,హౌజింగ్ సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం పార్లమెంట్ సభ్యుల రామసహాయం రఘురాంరెడ్డి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్‌లతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ ప్రపంచంతో పోటిపడే విధంగా ఖమ్మం జిల్లాను అద్భుతంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యానికి అనుగుణంగా జిల్లా యంత్రాంగం పనిచేయాలన్నారు. ఉద్యోగులు పారదర్శకంగా,జవాబుదారీగా వ్యవహరించాలన్నారు. వ్యవసాయ ఆధారితమైన ఖమ్మం జిల్లాలో వ్యవసాయాన్ని బలోపేతం చేసుకోవడం వల్ల ఆర్థిక వనరులు పెరుగుతాయన్నారు. వ్యవసాయానికి కావాల్సిన సాగునీరు అందించే ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. జిల్లాలో ఉన్న సాగునీటి ప్రాజెక్టుల ప్రగతి, వాటికి కావాల్సిన నిధులు, పూర్తయ్యే గడువును అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ఉన్న మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్ట్స్, ఎన్ఎస్పీ కెనాల్స్, సీతారామ ప్రాజెక్ట్ మధ్యతరహా,చిన్న తరహా పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయడానికి క్యాలెండరు తయారుచేసుకొని ఆ ప్రణాళిక ప్రకారంగా ముందుగా వెళ్లాలన్నారు. మొదటగా ఆరు నెలలో పూర్తయ్యే ప్రాజెక్టులు, ఏడాదిలోపు పూర్తయ్యే ప్రాజెక్టులు, రెండు సంవత్సరాల్లో పూర్తి చేసుకునే ప్రాజెక్టులకు సంబంధించి క్యాలెండర్ తయారు చేసుకుని నిర్ణిత గడువులోగా పూర్తయ్యేలా లక్ష్యం పెట్టుకొని పనిచేయాలన్నారు. ప్రభుత్వం విద్యపైన ప్రత్యేక దృష్టి పెట్టినటులన ఉపముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్ర బడ్జెట్లో ఎంత అవసరమైతే అంత నిధులు కేటాయించడానికి ప్రభుత్వం సిద్దంగా ఉందన్నారు.రాష్ట్ర చరిత్రలోనే ప్రభుత్వ పాఠశాలల పునఃప్రారంభమైన మొదటిరోజున విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ ఇచ్చింది ఈ ప్రభుత్వమేనని ఆయన అన్నారు. అన్ని రెసిడెన్షియల్ పాఠశాలలకు పక్కా భవనాలు నిర్మాణం చేయడానికి ఓటాన్ అకౌంట్ బడ్జెట్లో నిధులు కేటాయించామన్నారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సియల్ స్కూల్ దేశానికి ఒక మోడల్‌గా అద్భుతంగా నిర్మాణం చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఖమ్మం జిల్లాలో రెసిడెన్సియల్ స్కూల్ నిర్మాణం కొరకు రెవిన్యూ అధికారులు వెంటనే భూములను గుర్తించాలన్నారు. ఏడాదిలోగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణం పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన తెలిపారు. విదేశాల్లో చదువుతున్న విద్యార్థులకు ఎస్సీ,ఎస్టీ, బీసీ మైనార్టీ శాఖల ద్వారా అందిస్తున్న ఓవర్సిస్ స్కాలర్‌షిప్ సంఖ్యను మరో వందకు పెంచాలని నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు.

ఈ సమీక్షలో రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ సాగునీటి ప్రాజెక్టుల సమస్యలను అధిగమించాలన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టు సాగుకు వచ్చే ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అగ్రిమెంట్ ప్రకారం పనుల పూర్తికి అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు.

రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పాలేరుకు సంబంధించి 20కోట్ల ఖర్చుతో 18వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరందించవచ్చన్నారు. సీజన్‌లో ప్రస్తుతమున్న సాగునీటి ప్రాజెక్టుల మరమ్మత్తులు చిన్న చిన్న పనులు పూర్తిస్థాయిలో చేసి వాటి పూర్తి సామర్థ్యంతో చిట్ట చివరి ఆయకట్టుకు నీరందించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.

ఈ సమావేశంలో సత్తుపల్లి, వైరా ఎమ్మెల్యేలు మట్టా రాగమయి, రాందాస్ నాయక్, ఉపముఖ్యమంత్రి ఓఎస్డీ కృష్ణ భాస్కర్, ఖమ్మం నగర పాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్‌సురభి, అదనపు కలెక్టర్లు బి.సత్యప్రసాద్, డి.మధుసూదన్ నాయక్, ఇరిగేషన్ సిఇ విద్యాసాగర్, డిఇఓ సోమశేఖ రశర్మ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

### తెలంగాణలో పాఠశాలల ప్రారంభం నేపథ్యంలో..

# రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీయే అధికారుల తనిఖీలు

### ఫిట్‌నెస్ సర్టిఫికెట్ లేని బస్సులు, వ్యాన్లు సీజ్



**హైదరాబాద్, జూన్ 12, ప్రభాతవార్త :** తెలంగాణలో బడి గంట మోగింది. దాదాపు 45 రోజుల వేసవి సెలవుల అనంతరం రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలన్నీ తెరుచుకున్నాయి. విద్యా సంస్థల ప్రారంభం నేపథ్యంలో ఆర్టీయే అధికారులు అప్రమత్తమయ్యారు. విద్యార్థులు ప్రమాదాల బారిన పడకుండా స్కూల్, కళాశాలల బస్సుల ఫిట్‌నెస్‌పై దృష్టి సారించారు. ప్రతీ విద్యా సంస్థకు చెందిన వాహన సర్టిఫికెట్ ప్రతీ సంవత్సరం మే 15వ తేదీ నాటికి పూర్తవుతుంది. ఆ తరువాత వెంటనే స్కూల్, కళాశాలల యాజమాన్యాలు బస్సులకు మరమ్మత్తులు చేయించుకుని ఆర్టీఏ కార్యాలయంలో ఫిట్‌నెస్ సర్టిఫికెట్‌లు తీసుకోవాలి. ఈ సారి ఈ సర్టిఫికెట్ లేని విద్యా సంస్థల గుర్తింపు రద్దు చేస్తామని అధికారులు హెచ్చరించారు. ఈ నేపథ్యంలో బుధవారం ఉదయం నుంచి ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలకు చెందిన బస్సులపై దాడులు నిర్వహంచారు. ఫిట్‌గా లేని బస్సులు వ్యాన్‌లను సీజ్ చేశారు. ప్రతీ సంవత్సరం మాదిరిగానే ఈ సారి కూడా ఆర్టీయే అధికారులు ఆయా పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలకు స్పెషల్ డ్రైవ్ పేరిట చెక్‌లిస్ట్ పంపించారు. అయినప్పటికీ కొన్ని విద్యా సంస్థలు బస్సులు, వ్యాన్‌లను ఆర్టీఏ కార్యాలయాలకు ఫిట్‌నెస్ టెస్టుకు పంపలేదు. దీంతో అధికారులే రంగంలోకి దిగి దాడులు నిర్వహించారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో ఆర్టీయే అధికారులు లంగర్‌హౌస్, మెహిదీపట్నం, నాంపల్లి, సికింద్రాబాద్ ప్రాంతాల్లో స్కూల్, కాలేజీ బస్సులపై దాడులు నిర్వహించి వాటికి సంబంధించిన సర్టిఫికెట్లు సరిగా ఉన్నాయా లేదా అనే అంశాలను పరిశీలించారు. ఫిట్‌నెస్ సరిగా లేని వాటిని సీజ్ చేశారు. అలాగే, రంగారెడ్డి జిల్లాలో రవాణా శాఖ అధికారులు విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ఐదు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి జిల్లా వ్యాప్తంగా పాఠశాల, కళాశాలల బస్సులను పరిశీలించారు. ఫిట్‌నెస్ ధృవీకరణ పత్రం లేని, పన్నులు చెల్లించిన 46బస్సులపై కేసులు నమోదు చేశారు. 15సంవత్సరాలు దాటిన విద్యాసంస్థల బస్సులను ఎట్టి పరిస్థితుల్లోనూ రోడ్లపైకి తిప్పరాదని స్పష్టం చేశారు. అలాగే, అనుభవం ఉండి 60 సంవత్స రాలు మించని డ్రైవర్లను మాత్రమే నియమించుకోవాలనీ, ఈ తనిఖీలు మరికొన్ని రోజుల పాటు కొనసాగుతాయని తెలిపారు. ప్రతీ విద్యా సంస్థ బస్సు తప్పనిసరిగా సంబంధిత రవాణా శాఖ కార్యాలయంలో ఫిట్‌నెస్ సర్టిఫికెట్ తీసుకోవాలనీ, లేని పక్షంలో చర్యలు తప్పవని హెచ్చరించారు. కాగా, బుధవారం నుంచి స్కూల్స్, కళాశాలలు ప్రారంభమైన నేపథ్యంలో ఉమ్మడి వరంగల్, కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల వ్యాప్తంగా దాడులు నిర్వహించారు.

# పరస్పర అవగాహనతో ముందుకు సాగుతున్నాం



### మా మధ్య విభేదాలు లేవు

### మంత్రులు కొండా సురేఖ, సీతక్క



**హైదరాబాద్, జూన్ 12, ప్రభాతవార్త:** ఉమ్మడి వరంగల్ జిల్లా మంత్రులుగా తాము పరస్పర అవగాహనతో కలిసి పని చేస్తున్నామని మంత్రులు కొండా సురేఖ, సీతక్క తెలిపారు. తమ మధ్య విభేదాలు ఉన్నాయంటూ ఓ పత్రికలో వచ్చిన వార్తను తీవ్రంగా ఖండించారు. ఈమేరకు బుధవారం మీడియాకు సంయుక్తంగా విడుదల చేసిన ప్రకటనలో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రగతికి, రాష్ట్రాభివృద్ధికి కలసికట్టుగా పనిచేస్తున్నామని స్పష్టం చేశారు. మహిళా మంత్రుల మధ్య విభేదాలంటూ వచ్చిన అవాస్తవ వార్తా కథనాలు మహిళా గౌరవాన్ని కించపరిచే విధంగా ఉన్నాయనీ, ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభమైన మీడియా బాధ్యతాయుతంగా జవాబుదారీతనంతో వ్యవహరించాలని సూచించారు. కొన్ని వ్యతిరేక శక్తులు తమపై బురదజల్లే చర్యలకు పాల్పడుతూ పైశాచికానందం పొందుతున్నాయనీ, కాంగ్రెస్ పార్టీ ఇద్దరు మహిళలకు మంత్రి పదవులకు కట్టబెట్టి సాధికారతను చేతల్లో చూపుతున్న తీరును బీఆర్ఎస్ వంటి బూర్జువా పార్టీలు జీర్ణించుకోలేక తమ సొంత మీడియాలో వ్యతిరేక వార్తలను ప్రచురిస్తూ ప్రజలకు తప్పుడు సంకేతాలను పంపిస్తున్నాయని ఆరోపించారు.

సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో గిరిజన బిడ్డ అయిన సీతక్క, బీసీ బిడ్డ అయిన తాను ఎదుగుతున్న తీరును చూసి తట్టుకోలేని ప్యూడలిస్టులు అవాస్తవ కథనాలతో విషం చిమ్ముతున్నారని విమర్శిం చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఉమ్మడి వరంగల్ జిల్లా మంత్రులుగా జిల్లా ప్రగతికి, రాష్ట్ర ప్రగతికి తమ వంతు కృషి చేస్తూ కలసి సాగుతున్న తమపై అసత్య ఆరోపణలు చేయడం మహిళా శక్తిని కించపరచడమేనని ఈ సందర్భంగా మంత్రులు కొండా సురేఖ, సీతక్క స్పష్టం చేశారు.



బుధవారం మునేరువాగు రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న మంత్రి పొంగులేటి

## దశాబ్దాల సమస్యకు శాశ్వత పరిష్కారం

### రూ.690.52కోట్లతో ఆర్‌సిసి రిటైనింగ్ వాల్ నిర్మాణం

### మున్నేరువాగు రిటైనింగ్ వాల్ నిర్మాణ పనుల పురోగతిని తనిఖీ చేసిన మంత్రి పొంగులేటి

**ఖమ్మం, జూన్ 12, ప్రభాతవార్త:** దశాబ్దాల సమస్యకు శాశ్వత పరిష్కారం వరకుయుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం మంత్రి దానవాయిగూడెం వద్ద మున్నేరు వాగు రిటైనింగ్ వాల్ నిర్మాణ పనుల పురోగతిని తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్దాల నుండి ఖమ్మం, పాలేరు నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న మున్నేరు వాగు ముప్పు సమస్యకు త్వరలో శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. రూ.690.52 కోట్ల వ్యయ అంచనాలతో నదికి కుడివైపు 8.5 కి.మీ, ఎడమ వైపు 8.5 కి.మీ మేర మొత్తం 17 కి.మీ ఆర్‌సిసి రిటైనింగ్‌వాల్ నిర్మాణం చేపడు తున్నట్లు ఈ వాల్ ఎత్తు గరిష్టంగా 11 మీటర్లు, కనిష్టంగా 6 మీటర్లు వుండను న్నట్లు ఆయన అన్నారు. ప్రతిభావంతులైన వర్కర్లను నియమించి పనుల్లో లోపాలు తలెత్తకుండా పూర్తిచేయాలన్నారు. ఇప్పటికే నాలుగు నెలల సమయం వృదా అయినట్లు, ఫుల్ టైం నిర్మాణ పనులను చేపట్టి నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన తెలిపారు. రెవిన్యూ అధికారులు మున్నేరుకు ఇరువైపులా ఉన్న ప్రభుత్వ ప్రవేటు భూములను సర్వే చేపట్టి, ప్రైవేటు భూముల సేకరణకు చర్యలు తీసుకోవా లని, ప్రభుత్వ భూములను ఇరిగేషన్ అధికా రులకు అప్పగించాలని మంత్రి తెలిపారు. గోళ్లపాడు ఛానల్ ఇన్ లెట్ ఎక్కడ చేశారో చూసి అదే మాదిరిగా డ్రైన్ వాటర్ ఇన్ లైట్ చేయా లన్నారు. ప్రారంభ పాయింట్, ఎండింగ్ పాయిం ట్‌లను గుర్తించి సైడ్‌డ్రైన్‌ల నిర్మాణ పనులను చేపట్టాలని, తద్వారా మురికి నీరు మున్నేరులో చేరకుండా ఉంటుందని తెలిపారు. పది రోజుల్లో తిరిగి పనుల పరిశీలనకు రానున్నట్లు పనుల్లో పురుగోతి కనిపించాలని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర పాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, ఇరిగేషన్ సిఇ విద్యాసాగర్, ఖమ్మం ఆర్డీవో జి.గణేష్, ఇరిగేషన్ మున్సిపల్ ఇంజనీర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 21 నుంచి 27 వరకు గ్రూప్1 మెయిన్స్

### తెలంగాణ గ్రూప్1 మెయిన్స్ పరీక్ష షెడ్యూల్ విడుదల

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్12:** రాష్ట్రంలో 563 గ్రూప్1 పోస్టుల భర్తీకి ఇటీవల ప్రిలిమనరీ పరీక్ష నిర్వహించిన టిజిపిఎస్సీ బుధవారంనాడు మెయిన్స్ పరీక్ష షెడ్యూల్‌నున విడుదల చేసింది. అక్టోబర్ 21 నుంచి 27 వరకు గ్రూప్1 మెయిన్స్ పరీక్షలు నిర్వహించనున్నట్లు వెల్లడించింది. నిర్దేశిత రోజులలో మధ్యాహ్నం 2.30 గంటల నుంచి 5.30 గంటల వరకు పరీక్షలు ఉంటాయి. ఇంగ్లీష్,తెలుగు,ఉర్దూ భాషల్లో డ్రిస్క్రిప్టివ్ విధానంలో ఈ పరీక్ష ఉంటుందని,అభ్యర్థులు తాము ఎంపిక చేసుకున్న భాషలోనే పరీక్ష రాసే వీలు కల్పిస్తున్నట్లు తెలిసింది. పరీక్ష వివరాలతో టైం టేబుల్‌ను విడుదల చేసింది. జూన్ 9న రాష్ట్ర వ్యాప్తంగా 895 పరీక్ష కేంద్రాల్లో గ్రూప్1 ప్రిలిమ్స్ పరీక్ష ఓఎంఆర్ పద్దతిలో నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ పరీక్షకు 4.03 లక్షల మందికి పైగా దరఖాస్తు చేసుకోగా... 3.02 లక్షల మంది అభ్యర్థులు హాజరయ్యారు. త్వరలోనే ప్రిలిమ్స్ కీ,ఫలితాలు విడుదల చేయనున్నారు.

### పరీక్ష వివరాలతో టైం టేబుల్

| సబ్జెక్ట్ | సమయం | మార్కులు | తేదీ |
|---|---|---|---|
| జనరల్ ఇంగ్లీష్ | 3 గంటలు | 150 | 21-10-2024 |
| పేపర్1-జనరల్ ఎస్సే | 3 గంటలు | 150 | 22-10-2024 |
| పేపర్2-హిస్టరీ, కల్చర్, జీయోగ్రఫీ | 3 గంటలు | 150 | 23-10-2024 |
| పేపర్3-ఇండియన్ సొసైటీ, కానిస్టిట్యూషన్,గవర్నెన్స్ | 3 గంటలు | 150 | 24-10-2024 |
| పేపర్4ఎకానమీ,డవలప్‌మెంట్ | 3 గంటలు | 150 | 25-10-2024 |
| పేపర్5-సైన్స్ ,టెక్నాలజీ,డేటా ఇంటర్‌ప్రిటేషన్ | 3 గంటలు | 150 | 26-10-2024 |
| పేపర్6తెలంగాణ మూవ్‌మెంట్, స్టేట్ ఫార్మేషన్ | 3 గంటలు | 150 | 27-10-2024 |

## యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా తూర్పుజయారెడ్డి



**హైదరాబాద్,జూన్ 12 ప్రభాతవార్త:** యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా తూర్పు జయారెడ్డిని నియమించారు. ఈ మేరకు గురువారం జాతీయ అధ్యక్షులు బివి శ్రీనివాస్ ఉత్తర్వులు జారీ చేశారు. తూర్పు జయారెడ్డితో పాటు మహేందర్‌రెడ్డి, మహ్మద్ ఆదం, చరణ్‌కుమార్‌గౌడ్, శివాజీ వర్మ, మహేష్, రెవెళ్ల శ్రీకాంత్, వరుణ్‌గౌడ్, చరణ్‌సింగ్, మోహన్, సిద్దార్థ, డా.శ్రీనివాస్ రాథోడ్, ప్రభాకర్,కిరణ్ కుమార్,చందు యాదవ్, సురేష్, సజాద్ అలీ మహ్మద్, శంకర్, నరేష్, శ్రవణ్, నావాజ్, గౌస్ పాషా, కృష్ణ యాదవ్‌లు ఉన్నారు.

# ఇక టి 20 మ్యాచ్‌లకు సెలవ్

## సింగిల్స్ తీయాలన్నా కష్టంగా పిచ్

## నసావూ కౌంటీ క్రికెట్ స్టేడియం కూల్చివేత

## భారత్, అమెరికాదే ఇక్కడి చివరి మ్యాచ్



**ఢిల్లీ:** ఐసీసీ టీ 20 వరల్డ్ కప్ మ్యాచ్‌ల కోసం ప్రత్యేకంగా నిర్మించిన నసావూ కౌంటీ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం ఇక శెలవ్ చెప్పింది. ఈ టీ 20 ప్రపంచ కప్ ఈవెంట్ కోసం అంతర్జాయతీ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ)తాత్కాలికంగా నిర్మించింది. జూన్ 3 నుండి 12 వరకూ ఎనిమిది మ్యాచ్‌లు పూర్తయిన తదుపరి ఈ స్టేడియంను ఇక వినియోగించకూడదని ఐసీసీ నిర్ణయించింది. ఈ స్టేడియంలో పరుగుల వరద పారుతుందని భావిస్తే, టీ 20 ఫార్మాట్‌కు భిన్నంగా లో స్కోరింగ్ మ్యాచ్‌లు, బౌండరీల సంగతి సరేసరి, కనీసం సింగిల్స్ తీయాలన్నా జట్లుకు సాధ్యం కాని విధంగా స్వల్ప రన్స్‌తో ఈ స్టేడియంలోని పిచ్ ఉందనే విమర్శలను ఎదుర్కొంటోంది. టీ 20 వరల్డ్ కప్-2024 టోర్నీ లో భాగంగా మ్యాచ్‌లు నిర్వహించేందుకు ప్రత్యేకంగా నిర్మించిన అమెరికాలోని ఈ క్రికెట్ స్టేడియం ఇక కూలిపోనుంది. దాదాపు 250 కోట్ల రూపాయల వ్యయంతో 34 వేల మంది నప్రేక్షకులు ప్రత్యకంగా మ్యాచ్‌ను వీక్షించేలా సిటింగ్ సామర్థ్యం కలిగిన ఈ స్టేడియం కనుమరుగవుతోంది. ఈ స్టేడియంలో బుధవారం భారత్, అమెరికా మధ్య జరిగిపి మ్యాచ్ చిట్ట చివరిది కావడం విశేషం. కాగా టీ 20 వరల్డ్ కప్-2024 టోర్నీలో భాగంగా తొలి మ్యాచ్ శ్రీలంక, దక్షిణాఫ్రికా మధ్య నసావూ కౌంటీ స్టేడియంలో జరిగింది. ఈ మ్యాచ్‌లో లంక 19.1 ఓవర్లలో 77 పరుగులు చేయగా, దక్షిణాఫ్రికా 16.2 ఓవర్లలో 4 పరుగుల నష్టానికి 80 పరుగులు చేసి విజయం సాధించింది. తదుపరి వరుసగా జరిగిన మ్యాచ్‌ల పరుగులు చూస్తే ఐర్లాండ్, భారత్ మధ్య జరిగింది. ఇందులో ఐర్లాండ్ 16 ఓవర్లలో 96 పరుగులు చేయగా, 12.2 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 97 పరుగులు చేసి 8 వికెట్ల తేడాతో భారత్ గెలిచింది. అలాగే ఐర్లాండ్‌తో జరిగిన పోరులో 20 ఓవర్లకు 7 వికెట్ల నష్టానికి 125 పరుగులు చేయగా, కెనడా 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 137 పరుగులు చేసి 12 పరుగుల తేడాతో గెలుపొందింది. నెదర్లాండ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 103 పరుగులు చేస్తే, దక్షిణాఫ్రికా 106 పరుగులు సాధించి 4 వికెట్ల తేడాతో గెలిచింది. ఇక వరల్డ్ కప్ టోర్నీకే హై ఓల్టేజ్ మ్యాచ్‌గా గుర్తింపు తెచ్చుకున్న ఇండియా, పాకిస్థాన్ మధ్య జరిగిన మ్యాచ్‌లో కూడా స్వల్ప పరుగులే నమోదయ్యాయి. ఈ మ్యాచ్‌లో టీమిండియా 119 పరుగులకు ఆలౌట్ కాగా, పాకిస్థాన్ 113 పరుగుల వద్దే నిలిచి, 6 పరుగుల తేడాతో పరాజంపాలైంది. తర్వాత బంగ్లాదేశ్ 7 వికెట్ల నష్టానికి 109 పరుగులు చేయగా, ప్రత్యర్థి దక్షిణాఫ్రికా 6 వికెట్ల నష్టానికి 113 పరుగులు చేసి నాలుగు పరుగుల తేడాతో గెలుపొందింది. తదుపరి కెనడా 106 పరుగులకే పరిమితం కాగా, 17.3 ఓవర్లలో 107 పరుగులు చేసిన పాకిస్తాన్ 7 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఇక బుధవారం ఆఖరి సారిగా జరిగిన టీమిండియా, ఆతిధ్య అమెరికా జట్ల మధ్య మ్యాచ్ జరిగింది. గ్రూప్ ఎ లో ఉన్న ఈ జట్ల మధ్య జరిగిని మ్యాచ్ ఇక్కడి చివరి మ్యాచ్‌గా మిగిలిపోయింది.

# వరల్డ్ కప్ నుండి లంక ఔటేనా?



## నేపాల్, లంక మధ్య మ్యాచ్ రద్దు

## సూపర్-8కు సన్నగిల్లిన అవకాశాలు

**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) టీ 20 వరల్డ్ కప్-2024 టోర్నీ నుండి శ్రీలంక దాదాపు తప్పుకోవాల్సిన తప్పనిసరి పరిస్థితులు ఏర్పడ్డాయి. సూపర్-8కు అర్హత సాధించాలంటే తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో శ్రీలంక దురదృష్టం వెంటాడింది. గ్రూప్ డి లో భాగమైన నేపాల్, శ్రీలంక మధ్య లాడెర్‌హిల్ వేదికగా బుధవారం ఉదయం జరగాల్సిన మ్యాచ్ వర్షం కారణంగా రద్దయింది. ఎడ తెరిపి లేని వర్షం కారణంగా కనీసం టాస్ కూడా పడకుండానే మ్యాచ్‌ను రద్దు చేస్తున్నట్లు రిఫరీలు ప్రకటించారు. దీంతో నేపాల్, శ్రీలంక జట్ల ఖాతాలో ఒక్కో పాయింట్ చేరింది. అయితే ఈ మ్యాచ్ లంక జట్టు సూపర్-8 అవకాలు సంక్లిష్టంగా మారాయి. ఇక టీ 20 ప్రపంచ కప్ తొమ్మిదో ఎడిషన్‌లో ఇప్పటికే రెండు మ్యాచ్‌లు ఆడిన శ్రీలంక ఈ రెంటిలోనూ ఓటమి పాలైంది. ఇక ఇప్పుడు వర్షం కారణంగా ఒక పాయింట్ ఖాతాలో వేసుకోగలిగింది. కాగా హసరంగ బృందానికి గ్రూప్ దశలో ఇంకా ఒకే ఒక్క మ్యాచ్ మిగిలి ఉంది. తదుపరి నెదర్లాండ్స్‌తో జరిగే మ్యాచ్‌లో శ్రీలంక తప్పనిసరిగా గెలవాల్సి ఉంటుంది. అయినప్పటికీ సూపర్-8కి చేరాలంటే ఇరు జట్ల ఫలితాలపై శ్రీలంక ఆధారపడాల్సి ఉంటుంది. ఇప్పటిక రెండింట ఒక విజయం సాధించిన బంగ్లాదేశ్ తదుపరి నేపాల్, నెదర్లాండ్స్‌తో ఓడిపోవాలి. అంతేకాకుండా నేపాల్ తమకు మిగిలిన రెండు మ్యాచ్‌లలో దక్షిణాఫ్రికా, బంగ్లాదేశ్‌ను ఓడించాలి. అదే విధంగా నెదర్లాండ్స్ తదుపరి తమ రెండు మ్యాచ్‌లలో ఓడిపోవాలి. ?ఇవన్నీ జరిగితేనే అప్పుడు శ్రీలంక సూపర్-8కి చేరుకునేందుకు ఆశలు సజీవంగా ఉంటాయి. అలా కాకుండా నెదర్లాండ్స్ చేతిలో గనుక శ్రీలంక ఓడితే టీ 20 వరల్డ్ కప్ టోర్నీలో సూపర్-8 ఆశలన్నీ వదులుకుని ఇంటిదారి పట్టాల్సిందే. ఇక ఈ డి గ్రూప్‌లో ఉన్న దక్షిణాఫ్రికా ఇప్పటికే మూడు విజయాలతో సూపర్-8కు అర్హత సాధించింది.

# టి 20 వరల్డ్ కప్ సూపర్-8కు ఆసిస్

**ఢిల్లీ:** ఐసీసీ టీ 20 ప్రపంచ కప్, 9వ ఎడిషన్‌లో ఆస్ట్రేలియా సూపర్-8కు చేరుకుంది. వెస్టిండీస్‌లోని ఆంటీగ్వా వేదికగా బుధవారం జరిగిన మ్యాచ్‌లో ఆసిస్ నమీబియాను మట్టి కరిపించింది. తద్వారా గ్రూప్ బి లో టాపర్‌గా నిలిచిన ఆస్ట్రేలియా సూపర్-8కు అర్హత సాధించింది. టాస్ గెలిచిన ఆస్ట్రేలియా జట్టు తొలుత బౌలింగ్ ఎంచుకుంది. అయితే ఆస్ట్రేలియా జట్టు బౌలర్ల ధాటికి నమీబియా బ్యాటింగ్ ఆర్డర్ పేక మేడలా కుప్పకూలింది. ప్రధానంగా జోష్ హాజిల్ వుడ్ దెబ్బకు ఓపెనర్లు ఐకేల్ వాన్ లింగెన్ 10 పరుగులు, నికో డెవిన్ 2 పరుగులకే పెవిలియన్ చేరారు. ఇక వన్‌డౌన్ బ్యాటర్ జాన్ ఫ్రిలింక్ 1 పరుగు చేసి ప్యాట్ కమిన్స్ బౌలింగ్‌లో వెనుదిరిగాడు. ఈ క్రమంలో గెర్హార్డ్ ఎరాస్మన్ కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడి జట్టును ఆదుకునే ప్రయత్నం చేశాడు. 43 బంతుల్లో 36 పరుగులతో ఉన్న అతడిని మార్కస్ స్టొయినిస్ అవుట్ చేయడంతో నమీబియా బ్యాటింగ్ ఆర్డర్ పతనం తారాస్థాయికి చేరింది.

ఆ తర్వాతి స్థానాల్లో వచ్చిన ఆటగాళ్లు వరుసగా 3, 1, 1, 7, 0, 2 (నాటౌట్), 0 పరుగులు మాత్రమే చేశారు. ఆసిస్ స్పిన్నర్ ఆడం జంపా దెబ్బకు పెవిలియన్‌కు క్యూ కట్టేందుకు పోటీ పడ్డారు. ఈ క్రమంలో 17 ఓవర్లలో కేవలం 72 పరుగులకే నమీబియా ఆలౌట్ అయింది. స్వల్ప లక్ష్య ఛేదన క్రమంలో బాగంగా ఆస్ట్రేలియా ఒక వికెట్ మాత్రమే కోల్పోయి పని పూర్తి చేసింది. ఓపనర్ డేవిడ్ వర్నర్ 8 బంతుల్లోనే 20 పరుగులతో ఉమ్ము లేపాడు. మరో ఓపెనర్ ట్రావిస్ హెచ్ 17 బంతుల్లో 31 పరుగులు, కెప్టెన్ మిచెల్ మార్స్ 9 బంతుల్లో 18 పరుగులు చేసి జట్టును విజయతీరాలకు చేర్చారు. ఈ క్రమంలో 5, 4 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించిన ఆస్ట్రేలియా నమీబియాను 9 వికెట్ల తేడాతో చిత్తు చేసి తన నెట్ రన్ రేటును భారీగా పెంచుకుంది. కాగా వరల్డ్ కప్-2024 ఎడిషన్ గ్రూప్ డి లో ఉన్న దక్షిణాఫ్రికా తర్వాత సూపర్-8కు చేరిన రెండో జట్టుగా ఆస్ట్రేలియా నిలిచింది. ఈ టోర్నీలో గ్రూప్ బి లో ఉన్న కంగారూ జట్టు ఇప్పటికే రెండు విజయాలు నమోదు చేసింది. తొలి మ్యాచ్‌లో ఒమన్‌ను ఓడించిన మార్ష్ బృందం తదుపరి మ్యాచ్‌లో ఇంగ్లండ్‌ను 36 పరుగుల తేడాతో చిత్తు చేసింది.

# ఒలింపిక్స్‌కు తెలంగాణ అమ్మాయి ఇషా

## విశ్వ క్రీడల్లో 15 మంది

## భారత్ షూటర్ల ఎంపిక



**ఢిల్లీ:** పారిస్ ఒలింపిక్స్ క్రీడల్లో పాల్గొనే భారత రైఫిల్, పిస్టల్ షూటింగ్ జట్టును ప్రకటించింది. రైఫిల్, పిస్టల్ రెండు విభాగాల్లో కలిపి మొత్తం 15 మంది షూటర్లు విశ్వ క్రీడల్లో భారత్‌కు ప్రతినిధ్యం వహించనున్నారు. జట్టులో రైఫిల్ విభాగంలో 8 మంది షూటర్లు, పిస్టల్ విభాగంలో 7 గురు షూటర్లు ఉన్నారు. కోచ్‌లు, సహాయక సిబ్బందితో పాటు జట్టు సభ్యులందరూ ప్రస్తుతం ఫ్రాన్స్‌లోని వోల్మెరాంజ్ లెస్ మైన్‌లలో క్యాంపులో ఉన్నారు. ఈ మేరకు వీటికి సంబంధించి నేషనల్ రైఫిల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా వర్చు వల్‌గా జరిగిన సీనియర్ సెలక్షన్ కమిటీ సమావేశం తర్వాత పేర్లను ప్రకటించింది. వీరిలో రైఫిల్ విభాగంలో 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ పురుషుల్లో సందీప్ సింగ్, అర్జున్ బాబుటా, 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ మహిళల్లో ఎలావెనిల్ వలరివన్, రమిత, 50 మీటర్ల రైఫిల్ 3 స్థానాలు మహిళలల్లో సిఫ్ట్ కౌర్ సమ్రా, అంజుమ్ మౌద్గిల్, 50 మీటర్ల రైఫిల్ 3 పొజిషన్స్ పురుషుల్లో ఐశ్వరీ తోమర్, స్వప్నిల్ కుసాలే, పిస్టల్ విభాగంలో 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ పురుషుల్ల సరబ్జోత్‌సింగ్, అర్జున్ చీమా, 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ మహిళలల్లో మను భాకర్, రిథమ్‌సాంగ్వాన్, 25 మీటర్ల రైఫిల్ పురుషులోలన అనీష్ భన్వాల్ విజయ్‌వీర్ సిద్ధు, 25 మీటర్ల పిస్టల్ మహిళల్లో మను భాకర్, ఈషా సింగ్ ఉన్నారు. కాగా మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ మరియు మహిళల 25 మీటర్ల పిస్టల్‌లలో ఒకటి కంటే ఎక్కువ వ్యక్తిగత ఈవెంట్లలో పాల్గొనే ఎకైక మహిళ షూటర్ ఎస్ మను భాకర్ మాత్రమే కావడం విశేషం. అలాగే తెలంగాణ అమ్మాయి ఇషా సింగ్ మహిళల 25 మీటర్ల స్పోర్ట్స్ పిస్టల్ వ్యక్తిగత ఈవెంట్‌లో పోటీ పడనుంది. గత ఆసియా క్రీడల్లో, ప్రపంచ చాంపియన్‌షిప్‌లో 19 ఏళ్ల ఇషా సింగ్ 25 మీటర్ల స్పోర్ట్స్ పిస్టల్ టీమ్ ఈవెంట్‌లో స్వర్ణ పతకాలు గెలిచింది. ఇటీవల నిర్వహించిన ట్రయల్స్‌లో కనపరచిన ప్రదర్శన ఆధారంగా ఈ బృందాన్ని ఎంపిక చేశారు షూటింగ్ క్రీడాంశంలో అందుబాటులో ఉన్న 24 బెర్త్‌లకు గాను భారత్ షూటర్లు 21 బెర్త్‌లు గెలుచుకున్నారు. షాట్ గన్ విభాగంలో పాల్గొనే భారత్ జట్టును ఈ నెల 18న ఇటలీ ప్రపంచ కప్ ముగిసిన తదుపరి ప్రకటిస్తారు.

# ఏడు వికెట్ల తేడాతో అమెరికాపై భారత్ ఘనవిజయం



**న్యూయార్క్, జూన్ 12:** టి20 ప్రపంచకప్ టోర్నీలో అమెరికా, భారత్ జట్లమధ్య జరిగిన ప్రతిష్టాత్మక మ్యాచ్‌లో భారత్ ఎనిమిది వికెట్ల తేడాతో విజయం సాధించింది. తొలుత టాస్ గెలిచి భారత్ ఫీల్డింగ్ ఎంచుకోవడంతో అమెరికా ఎనిమిది వికెట్ల నష్టానికి 110 పరుగులుచేసింది. తదనంతరం బ్యాటింగ్‌చేసిన భారత్ జట్టు 18.2 ఓవర్లలో మూడు వికెట్ల నష్టానికి పది బంతులు మిగిలి ఉండగానే 111 పరుగులుచేసి విజయం సాధించింది. వరుసగా మూడో మ్యాచ్ గెలిచి సూపర్ 8కు భారత్‌చేరింది. మ్యాచ్‌లో ఆలీఖాన్ వేసిన 19వ ఓవర్‌లో మొదటి బంతికి సింగిల్‌తీసి సూర్యకుమార్ అర్థశతకం పూర్తిచేసుకోవడం విశేషం. చిట్టచివరి అంకానికి వచ్చేసరికి భారత్ విజయానికి ఇక నాలుగు పరుగులే అవసరం అయ్యాయి. 19 ఓవర్లకు స్కోరు మూడు వికెట్లనష్టానికి 107 పరుగులుచేసింది. 50 పరుగులుచేసి సూర్య, 29 పరుగులతో దూబే లైన్‌లో ఉన్నారు. షాడ్లీ వాన్‌వేసిన 17వ ఓవర్‌లో వరుసగా సిక్స్, ఫోర్ ఎస్కైవే బాదాడు. ఈ ఓవర్‌లోనే 15 పరుగులుసాధించాడు. భారత్ బ్యాటర్లకు అమెరికా పేసర్ సౌరభ్‌నేత్రవల్కర్ పవర్‌చూపించాడు. 110 పరుగుల స్వల్ప ఛేదనలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌రెండు వికెట్లు తీసి అమెరికాకు మంచి బ్రేక్ ఇచ్చాడుఇన్నింగ్స్‌తొలి ఓవర్‌లోనే విరాట్‌కోహ్లీని గోల్డెన్ డకౌట్‌గా పంపించాడు. తర్వాత రెండో ఓవర్‌లో కెప్టెన్‌రోహిత్‌శర్మను 3 పరుగులవద్దనే ఔట్‌చేసాడు. పదిపరుగులకే రెండు వికెట్లుపడిదశలో రిషబ్ పంతఖ్ 13, సూర్యకుమార్‌యాదవ్ 15 పరుగులతో భాగస్వామ్యం పెంచేయోచనలో ఉన్నారు. టీమిండియా పవర్‌ప్లేలో రెండు వికెట్లు కోల్పోయి 33 పరుగులుచేసింది. రోహిత్‌సేన విజయానికి లక్ష్యంసుదూరంలోనే ఉన్నా చివరి మూడు ఓవర్లలో భారత్ బ్యాటర్లు విజృంభించేసారు. వీరిద్దరే జట్టు విజయంలో కీలకపాత్రపోషించారు. భారత్‌జట్టుకు 111 పరుగులలక్ష్యసాధనలో సౌరభ్‌నేత్రావల్కర్ కోహ్లీ, రోహిత్‌లను పక్కనెడిడే ఆలీఖాన్ రిషబ్‌పంత్‌ను క్రీజును వీడేలాచేసాడు. అంతకుముందు అర్షదీప్‌సింగ్ నాలుగు వికెట్లు తీయడంతోఅమెరికాను ఎనిమిది వికెట్ల నష్టానికి 110 పరుగులకే కట్టడిచేసాడు. చివరివరకూ వచ్చేసరికి రెండు జట్లప్రేక్షకులు, అభిమానుల్లో ఉత్కంఠను పెంచారు. తొమ్మిది పరుగులు అవసరమైన బారత్‌చేతిలో 18 బంతులున్నాయి. ఆచితూచి వ్యవహరిస్తూ చిట్టచివరికి భారత్ విజయం సాధించింది. సూపర్8 బెర్త్ సాధించింది. తొలుత బ్యాటింగ్‌చేసిన అమెరికా జట్టులో నితీష్‌కుమార్ 27 పరుగులుచేసాడు. స్టీవెన్ టేలర్24, కోరె అండర్సన్ 14 పరుగులు, ఆరోన్‌జోన్స్‌లో 11, హర్మీత్‌సింగ్ పది, షాడ్లివాన్ 11 రుగులుచేసారు. భారత్ పేసర్ అర్ష్‌దీప్‌సింగ్ అదిరే ప్రదర్శనచేసాడు. నాలుగు ఓవర్లువేసి కేవలం 9 పరుగులుఇచ్చి నాలుగు వికెట్లుతీసాడు. హర్షదీప్‌తాను వేసిన ఇన్నింగ్స్ తొలి ఓవర్‌లోనే రెండు వికెట్లుతీసాడు. హార్థిక్‌పాండ్యా రెండు, అక్షర్‌పటేల్ ఒకటి వికెట్ తీసారు.

# కాంగ్రెస్ బిసిలకు ప్రాధాన్యత ఇస్తుంది

## కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు

**హైదరాబాద్,జూన్ 12 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకడు తన మంత్రి వర్గంలో ఎనిమిది మంది బిసిలకు పదవులు ఇవ్వడాన్ని స్వాగతిస్తున్నామని కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎంపి వి.హనుమంతరావు అన్నారు. బుధవారం గాంధీభవన్‌లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. చంద్రబాబు నాయుడు యూత్ కాంగ్రెస్ నుంచి అంచలంచెలుగా ఎదిగాడన్నారు. ఇప్పుడు నాలుగు సార్లు ముఖ్యమంత్రి కావడం గర్వంగా ఉందన్నారు. కాంగ్రెస్ సైతం బిసిలకు ప్రాధాన్యత ఇస్తుందన్నారు. కులగణన చేయడానికి ఎన్‌డిఏలో భాగస్వామ్యం ఉన్న నితీష్‌కుమార్, చంద్రబాబు నాయుడు చొరవ తీసుకోవాలన్నారు. రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ, బడుగు బలహీన వర్గాల కోసం కష్టపడుతున్నారన్నారు. ప్రియంకగాంధీ వయానాడ్‌లో పోటీ చేస్తే భారీ మెజార్టీతో గెలుస్తుందన్నారు.

# ఈ వానాకాలం నుండే రైతు భరోసా

## పడావు, వెంచర్లకు ఆర్థిక సాయం బంద్

**హైదరాబాద్, జూన్ 12, ప్రభాతవార్త:** ఈ వానాకాలం సీజను నుండి రైతు భరోసాను అమలు చేసేందుకు కసరత్తు జరుగుతోంది. ప్రధానంగా సాగులో లేని పడావు భూములు, గుట్టలు, ఇటుక బట్టీలు, రోడ్లు. నాన్ లే ఔట్ వెంచర్లు తదితర పంటలు పండించని భూములకు బంద్ చేయాలని ఇప్పటికే రాష్ట్ర సర్కార్ నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో వ్యవసాయ యోగ్యమైన భూములకే రైతు భరోసా ఇచ్చేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా పాస్ పుస్తకాలు కలిగిన గుట్టలు, ఫామ్ వెంచర్లు, పడావు భూములు, రహదారులు, కాల్వలు, ఫామ్ వెంచర్లతో పాటు, వ్యవసాయ భూముల్లో పౌల్ట్రీ, పశువుల పెంపకం, చేపల చెరువులు, ఇతర వ్యాపార, వాణిజ్య అవసరాలకు వినియోగిస్తున్న వాటిని గుర్తించే పనిలో నిమగ్నమయ్యారు. ఇప్పటికే రైతు బంధులో సీలింగ్ మొదలు పెట్టిన ప్రభుత్వం తాజా నిర్ణయంతో రైతు భరోసా పథకంలో రాష్ట్రంలో 7 శాతం రైతులకు ఈ పథకాన్ని కట్ చేసే అవకాశాలు ఉన్నాయని వ్యవసాయ శాఖ అధికారవర్గాలు వెల్లడించాయి. ఈ ఏడు శాతంలో పాడుబడ్డ, సాగు చేయని భూములు, ట్యాక్స్ పేయర్లు, పొలిటికల్ లీడర్లకు సంబంధించిన భూములు ఉన్నట్లు సమాచారం. వీరి భూములకు రైతు బంధు నిలిపివేసేందుకు ఇటీవల జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో సైతం ఆమోదం తెలిపింది. అయితే రైతు భరోసా అమలు చేసే సమయానికి ఈ సీలింగ్ మరింత ఉండే అవకాశాలు కూడా ఉన్నాయని అధికారులు చెబుతున్నారు.

# స్థానిక సంస్థల పనితీరు, ఆర్థిక పరిస్థితులపై సుదీర్ఘ సమీక్ష

## తెలంగాణ ఆర్థిక సంఘంతో కర్ణాటక ఆర్థిక సంఘం భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్12:** స్థానిక సంస్థల బలోపేతానికి పరస్పరం అవగాహన పెంపొందించుకునేందుకు తెలంగాణ-కర్ణాటక రాష్ట్రాలు దృష్టి సారించాయని తెలంగాణ రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య,కర్ణాటక రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ నారాయణస్వామి పేర్కొన్నారు. రాష్ట్రంలో స్థానిక సంస్థల పనితీరు పరిశీలనతో పాటు స్థానిక సంస్థల ఆర్థిక స్థితిగతులను పరిశీలించేందుకు కర్ణాటక ఆర్థిక సంఘం ప్రతినిధుల బృందం తెలంగాణ రాష్ట్రంలో పర్యటిస్తుంది. ఈ మేరకు ఎర్రమంజిల్‌లోని రాష్ట్ర ఆర్థిక సంఘం కార్యాలయంలో రెండు రాష్ట్రాలకు చెందిన ప్రతినిధుల బృందం సమావేశమైంది. ఈ సమావేశంలో తెలంగాణ తరఫున రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, సభ్యులు సంకేపల్లి సుదీర్‌రెడ్డి, మాలోతు నెహ్రూ నాయక్, ఎం,రమేశ్‌లతో పాటు,సభ్య కార్యదర్శి స్మితా సభర్వాల్ పాల్గొన్నారు. కర్ణాటక రాష్ట్ర నుంచి చైర్మన్ నారాయణస్వామితో పాటు సభ్యులు ఎం.డి.సమెల్ల,ఆర్‌ఎస్ పాండే తదితరులు పాల్గొన్నారు.కర్ణాటకలో స్థానిక సంస్థల పనితీరును వివరించడంతో పాటు ఆర్థిక పరిపుష్టికి ఆ రాష్ట్రంలో తీసుకున్న నిర్ణయాలు కర్ణాటక ఆర్థిక సంఘం చైర్మన్ వివరించారు. అదే విధంగా తెలంగాణలో స్థానిక సంస్థల పనితీరును తెలుసుకోవడంతో పాటు ఆర్థికంగా బలోపేతానికి తీసుకుంటున్న చర్యలను వివరించారు. ఇతర రాష్ట్రాల్లో కూడా పర్యటించి రెండు రాష్ట్రాల్లో స్థానిక సంస్థల పనితీరును మెరుగుపరిచేందుకు తీసుకోవాల్సిన చర్యలను రెండు రాష్ట్రాల ప్రతినిధుల బృందం పరస్పరం చర్చించుకుని ఒక అవగాహనకు వచ్చారు.

# 24న కొలువుదీరనున్న కొత్త లోక్‌సభ

**న్యూఢిల్లీ, జూన్12:** పార్లమెంట్‌లో సరికొత్తగా ఎన్నికైన 18వ లోక్‌సభ ఈ నెల 24న తొలిసారి కొలువుదీరనుంది. ఈ విషయాన్ని పార్లమెంట్ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ప్రకటించారు. ఈ సందర్భంగా నూతన సభ్యులతో ప్రమాణ స్వీకారోత్సవం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. జులై 3వ తేదీ వరకు జరగనున్న ఈ సమావేశాల్లో స్పీకర్ ఎన్నిక, రాష్ట్రపతి ప్రసంగం, ఇతర కీలక అంశాలపై చర్చలు జరుగుతాయన్నారు. రాజ్యసభ 264వ సెషన్ 27వ తేదీన ప్రారంభం కానున్నట్లు వివరించారు. జూన్ 27వ తేదీన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉభయసభలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ఈ సందర్భంగా వచ్చే అయిదేళ్లకు ప్రభుత్వ రోడ్ మ్యాప్‌ను ఆమె వెల్లడించనున్నారు. అనంతరం రాష్ట్రపతి గత ప్రభుత్వ విజయాలను కూడా తన ప్రసంగంలో ప్రస్తావించే అవకాశం ఉంది. మరోవైపు ప్రతిపక్షాలు కూడా తొలి పార్లమెంట్ సెషన్‌లో ప్రభుతాన్ని పలు అంశాల్లో నిలదీసేందుకు సిద్ధమవుతున్నాయి. 2024 ఎన్నికల్లో బిజెపి ఈసారి 240 సీట్లలో విజయం సాధించింది. దీంతో మిత్రపక్షాలపై జెడియు, టిడిపితో కలిసి ఎన్‌డిఏ సర్కార్‌ను ఏర్పాటు చేసింది. ఇటీవలే ప్రధానిగా నరేంద్రమోడీ, ఆయన మంత్రివర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు.

# ప్రత్యేక ఆకర్షణగా చిరంజీవి,రజనీకాంత్

**విజయవాడ,జూన్12,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో సీఎం చంద్రబాబు,మంత్రిగా పవన్ కల్యాణ్ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో అనేక ఉద్విగ్న భరిత ఘటనలు చోటు చేసుకున్నాయి.ఏపీ మెగా స్టార్,పద్మవిభూషణ్ చిరంజీవి,సూపర్ స్టార్ రజనీకాంత్‌లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.ఈ ఇద్దరు మహానటులు సతీసమేతంగా ఈ ఉత్సవానికి హాజరై అభిమానులను ఆనందపరిచారు.వీరితో ప్రధాన మంత్రి నరేంద్రమోడీ,సీఎం చంద్రబాబు.పవన్ కల్యాణ్‌లు ఆత్మీయతను పంచుకున్నారు.ఇదే వేదికపై మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన నారా లోకేష్ తన తండ్రికి పాదాభివందనం చేసారు.బాలకృష్ణ తన సోదరి పురందేశ్వరి తలపై చేయిపెట్టి ఆశీస్సులు అందించారు.మరో చెల్లులు భువనేశ్వరిని ఆయన దీవెనలు అందించారు.ఇద్దరు సోదరి మణుల నుదట ఆయన ముద్దుపెట్టుకున్నారు.ఈ సభలో మాజీ ఉపరాష్ట్రపతి ముత్తవరపు వెంకయ్యానాయుడు అందరిని ఆకట్టుకున్నారు.ఈ మీదకు వచ్చే సందర్భంలో తెలంగాణా మాజీ గవర్నర్ తమిళసై వేదికపై ఉన్న అమిత్‌షాను ఆప్యాయంగా పలుకరించారు.ఆయన ఆమెకు వేలు చూపుతూ ఎదో చెప్పడం పలువురిని ఆశ్చర్యచకితులను చేసింది.ఇక ఈ ఉత్సవానికి కుటుంబ సమేతంగా వచ్చిన మెగాస్టార్ చిరంజీవిని చంద్రబాబు ఎదురెళ్ళి ఆపాయ్యంగా గుండెలకు హత్తుకున్నారు.

# తెలంగాణ గ్రూప్1 ప్రిలిమ్స్ ప్రాథమిక కీ విడుదల

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్12:** ఇటీవల జరిగిన గ్రూప్1 ప్రిలిమ్స్ పరీక్ష ప్రాథమిక కీ విడుదలైంది. ఈ పరీక్ష కీతో పాటు మాస్టర్ ప్రశ్న పత్రాన్ని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది. జూన్ 13 నుంచి 17వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు ఈ లింక్‌ను ఆన్‌లైన్‌లో ఉంచనున్నట్లు టిజిపిఎస్సీ ఓ ప్రకటనలో తెలిపింది. లాగిన్ అయ్యాక కీ పట్ల ఏవైనా అభ్యంతరాలుంటే అక్కడే ఇచ్చిన టెక్స్‌ట్ బాక్స్‌లో ఇంగ్లీష్‌లో తెలపవచ్చని పేర్కొంది. కీ పట్ల అభ్యంతరాలకు సంబంధించిన ఆధారాలను అప్‌లోడ్ చేయవచ్చని కమిషన్ సూచించింది.

# తప్పుడు అఫిడవిట్ ఫైల్ చేస్తే కఠిన చర్యలు

## ఎవరి ఆదేశాల మేరకు ప్రాజెక్టు పనులు జరిగాయి?

## రికార్డు రూపంలో తెలిసాక వాళ్లను కూడా పిలుస్తా

## నిర్మాణ సంస్థల ఏజెన్సీలతో జస్టిస్ చంద్రఘోష్ సమావేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్12:** కాళేశ్వరం ప్రాజెక్టులోని బ్యారేజీల నిర్మాణంపై విచారణ ప్రక్రియ కొనసాగుతోంది. ప్రాజెక్టులో జరిగిన అవకతవకలపై జస్టిస్ చంద్రఘోష్ కమిటీ ఇప్పటికే ప్రాజెక్టును సందర్శించింది. ఇప్పుడు విచారణను వేగవంతం చేసింది. ఈ క్రమంలో బుధవారం కాళేశ్వరం కమిషన్ చైర్మన్ జస్టిస్ చంద్రఘోష్ మీడియాతో మాట్లాడుతూ విజిలెన్స్,కాగ్ రిపోర్టులు అందాయని తెలిపారు. తప్పుడు అఫిడవిట్ ఫైల్ చేస్తే కఠిన చర్యలు ఉంటాయని, ఎవరైనా తప్పుడు అఫిడవిట్ ఫైల్ చేస్తే మాకు తెలిసిపోతుందని ఆయన స్పష్టం చేశారు. ప్రాజెక్టు నిర్మాణ సంస్థల ఏజెన్సీలతో సమావేశం అయ్యాం, వాళ్లను అఫిడవిట్ ఫైల్ చేయాలని చెప్పానని పేర్కొన్నారు. గ్రౌండ్ రిపోర్ట్ తెలుసుకునేందుకే అఫిడవిట్ ఫైల్ చేయమని చెబుతున్నామని ఆయన తెలిపారు. టైం బౌండు గురించి ఏజెన్సీలు అందరూ చెబుతున్నారని, ప్రభుత్వం విధించిన సమయంలో ప్రాజెక్టు అందించామని పేర్కొంటున్నారని తెలిపారు. ఏజెన్సీలనిర్మాణం, డిజైన్, మెయింటేనెన్స్ గురించి పూర్తిగా ఇవ్వాలని వారిని ఆదేశించినట్లు ఆయన తెలిపారు. ఏది చెప్పినా, ఎవరూ కమిషన్‌కు చెప్పినా ప్రతిదీ రికార్డు రూపంలో ఉండాలని, ఈ నెలాఖరులోపు అఫిడవిట్ రూపంలో సమాధానం ఇవ్వాలని ఆదేశించామని చంద్రఘోష్ తెలిపారు. ఎవరి ఆదేశాల మేరకు పనులు జరిగాయి అనేది రికార్డు రూపంలో సమాధానం వచ్చాక వాళ్లను కూడా పిలుస్తామని,సరైన ఆధారాలకోసమే అఫిడవిట్ దాఖలు చేయమని చెబుతున్నామని ఆయన వివరించారు. ఇప్పటి వరకు వచ్చిన వాళ్లతో అఫిడవిట్ వచ్చాక ఇతర వ్యక్తులను కూడా పిలుస్తానని తెలిపారు.అయితే కొంతమంది అధికారులు స్టేట్‌లో లేరని, వాళ్లను కూడా విచారణ చేస్తామన్నారు.

# ఎన్టీఆర్‌ను హీరోగా పరిచయం చేయడం నా అదృష్టం - డైనమిక్ డైరెక్టర్ వైవిఎస్ చౌదరి

తెలుగు చిత్రసీమలో విశిష్టమైన నందమూరి వారసత్వాన్ని మరింత ముందుకు తీసుకువెళుతూ, లెజెండరీ శ్రీ ఎన్టీఆర్ ముని మనవడు, హరికృష్ణ మనవడు, దివంగత జానకిరామ్‌తనయుడు యంగ్ చాప్ నందమూరి తారక రామారావు ఫిలిమ్స్ లోకి గ్రాండ్ ఎంట్రీ ఇస్తున్నారు. డైనమిక్ డైరెక్టర్ వైవిఎస్ చౌదరి దర్శకత్వం వహిస్తున్న ఈ ఎక్సయిటింగ్ ప్రాజెక్ట్‌ని 'న్యూటాలెంట్ రోర్స్.' గీత నిర్మించనున్నారు. రమేష్ అత్తిలి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్. నందమూరి తారక రామారావు ఇంటెన్స్ ట్రైనింగ్ తీసుకొని, హీరోగా ఎదగడానికి కావాల్సిన స్కిల్స్ అన్నీ నేర్చుకున్నారు. తన అద్భుతమైన కెరీర్‌లో ఎందరో నటీనటులను పరిచయం చేసిన వైవిఎస్ చౌదరి తన కమ్‌బ్యాక్ మూవీతో నందమూరి తారక రామా రావును లాంచ్ చేసే బాధ్యతను తీసుకున్నారు. డైరెక్టర్ వైవిఎస్ చౌదరి నందమూరి హీరోలతో గొప్ప అను బంధం ఉంది. ఆయన హరికృష్ణ, బాలకృష్ణ సినిమాలు చేశారు. ఇప్పుడు నందమూరి తారక రామారావుని పరిచయం చేస్తున్నారు.

నందమూరి బాలకృష్ణ పుట్టిన రోజు సందర్భంగా ఈ చిత్రాన్ని అనౌన్స్ చేశారు. అనౌన్స్‌మెంట్‌లో ఈవెంట్‌లో డైనమిక్ డైరెక్టర్ వైవిఎస్ చౌదరి మాట్లాడుతూ, సభకు నమస్కారం. ఈ రోజు మీ అందరి ముందు నిల్చోగలిగానంటే అది నా దైవంగా భావించే నందమూరి తారక



రామారావు దివ్యమోహన రూపం చలువ. ఆయన దివ్యమోహన రూపం నన్ను సినిమాలవైపు నడిపించింది. పరిశ్రమలోకి వచ్చిన తర్వాత అసిస్టెంట్‌గా, అసోసియేట్‌గా, కో-డైరెక్టర్‌గా, నిర్మాతగా ఇలా అంచెలంచెలుగా ఎదుగుతూ ఎన్ని శాఖలు నిర్వహించినా కూడా నేను ఇప్పటికీ ఎన్టీఆర్ వీర అభిమానిని అని చెప్పుకోవడం నాకు ఆనందంగా వుంటుంది. నిర్మాత యలమంచిలి గీత మాట్లాడుతూ, మా స్నేహితులు, సన్నిహితులు అందరి అండదండలతో న్యూటాలెంట్ రోర్స్ ఫస్ట్‌ప్రొడక్షన్ స్టార్ చేయబోతున్నాం. మీ అందరి ఆశీస్సులు ఉంటాయని నమ్ముతున్నాం' అన్నారు. నందమూరి తారకరామారావు అద్భుతంగా ప్రజెంట్ చేసే విధంగా వైవిఎస్ చౌదరి కథ, స్క్రీన్‌ప్లే రాశారు. ఖచ్చితంగా, ఈ చిత్రం తెలుగు సినిమా ప్రేక్షకులకు గొప్ప సినిమాటిక్ అనుభూతిని అందిస్తుంది. సినిమా జానర్, హీరోయిన్, ఇతర కీలక అంశాలకు సంబంధించిన వివరాలు త్వరలో తెలియజేస్తారు.

# 'యేవమ్' డిఫరెంట్ థ్రిల్లర్ - దర్శకుడు సందీప్‌రాజ్

చాందిని చౌదరి, వశిష్టసింహా, భారత్‌రాజ్, ఆషురెడ్డి ముఖ్యతారలుగా రూపొందుతోన్న చిత్రం యేవమ్. ప్రకాష్ దంతులూరి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రానికి నవదీప్, పవన్ గోపరాజు నిర్మాతలు. ఈ నెల 14న చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈచిత్రం ప్రీరిలీజ్ వేడుక హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మాస్ కదాస్ విశ్వక్ సేన్, దర్శకుడు సందీప్‌రాజ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విశ్వక్‌సేన్ మాట్లాడుతూ హీరో నవదీప్ యాక్టింగ్ చేస్తే రొమాన్స్ ఎక్కువ, నిర్మాతగా చేస్తే వాయిలెన్స్ ఎక్కువ అని అర్థమైంది. ఈ సీస్పెస్ అనే సంస్థతో నిర్మాతగా టాలెంట్ యంగ్ పీపుల్‌కు నవదీప్ మంచి ప్లాట్‌ఫామ్ క్రియేట్ చేశారు. సాధారణంగా అందరూ సినిమాలు చేసిన తరువాత అందరూ ఆ సినిమాలోని చాలా తక్కువ మందితో టచ్‌లో వుంటారు. ఇక నేను నటించిన రెస్పెక్ట్ చేసే వాళ్లలో చాందిని చౌదరి ఒకరు. టెన్షన్‌పడే క్యాండేట్ చాందిని. ఈసినిమాతో చాందినికి ఆ భయం పోయింది అన్నారు. చాందినిచౌదరి మాట్లాడుతూ ఈ సంవత్సరం నా సినిమాలు వరుసగా వస్తాయని ఊహించలేదు. అన్ని సినిమాలు అనుకోకుండా ఒకేసారి విడుదల అవుతున్నాయి. నా ఇన్నేళ్ల కృషి ఇప్పుడు ఫలితం చూపిస్తుంది. నా లైఫ్‌లో మెమోరబుల్ సినిమాను ఇచ్చిన సందీప్‌రాజ్ నా కోయాక్టర్ విశ్వక్‌సేన్‌కు థ్యాంక్స్ అన్నారు. సందీప్‌రాజ్ మాట్లాడుతూ ఈసినిమా చూశాను. ఇప్పటి వరకు చాలా థ్రిల్లర్‌లు చూసి వుంటాం. అందులో ఇది చాలా డిఫరెంట్‌గా వుంటుంది. నాకు బాగా నచ్చింది అన్నారు. నవదీప్ మాట్లాడుతూ కంటెంట్ బేస్డ్ సినిమాలకు విశ్వక్‌సేన్ లాంటి హీరోలు ప్రమోషన్ విషయంలో సపోర్ట్ వుంటుంది. ఈ విషయంలో విశ్వక్ సూపర్‌స్టార్ లాంటివాడు. మంచి ఇంటెన్స్‌తో నిజాయితీగా చేసిన సినిమా ఇది. సినిమా మీద పిచ్చి తపన వున్న హీరోయిన్ చాందినిచౌదరి, ఎప్పుడూ సినిమాల గురించే ఆలోచిస్తుంది. రెగ్యులర్ సినిమాలు కాకుండా ఎప్పుడూ డిఫరెంట్ సినిమాలు, వైవిధ్యమైన పాత్రల కోసం తపన పడుతుంది. తప్పకుండా ఈ చిత్రం చాందిని కెరీర్ లో దిబెస్ట్‌గా వుండాలని కోరుకుంటున్నాను అన్నారు. దర్శకుడు ప్రకాష్ దంతులూరి మాట్లాడుతూ నా కథను, నాపాత్రను నమ్మి ఈసినిమా చేసింది చాందిని. నాకు ఈ సినిమా విషయంలో నవదీప్ సపోర్ట్ వుంది. ప్రతి విషయంలో ఆయన నాతో వున్నాడు. ఈ సినిమా చూసి సందీప్‌రాజ్ ఇచ్చిన ఫీడ్ బ్యాక్ మాలో ధైర్యాన్ని నింపింది. కీర్తన నేపథ్య సంగీతం ఈ చిత్రానికి ఎంతో ప్లస్ అవుతుంది. ఈ సినిమా నటీనటులు, సాంకేతిక నిపుణులు నేను ఊహించిన దానికంటే బెటర్ అవుట్‌పుట్ ఇచ్చారు అన్నారు.



# విజయ్ దేవరకొండ అమెరికా టూర్‌కు హ్యూజ్ రెస్పాన్స్

హీరో విజయ్ దేవరకొండ తన ఫ్యామిలీ మెంబర్స్‌తో కలిసి అమెరికా టూర్‌లో ఉన్నారు. ఈ పర్యటనకు విజయ్ ఫాదర్ గోవర్ధన్, మదర్ మాధవి, సోదరుడు ఆనంద్ దేవరకొండ కూడా వెళ్లారు. విజయ్ దేవరకొండ యూఎస్‌టూర్‌కు హ్యూజ్ రెస్పాన్స్ వస్తోంది. విజయ్ దేవరకొండ తన కుటుంబ సభ్యులతో కలిసి అమెరికాకు రావడం పట్ల అక్కడి తెలుగువారు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. విజయ్‌ను కలిసేందుకు, ఆయనతో కలిసి ఫొటోస్ తీసుకునేందుకు తెలుగువారు పోటీపడ్డారు. అమెరికాలో విజయ్ దేవరకొండ క్రేజ్‌కు ఈ టూర్ నిదర్శనంగా నిలుస్తోంది. అమెరికా తెలుగు అసోసియేషన్ (ఆటా) ఏర్పాటు చేసిన ఈవెంట్ గెస్ట్‌గా పాల్గొన్నారు. విజయ్ దేవరకొండ, శ్రీముఖి ఈ కార్యక్రమానికి హోస్ట్‌గా వ్యవహరించింది. ఈ తర్వాత వుమెన్ ఆర్గనైజేషన్ మీటింగ్‌కు కూడా విజయ్ దేవర కొండ అతిథిగా వెళ్లారు. ఆటా ఈవెంట్‌లో విజయ్ హీరోగా నటించిన సినిమాలతోపాటు ఆయన ప్రొడ్యూస్ చేసి మూవీస్ పోస్టర్స్ చేశారు. ఆటా కార్యక్రమంలో విజయ్ దేవరకొండ మాట్లాడుతూ, ఆటా ఈవెంట్‌కు గెస్ట్‌గా రావడం సంతోషంగాఉంది. ఇక్కడి మన తెలుగు వాళ్లను కలుసుకుని మాట్లాడటం హ్యాపీ ఫీల్ కలిగిస్తోంది. వాళ్లు నాపై చూపిస్తున్న లవ్ అండ్ అఫెక్షన్‌కు థ్యాంక్స్. మన తెలుగువారు చదువుల కోసం, ఉద్యోగాల కోసం యూఎస్ వచ్చారు. ప్రస్తుతం రెసిషన్ టైమ్ నడుస్తోంది. మీరంతా స్ట్రాంగ్‌గా ఉండండి. తమ పిల్లల కోసం అమెరికా వచ్చిన అత్తమ్మలు, మామయ్యలకు కూడా హాయ్ చెబుతున్నా అన్నారు.



# న్యూ ఏజ్ కమర్షియల్ మూవీ 'హరోం హర'

'హీరో' సుధీర్‌బాబు మోస్ట్ ఎవైటెడ్ మూవీ 'హరోం హర'. శ్రీ సుబ్రహ్మణేశ్వర సినిమాస్ బ్యానర్‌పై సుమంత్ జి.నాయుడు గ్రాండ్‌గా నిర్మించిన ఈ ఇంటెన్స్ యాక్షన్ థ్రిల్లర్స్‌కి సెహరి ఫేమ్ జ్ఞానసాగర్ ద్వారక దర్శకత్వం వహించారు. ఇప్పటికే విడుదలైన సాంగ్స్ చార్ట్ బస్టర్‌హిట్స్‌గా అలరిస్తున్నాయి టీజర్, ట్రైలర్ ట్రెమండస్ రెస్పాన్స్‌తో హ్యూజ్ హైప్ క్రియేట్ చేశాయి. జూన్ 14న హరోం హర గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో డైరెక్టర్ జ్ఞానసాగర్ ద్వారక విలేకరుల సమావేశంలో మూవీ విశేషాలని పంచుకున్నారు.



డైరెక్టర్ జ్ఞానసాగర్ ద్వారక

**హరోం హర సినిమా ఎలా మొదలైంది?**

సెహరి సినిమాని సుధీర్ వైఫ్ చూడటం, డైరెక్టర్‌ని కలమని సజెస్ట్ చేయడం, అదేటైంలో నేను హీరో మేనేజర్‌ని అప్రోచ్ అవ్వడం, స్టోరీ పిక్స్ చేయడం జరిగింది. ఫస్ట్ సిట్టింగ్‌లోనే సుధాకర్ ఒకే చేశారు. ఇందులో చాలా యాక్షన్ సీన్స్ వుంటాయి. అవి ఎలా వర్క్ అవుట్ చేయాలనే దానిపై మాట్లాడుకున్నాం. ప్రొడ్యూసర్ సమంత్ నాఫ్రెండ్. ఇదే సమయంలో తను ఫోన్‌చేసి ఏం చేస్తున్నావని అడిగారు. 'సుధీర్‌తో డిస్కర్షన్ జరుగుతుందని చెప్పాను.మనం చేద్దామని చెప్పారు. అలా సినిమా మొదలైంది.

**హరోం హర స్టోరీ ఎంటీ?**

ట్రైలర్ చెప్పాం. ఇదొక అండర్ డాగ్ స్టోరీ. కుప్పంలో ల్యాబ్ అసిస్టెంట్‌గా పనిచేసే సుబ్రహ్మణ్యం మామూలు కుర్రాడు. తను గన్‌మేకింగ్ ఇన్వాల్ అయి పవర్‌ఫుల్ సుబ్రహ్మణ్యంగా ఎలా ఎదిగాడనేది థ్రెడ్. దీంతో పాటు చాలా థ్రెడ్స్ వున్నాయి.

**ఈ కథకు రియల్‌లైఫ్ స్ఫూర్తి ఉందా?**

కొన్ని ఆర్టికల్స్ వున్నాయి. ఓ కామన్ మ్యాన్ గన్ తయారు చేశాడనే ఆర్టికల్ చదివాను. అయితే అది సినిమా కథకి సరిపోదు. దీనికోసం నా నేటివిటీ రూట్స్‌లో ఏం చేయాలో అవన్నీ చేశాను. మాది కుప్పం పక్కన ఓ చిన్న ఊరు. ఆ మట్టి వాసన కనిపించేలా కేర్ తీసుకున్నాం. కుప్పం తమిళనాడు, కర్ణాటక బోర్డర్స్‌లో వుంటుంది. అక్కడ మిక్స్ కల్చర్ వుంటుంది.

**హరోంహరకి పార్ట్ 2 ఉందా?**

ప్రత్యేకంగా పార్ట్ 2ని స్క్రీన్ మీద వేయడం నాకు ఇష్టం లేదు. సినిమా చూసిన తర్వాత ఆడియన్సె పార్ట్ 2 కావాలని అడుగుతారనే నమ్మకం వుంది.

**గన్స్‌మేకింగ్ కోసం ఎలాంటి రిసెర్చ్ చేశారు?**

దీనికోసం బుక్స్ చదవడం, డ్యాక్యుమెంటరీలు చూడడం జరిగింది. బుక్స్ నుంచి చాలా నాలెడ్జ్ గెయిన్ చేశాం.

**సెహరికి ముందు మీ ఎక్స్‌పీరియన్స్ ఏమిటి?**

నేను యాడ్ ఫిల్మ్‌మేకర్‌ని దాదాపు వందకు పైగా యాడ్ ఫిల్మ్ చేశాను.


**హరోం హర కలర్‌పేలెట్ చాలా ఎట్రాక్టివ్‌గా వుంది. దీని గురించి?**

ఇప్పటి వరకు సినిమాచూసిన అందరికీపిచ్చిపిచ్చిగా నచ్చింది.





# 26న 'రాయన్' థియేట్రికల్ రిలీజ్



నేషనల్ అవార్డ్ విన్నింగ్ సూపర్ స్టార్ ధనుష్ యాక్టర్‌గా తన 50వ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. సందీప్‌కిషన్ మరో లీడ్ రోల్‌లో నటిస్తున్న ఈ చిత్రం టైటిల్ 'రాయన్' కాళిదాస్ జయరామ్ మరో ప్రధాన పాత్ర పోషిస్తున్న ఈ చిత్రాన్ని సన్‌పిక్చర్స్ నిర్మిస్తోంది. ఇప్పటికే విడుదలైన ప్రమోషన్ కంటెంట్, సాంగ్స్‌కి ట్రెమండస్‌రెస్పాన్స్ వచ్చింది. తాజాగా మేకర్స్ రాయన్ రిలీజ్ డేట్‌ని అనౌన్స్ చేశారు. జూన్ 26న ఈ చిత్రం థియేటర్స్‌లో విడుదల కానుంది. ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్ ఎల్‌ఎల్‌పి తెలుగు వెర్షన్‌ను గ్రాండ్‌గా విడుదల చేయనుంది. అనౌన్స్‌మెంట్ పోస్టల్‌లో ధనుష్ ఇంటెన్స్ ఫవర్‌ఫుల్ లుక్‌అదిరిపోయింది. ఫస్ట్‌క్లాస్ ప్రొడక్షన్ స్టాండర్డ్స్‌తో హై టెక్నికల్ తెరకెక్కతున్న ఈ సినిమాలో ఎస్‌జె సూర్య, సెల్వరాఘవన్, అపర్ణ బాలమురళి, దుషావిజయన్ ఇతర ముఖ్యపాత్రలు పోషిస్తున్నారు. ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తుండగా, ఓం ప్రకాష్ కెమెరా హ్యాండిల్ చేస్తున్నారు. ప్రసన్న జికె ఎడిటర్‌గా, జాకీ ప్రొడక్షన్ డిజైనర్‌గా, పీటర్ హెయిన్ యాక్షన్ కొరియోగ్రాఫర్‌గా పని చేస్తున్నారు. తారాగణం: ధనుష్, సందీప్‌కిషన్, కాళిదాస్ జయరామ్, ఎస్‌జెసూర్య, సెల్వరాఘవన్, అపర్ణబాలమురళి, దుషారవిజయన్. సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: ధనుష్, నిర్మాత: సన్ పిక్చర్స్, తెలుగు రిలీజ్: ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్ ఎల్‌ఎల్‌పి, సంగీతం : ఏఆర్ రెహమాన్, డీవోపీ: ఓం ప్రకాష్, ఎడిటర్: ప్రసన్న జికె, ప్రొడక్షన్ డిజైనర్: జాకీ, యాక్షన్ కొరియోగ్రాఫర్: పీటర్ హెయిన్స్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: శ్రేయాస్ శ్రీనివాసన్, పీఆర్వో: వంశీ -శేఖర్.

# 'తుఫాన్ హెచ్చరిక' టైటిల్, ఫస్ట్ లుక్

శ్రీ పాద క్రియేషన్స్ బ్యానర్ రెండో చిత్రంగా సస్పెన్స్ క్రైమ్ థ్రిల్లర్ 'తుఫాన్ హెచ్చరిక' టైటిల్, ఫస్ట్ లుక్ నేడు విడుదల చేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ జగదీష్ కెకె మాట్లాడుతూ, సస్పెన్స్ క్రైమ్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న మా చిత్రం ఈ ఉపశీర్షిక మీదే రూపొందించబడింది. ఒక అందమైన హిల్ స్టేషన్‌లోమంచిగా నివసించే అబ్బాయి జీవితంలో ఒక తుఫాన్ లాంటి విధ్వంసం జరిగితే, ఆ పరిస్థితుల నుంచి తాను ఎలా పడ్డాడన్నదే మా చిత్రం యొక్క ముఖ్య ఉద్దేశం. ఈ థ్రిల్లింగ్ సినిమాటిక్ విజయన్‌కి ప్రాణం పోయడం అనేది మా ప్రతిభావంతులైన తారాగణం యొక్క లక్ష్యం. మా సాంకేతిక నిపుణుల మధ్య ఉన్న అపురూపమైన సమన్వయాన్ని నేను తప్పక హైలైట్ చేయాలి. ఆర్టిస్టులు కూడా ఎలాంటి అవాంతరాలు లేకుండా అతి తక్కువ ఉష్ణోగ్రతలలో, వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ప్రతీ సన్నివేశాన్ని భావోద్వేగాలతో సజావుగా ప్రదర్శించారు. లంబసింగి, చింతపల్లి లోని మంచుతో కూడుకున్న పచ్చని కొండలు, అద్భుతమైన ప్రకృతి దృశ్యాలు కథలో అంతర్భాగమైన ప్రకృతి సౌందర్యాన్ని చూపించడానికి కారణం అయ్యాయి. చిత్రీకరణను పునః ప్రారంభించడానికి, ఆ అందమైన సీజనల్ వేరియేషన్‌లను సరిగ్గా చిత్రీకరించడానికి మేము ఏడాది పొడవునా ఓపికగా వేచి ఉండాల్సివచ్చింది. దాని ఫలితాన్ని త్వరలో వెండితెరపై చూడబోతున్నారు. హిల్ స్టేషన్‌లో ఉండే ఆ ఫ్రెష్‌నెస్ స్పష్టంగా ఫీల్ అయ్యేలా చేసిన మా సినిమాటోగ్రాఫర్ ఆర్‌కెనాయుడు చాలా కష్టపడ్డారు. ఈ ప్రాజెక్ట్ పట్ల నా అభిరుచిని పంచుకుని చిత్రీకరణ ఎక్కడ కాంప్రమైజ్ కాకుండా సపోర్ట్ చేసిన మా నిర్మాతలు డా. శ్రీనివాస్ కిషన్, డా.రజనీకాంత్, సన్నీబన్సల్‌కి నా కృతజ్ఞతలు. అలాగే డైరెక్షన్ డిపార్ట్మెంట్, ఆర్ట్, మ్యూజిక్, మిగిలిన అన్ని క్రాఫ్ట్‌ల టెక్నీషియన్లు చాలా చక్కగా సహకరించారు. ఈ ఉత్కంఠభరితమైన చిత్రంలో లీనమైపోవాలని నేను మిమ్మల్ని ఆహ్వానిస్తున్నాను, ఈ చిత్రంలో ప్రతి మలుపు కచ్చితత్వంతో, రూపొందించబడింది. ఈ చిత్రం కేవలం కథ కాదు. ఒక అనుభవం, ఇది మిమ్మల్ని అలరిస్తుంది నేను నమ్ముతున్నాను. 48 గంటలలోపు టైటిల్ వెల్లడి చేయబడే ఉత్కంఠభరితమైన సమయం కోసం మీతో పాటు నేను కూడా వేచి చూస్తున్నాను. బ్యానర్ శ్రీపాద క్రియేషన్స్ లిమిటెడ్.



# 'సరిపోదా శనివారం' ఫస్ట్ సింగిల్ అదుర్స్

నేచురల్ స్టార్ నానీ తన అప్ కమింగ్ పాన్ ఇండియా ఫిల్మ్ 'సరిపోదా శనివారం'లో సూర్యపాత్రలో మునుపెన్నడూ చూడని ఇంటెన్స్ పవర్-ప్యాక్డ్ క్యారెక్టర్‌లో కనిపించనున్నారు. వివేక్ ఆత్రేయ దర్శకత్వం వహిస్తున్న ఈ అడ్రియనలిన్‌తో కూడిన యూనిక్ అడ్వంచర్‌ని భారీ కాన్వాస్‌పై హై బడ్జెట్‌తో డివివి ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై డివివి దానయ్య, కళ్యాణ్ దాసరి నిర్మిస్తున్నారు. ప్రస్తుతం సినిమా షూటింగ్ శరవేగంతో జరుగుతోంది. తాజాగా మూవీ టీం మ్యూజిక్ ప్రమోషన్స్‌ని కిక్ స్టార్ చేసింది. సరిపోదా శనివారం ఫస్ట్ సింగిల్ జూన్ 15 రిలీజ్ చేస్తున్నట్లు మేకర్స్ అనౌన్స్ చేశారు. జేక్స్ బిజోయ్ ఈ సినిమా కోసం అద్భుతమైన ఆల్బమ్ కంపోజ్ చేశారు. మేకర్స్ రిలీజ్ చేసిన అనౌన్స్‌మెంట్ వీడియోలో నాని స్లో మోషన్ నడుచుకుంటూ క్లాత్‌ని తొలగించాక టేప్‌రికార్డ్ రివిల్‌కావడం, పవర్ ఫ్యాక్ట్ మ్యూజిక్ వినిపించడం చాలా క్రియేటివ్, ఇంట్రస్టింగ్‌గా వుంది. ఈ చిత్రంలో ప్రియాంక మోహన్ హీరోయిన్‌గా నటిస్తుండగా, ఎస్జే సూర్య కీలకపాత్రలో కనిపించనున్నారు. మురళి జి.డివోపీగా పనిచేస్తున్నారు. కార్తీక శ్రీనివాస ఎడిటర్. ఈ చిత్రం ఆగస్టు 29, 2024న తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ బాషల్లో విడుదల కానుంది.



# 'సీతా కళ్యాణ వైభోగమే' ట్రైలర్ లాంచ్

సుమన్ తేజ్, గరిమచౌహాన్ హీరో హీరోయిన్లుగా డ్రీమ్ గేట్ ప్రొడక్షన్స్ పతాకంపై సతీష్ పరమవేద దర్శకత్వంలో రాచాల యుగంధర్ నిర్మించిన 'సీతా కళ్యాణ వైభోగమే' ఈ సినిమాను జూన్ 21న విడుదల చేయబోతున్నారు. ఈ క్రమంలో ఈ చిత్రానికి సంబంధించిన ట్రైలర్‌ను బలగం నిర్మాత హర్షిత్‌రెడ్డి విడుదల చేశారు. ఈ వెంట్‌లో.. హర్షిత్‌రెడ్డి మాట్లాడుతూ, ఓ మైఫ్రెండ్ ట్రైంలోనే సతీష్ పరిచయంఏర్పడింది. ఈ మూవీ ఐడియాను ఏడాదిరన్నర క్రితమే చెప్పాడు. సుమన్ అనే కొత్త కుర్రాడు, యంగ్ టాలెంట్‌తో చేస్తున్నానని అన్నాడు. సుమన్ ఫస్ట్ ఫిల్మ్, సతీష్ రెండో చిత్రానికి ఆల్‌ది బెస్ట్ నీరూస్ సంస్థకు ఆల్‌దిబెస్ట్. రాచాల యుగంధర్‌కు ఆల్‌ది బెస్ట్. జూన్ 21న ఈ చిత్రం రాబోతోంది అందరూ థియేటర్లో చూడండి' అని అన్నారు. బెక్కం వేణుగోపాల్ మాట్లాడుతూ, టైటిల్ చాలా బాగుంది. మన తెలుగు సంప్రదాయాన్ని చాటేలా ఉంది. యుగంధర్‌కి విజయం దక్కాలి. ఈ సినిమాను అందరూ చూసి ఆశీర్వదించండి అని అన్నారు. దర్శకుడు సతీష్ పరమవేద మాట్లాడుతూ, మా సినిమా పాటలు టీ - సీరిస్ ద్వారా రిలీజ్ అయ్యాయి. మా ట్రైలర్ అందరికీ నచ్చింది. హర్షిత్ రెడ్డి బలగం సినిమాతో బలం ఇచ్చారు. హర్షిత్‌రెడ్డి, కజిన్ సుమన్‌తేజ్ ఈ సినిమాతో పరిచయం కాబోతున్నారు. ఈ చిత్రం కోసం ప్రతి ఒక్కరూ కష్టపడ్డారు. హీరో సుమన్ తేజ్ మాట్లాడుతూ, మా ఈవెంట్‌కు వచ్చిన హర్షిత్ అన్నకి థ్యాంక్స్. ఈ చిత్రం 90ఎస్ కిడ్స్ అందరికీ నచ్చుతుంది. ఈ మూవీ ప్రయాణంలో మాకు అన్నిరకాల ఎమోషన్స్ ఎదురయ్యాయి. జూన్ 21న మా చిత్రం రాబోతోంది. మేం పడిన కష్టాన్ని చూసేందుకు థియేటర్‌కు రండి నీరూస్ సంస్థ ఇచ్చిన ప్రోత్సాహాన్ని మర్చిపోలేమనిఅన్నారు. నిర్మాత రాచాల యుగంధర్ మాట్లాడుతూ, మా ఈవెంట్‌కు వచ్చిన హర్షిత్‌కి బెక్కం వెణుగోపాల్‌కి థ్యాంక్స్. చిన్న చిత్రంగా మొదలై పెద్ద సినిమాగా మారింది. గాంగ్స్ ఆఫ్ గోదావరిలో గగన్ విహారి అద్భుతంగా నటించారు. ఈ సినిమా కోసం ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేశారు. సుమన్ తేజ్, గరిమలకు ఈ చిత్రంతో మంచి పేరు రాబోతోంది. పూర్ణాచారి పాటలు అద్భుతంగా రాశారు. జూన్21న మా సినిమా రాబోతోంది. ప్రేక్షకులు మా చిత్రాన్ని చూసి ఆదరించాలని కోరుకుంటున్నాను అని అన్నారు. గగన్ విహారి మాట్లాడుతూ, సతీష్ నాకు మంచి క్యారెక్టర్ ఇచ్చారు. మాలాంటి కొత్త వారిని నమ్మి సినిమా తీసిన యుగంధర్‌కి థ్యాంక్స్ అన్నారు. గరిమచౌహాన్ మాట్లాడుతూ, మాలాంటి కొత్తవాళ్లని నమ్మి యుగంధర్‌గారికి థ్యాంక్స్. సతీష్ ప్రతీ సీన్ ఎంతో వివరించారు. పరుషరామ్ గారు మా అందరినీ అద్భుతంగా చూపించారు అన్నారు.



# పడవల్లోనే వైద్య సేవలు



సేవ చేయాలన్న గుణం ఉండాలే కానీ దానికి వయసు అడ్డంకి కానే కాదు.. అన్నదానికి ప్రత్యక్ష నిదర్శనం సావిత్రి పాల్. 79 ఏళ్ల వయసులో భర్త సహకారంతో సదరన్ హెల్త్ ఇంప్రూవ్‌మెంట్ సమితి (ఎస్‌హెచ్ఐఎస్) ఫౌండేషన్ స్థాపించి, మొబైల్ బోట్స్‌లో సేవలను అందిస్తున్నారు.

అది 1978 సెప్టెంబరు 27.. పశ్చిమ బంగలోని హౌరా ప్రాంతం.. వేలమంది ఆకలితో మరణించారు. ఇళ్లు లేక నిరాశ్రయులయ్యారు. పశువుల చనిపోయి వాటి కళేబరాలు నీటిలో తేలుతున్నాయి కారణం.. అక్కడ ఎడతెరిపిలేకుండా కురిసిన వర్షాలే. ఇళ్లల్లో వరదనీరు చేరి ప్రజలు ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని పాఠశాలలూ, చెట్టెక్కి, తలదాచుకుంటున్నారు. ఆ హృదయ విదారక సంఘటనలు చూసి మహ్మద్ అబ్దుల్ ఒహాబ్, సావిత్రి పాల్ దంపతులు కదిలిపోయారు. ఎప్పుడేమి, జరుగుతుందో అనే భయం ఓ వైపు.. వరదల వల్ల వచ్చిన రోగాలు మరోవైపు.. ఈ పరిస్థితిలో ఏం చేయాలో తోచలేదు. అప్పుడే ఒక వ్యక్తి పడవలో బాధితులకు ఆహారాన్ని అందిస్తూ కనిపించాడు. అప్పుడు వారిలో మెదిలిన ఆలోచనే ఈ బోట్ క్లినిక్‌లు. పశ్చిబంగలోని సుందర్‌బన్స్ మడ అటవీ ప్రాంతంలో నివసించే ప్రజలకి వైద్యసేవలు అందించాలని నిర్ణయించురకున్నారు. నడకమార్గం కూడా లేని ప్రాంతాలను గుర్తించారు.



ప్రభుత్వం అందిస్తున్న మందులను ప్రజలకు అందించడం మొదలుపెట్టారు. ఈ ప్రాంతంలో దాదాపు 30 చిన్నచిన్న ద్వీపాలూన్నాయి. ఇక్కడ నివసించే మూడులక్షల మందికి, ముగ్గురు వైద్యులు మాత్రమే. సమయానికి సరైన వైద్యం, మందులు అందక ప్రజలు ప్రాణాలు కోల్పోతే ఏమీ చేయలేని దుస్థితి. పైగా 50 శాతం మంది క్షయ వ్యాధి బాధితులే. ప్రాథమిక వైద్యం అందక ఇన్ఫెక్షన్లుఎక్కువై రోగుల సంఖ్య పెరిగిపోయేది. ఇవన్నీ చూశాక.. ఇక్కడి పరిసరాలపై పుస్తకం రాయడానికి వచ్చిన ఫ్రెంచ్ రచయిత సాయంతో మొబైల్ బోట్లను కొనుగోలు చేసి, 1980లో 'ఎస్‌హెచ్ఐఎస్ ఫౌండేషన్' ఏర్పాటు చేశాం. ఇవి రోజుకి నాలుగు ప్రాంతాల చొప్పున విడతల వారీగా వారం రోజులూ వైద్య సేవలను అందిస్తాయి. ప్రతి బోట్‌లోనూ పడకలు, మందుల పంపిణీ గది. ఎక్స్ రే రూం, చిన్న పాథలాజికల్ యూనిట్, ఆక్సిజన్ సిలిండర్‌తో పాటు ఇతర వైద్య పరికరాలు ఉంటాయి. నిబంధనల ప్రకారం గర్భిణులకు ముందు ప్రాధాన్యం ఇస్తాం. ఇప్పటి వరకు ఎనిమిది లక్షలమంది సాయం పొందారు అంటూ చెప్పుకొచ్చారు సావిత్రి పాల్. అయితే ఇదంతా ఒక్కరోజులోనే సాధ్య పడలేదు. 42 ఏళ్లు పట్టింది. ఈ మడ అడవుల గుండా వెళ్లే మార్గాలు చాలా ప్రమాదకరంగా ఉంటాయి. గంటల తరబడి పడవాలి. కానీ ఎస్‌హెచ్ఐఎస్ ఫౌండేషన్ ద్వారా గుమ్మం వద్దకే వైద్యం అందిస్తున్నారు. వలంటీర్ల సాయంతో బోట్ క్లినిక్ ద్వారా నలభై వేల మందికి క్షయ వ్యాధిని నివారించగలిగారు. అలానే మహిళలకు స్వశక్తితో నిలబడేలా చేస్తున్నారు. ఇదంతా చూస్తుంటే సేవ చేయడానికి వయసుతో సంబంధం లేదనీ, మంచి మనసు ఉంటే చాలనీ మీకూ అనిపిస్తోంది కదూ!

# ఎఐ టార్గెట్ వాళ్లేనా ?

**ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్.. ప్రస్తుతం ఎవరినోట విన్నా ఇదేమాట. ఇది సామాన్యుల్ని ఎలా ప్రభావితం చేసింది. దానివల్ల ఎవరికి నష్టం జరుగుతుంది.**



వంటి వాటిని పరిశోధించి కోడ్ డిపెండెంట్ అనే పుస్తకం రాశారు మదుమితా ముర్గియా. తాజాగా ఇది నాన్ ఫిక్షన్ కేటగిరీలో విమెన్స్ ప్రైజ్‌కు షార్ట్‌లిస్ట్ అయింది. మనం ఎక్కడకు వెళ్తున్నాం, వస్తున్నాం.. లాంటి ఎన్నో విషయాలు మన స్నేహితులైనా కనిపెట్టలేరేమో కానీ ఎఐ కనిపెడుతుంది. అసలు ఇప్పుడది పెద్ద విషయం కూడా కాదు. ఎందుకంటే ఆ వివరాలన్నీ చెప్పే కంపెనీలు కూడా ఉన్నాయట. అదెలానో తెలుసుకోవాలనుకున్నారు జర్నలిస్ట్ మధుమితా. కొన్ని షాడో కంపెనీలు మన ఆన్‌లైన్ డేటాను కలెక్ట్ చేసి, ఆ ప్రొఫైల్‌నసైను అమ్ముకుంటాయని తెలుసుకుంది. దాన్ని పరీక్షించడం కోసం ఆమె ఒక యాడ్‌టెక్ స్టార్టప్‌ను సంప్రదించింది. ఆమె వెబ్‌బ్రౌజర్ నుంచి తన గురించి సేకరించిన సమాచారాన్ని డీరోడ్ చేయమని అడిగింది. తీరా వారు పంపిన సమాచారం చూసి ఆశ్చర్యపోయింది. అందులో ఆమె పనిచేసిన చోటు, నివసించిన ప్రాతం గత ఏడాది ఆమె తీసుకున్నా సెలవులు, డబ్బు ఎలా ఖర్చుచేసింది. తన అభిప్రాయాలు, రాజకీయ ఆసక్తులు, అలవాట్లు, వ్యక్తిత్వం.. ఇలా ఎంతో సమాచారం కనిపించింది. ఆ తర్వాత దీనిపై ఏళ్లపాటు పరిశోధించి.. తన పుస్తకం కోడ్ డిపెండెంట్ లివింగ్ ఇన్ ద షాడో ఆఫ్ ఎఐ ద్వారా అనేక విషయాలు వెల్లడించింది. ఎఐ వల్ల సాధారణ ప్రజల జీవితాలు ఎలా ప్రభావితమవుతున్నాయో ఈ పుస్తకంలో వివరించింది. కెన్యాలోని డేటా లేబర్ల (డేటా సెట్‌లను ట్యాగింగ్, లేబులింగ్ చేస్తూ ఏఐ సాఫ్ట్‌వేర్‌కు ఉపయోగపడేవాళ్లు) జీవితాలు దీనివల్ల ఎలా ప్రభావితమయ్యాయి? ఫేషియల్ రికగ్నిషన్ లేదా క్రిమినల్ జస్టిస్ ప్రిడిక్షన్ అల్గారిథమ్‌లో లోపాలు.. వంటివాటిపై పరిశోధించింది. ఇలాంటి వాటికి మహిళలు, నల్లజాతీయులు, వలసదారులు, మైనారిటీలు, పేదవాళ్లే ఎక్కువగా బాధితులయ్యారట. సాంకేతికంగా ఏఐ ఎలా లోపభూయిష్టంగా ఉంటుందనే దాని గురించీ చర్చించింది. ప్రస్తుతం ఫైనాన్షియల్ టైమ్స్ ఏఐ

# బద్ధకాన్ని తగ్గించే అశ్వ సంచలనాసనం


అశ్వం అంటే గుర్రం.. సంచలం అంటే కదలడం. ఈ ఆసనం వేయడం వల్ల తొడల నుంచి ఛాతీ భాగం వరకు శరీరం దృఢత్వాన్ని సంతరించుకుంటుంది. మెదడూ చురుగ్గా మారుతుంది. ఇందుకోసం..నిటారుగా నిలబడి శరీరాన్ని ముందుకు వంచాలి. రెండు చేతులను పాదాలకు ఇరువైపులా ఆనిస్తూ.. కుడికాలిని వీలైనంత వెనకకు చాపి, నేలపై ఆనించాలి. ఎడమమోకాలిని మాత్రం ఫొటోలో చూపిన విధంగా చేతులకు సమాంతరంగా ఉంచాలి. శరీర బరువు రెండు చేతులూ, కుడికాలిపై సమానంగా పడేలా



చూసుకోవాలి. చివరిగా తలను కొంతపైకి ఎత్తి వెనకకు వాల్చి నెమ్మదిగా శ్వాస తీసుకుంటూ, కంటిచూపును రెండు కనుబొమల మధ్య నిలిపి ఉంచాలి. ఈ భంగిమలో ఇరవై సెకన్లపాటు ఉండాలి. మకరాసనంలో కాసేపు విశ్రాంతి తీసుకుని, మరోవైపు ప్రయత్నించాలి. చివరిగా శవాసనంలో విశ్రాంతి తీసుకోవాలి. బద్ధకం, అలసట, నీరసం వంటివి దూరం అవుతాయి. సయాటికా, నెలసరి సమస్యలు, ఉన్నవారికి ఈ ఆసనం బాగా పనిచేస్తుంది. వాతపు నొప్పులను దూరం చేస్తుంది. మెకాళ్ల సర్జరీలూ, మెడకు గాయాలైనవారు, ప్రెగ్నెన్సీ సమయంలోనూ ఈ ఆసనానికి దూరంగా ఉండాలి. దీంతోపాటు యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండే ఆకుకూరలు, కాయగూరలను ఎక్కువ తీసుకోవాలి. చిలగడదుంప, డ్రైఫ్రూట్స్, నట్స్.. వంట వాటిలో ఇవి ఎక్కువ ఉంటాయి. చల్లటి ఆహారపదార్థాలకు దూరంగా ఉండాలి.










# నేటి నయా మీనాకారి నగలు






తరాలు మారినా కొన్ని మాత్రం బోర్ అనిపించవు. వాటిల్లో మీనాకారి నగలు ఒకటి. అందుకే పెళ్లయినా వేడుకలైనా చాలామంది మగువల మనసు వీటివైపే మళ్లుతుంది. సంప్రదాయ లుక్‌ని ఇస్తూనే భారీతనాన్నీ అందించడం మీనాకారి ప్రత్యేకత. అసలు దీని అర్థమేంటో తెలుసా? పర్షియన్ భాషలో 'మీనా' అంటే స్వర్గం అని అర్థమట. మొత్తంగా స్వర్గపు అందాల్ని పొదగడమనే భావం స్ఫురిస్తుంది. అక్కడి ఆ అందం మొగలుల కాలంలో దేశానికి పరిచయమైంది. శతాబ్దాల నాటిదైనా ఇప్పటికీ అలరిస్తూనే ఉంది. బంగారం, వెండి, కాపర్ లోహాలపై భిన్నరంగుల ఎనామిల్‌ను తీర్చిదిద్దడం మీనాకారి ప్రత్యేకత. పూలు, నెమళ్లు, క్లాసిక్ మోటిఫ్‌ల్లో ఇమిడి నగకే ప్రత్యేకత తెస్తుంది. ఇప్పుడు వివాహాల్లేవు. బంగారం, వెండి ధరలా.. ఆకాశాన్నంటుతున్నాయి. ఇలాంటప్పుడు వీటి ప్రస్తావన ఎందుకు అనిపిస్తోందా? దుస్తులేవైనా, సందర్భమేదైనా ఎన్నో కొన్ని నగలు మేనిపై మెరవాలినసందే కదా! పైగా ఇప్పుడంతా కాంటెంపరరీ ఫ్యాషన్ జ్యూయెలరీలదే హవా. తాజాగా మీనాకారి వాటిల్లోకీ అడుగు పెట్టింది. ఈ నగలన్నీ అవే. దిద్దులు జుంకాలు, చెయిన్లు, ఉంగరాలు, బ్రేస్‌లెట్లు, నెక్లెస్‌లు.. అంతెందుకు, రోజువారీ నల్లపూసల్లోనూ ఇలా ట్రెండీగా అమరిపోయింది. జిర్కాన్ వంటి సెమీ ప్రీషియస్ రాళ్లు నగలకు మరింత అందాన్ని తెచ్చిపెట్టాయి కదూ! నేటితరం అమ్మాయిల మనసునీ బడ్జెట్‌నీ దృష్టిలో పెట్టుకొని మరీ కాపర్, తేలికపాటి వెండి, రోజ్ గోల్డ్‌ల్లో తీసుకొస్తున్నారు. ఈ నయా అందాలు మీ మనసూ దోచినట్టున్నాయే! ఇంకేం ట్రెండీ నగలతో మేనిని మెరిపించేండి మరి.







## చెలి చిట్కా

వేపపూత బెల్లం కొంచెం ఉప్పు కారం వేసి కొద్దిగా నీరు కలిపినూరండి పచ్చడిలా ఆహారములో తింటే కడుపులో క్రిములో పోవడమేకాక జీర్ణశక్తిని కలిగించి ఆకలిని పుట్టిస్తుంది.

# కాలుష్యానికి చెక్‌పెట్టే బెల్లం !

శీతలంలో బెల్లానికి మించిన దివ్యౌషధం మరొకటి ఉండదేమో! వ్యాధినిరోధక శక్తి తక్కువగా ఉండే ఈ కాలంలో బెల్లం వ్యాధులు రాకుండా అడ్డుకుంటుంది. శ్వాసకోశ ఇబ్బందులు రాకుండా ఉండేందుకూ ఉపకరిస్తుంది.

★ బెల్లం శరీరంలోని వ్యర్థాలను బయటకు నెట్టేస్తుంది. కాలేయంపై భారం పడకుండా చేస్తుంది. అందుకే భోజనం తర్వాత ఒక చిన్నబెల్లం ముక్క తింటే మంచిదనేది.

★. జలుబు దగ్గువంటివి చికాకు పెట్టే రోజులివి. ఆ సమస్య నుంచి ఉపశమన పొందాలంటే టిలో



పంచదారకు బదులు బెల్లాన్ని వాడి చూడండి.

★.. బెల్లానికి రక్తాన్ని శుద్ధి చేసే గుణం ఉంది. రోజూ ఓ చిన్నముక్క తింటే రక్తంలోని దోషాలు తొలగిపోతాయి.బిపిని అదుపులో ఉంచుతుంది.

★.. దీనిలోని యాంటీఆక్సిడెంట్లు రక్తహీనతను తగ్గించి, ఇన్‌ఫెక్షన్లను దరిచేరకుండా చూస్తాయి. కీళ్లనొప్పులు రాకుండా ఉంటాయి.

★.. ఫ్యాక్టరీలు, కాలుషనయం ఎక్కువగా ఉండే చోట్ల పనిచేసేవాళ్లు బెల్లాన్ని తింటే ఊపిరితిత్తుల్లో ఉన్న వ్యర్థాలు బయటకు పోయి శరీరానికి మేలు జరుగుతుంది. ★.. నెలసరి రోజుల్లో తీవ్రమైన కడుపునొపినపతో బాధపడేవారు రోజూ బెల్లం తింటే నొప్పి నుంచి ఉపశమనం కలుగుతుంది.

# సాయిని దర్శించగా..

గణపతి **డోండ్ కదం కుటుంబంలో** సహా నాసిక్‌నుండి మన్మాడ్ పోతున్నాడు షిరిడీలో సాయిని దర్శించాలని. ఆ రైలు పెట్టెలో వీరు తప్ప మరెవ్వరూ లేరు. అడవి గుండా పోతోంది రైలు. భిల్లులు ఒకరి తరువాత ఒకరు పరుగెత్తిరైలు ఎక్కారు ప్రయాణికులను దోచుకోవటానికి వారు దొంగలని ఆ కుటుంబానికి తెలియదు. గణపతి భక్త మార్గ ప్రదీప్‌ను పెద్దగా చదువుతున్నాడు, భజనలు కూడా చేయసాగాడు, వచ్చిన వారు కూడా భజనలో పాలుపంచుకుంటారని. అయిదు నిమిషాలు గడిచాయి. ఆ భిల్లులు అందరూ ఒకరి తర్వాత ఒకరు ఎవరో తరుముతున్నట్లు రైలు దిగి పారిపోయారు. ఏమి జరిగిందో గణపతికి అర్థంకాక వెనుతిరిగి చూడగా ఒక ఫకీరు గంభీరంగా కూర్చుని ఉన్నాడు. ఎక్కేముందులేని ఫకీరు ఇప్పుడు ఎలా వచ్చినట్లు? అని ఆరశ్చర్యపోయాడు. మరలా చూడగా ఫకీరు అక్కడలేదు. ఇదంతా కల కాదు కదా? అని ఆశ్చర్యపోయాడు గణపతి. షిరిడీ చేరి సాయిని దర్శించగా సాయి క్షేమంగా ప్రయాణించారా? అని అడిగాడు. అప్పుడు అవగతమైంది గణపతికి సాయియే ఆ ఫకీరుని. ఇది సాయి మహా సమాధికి పూర్వం జరిగిన లీలఅహమ్మదాబాద్ నివాసి రతి చిమన్‌లాల్‌కు మే 22, 1948న జరిగిన సంఘటన. ఆయన ఇంకా మరి కొంతమంది స్నేహితులతో అహమ్మదాబాద్ పోవటానికి రైలు ఎక్కారు పేకాడుతూ మాట్లాడుకుంటున్నారు. రైలు నిజాం ప్రాంతం దాటింది. గుల్బర్గా చేరింది. రతిలాల్ మెదడులో ఆందోళన మొదలైంది. భారత దేశమంతా విభజన సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. ఆ ప్రదేశమంతా తీవ్రవాద కార్యకలాపాలకు కేంద్రం. తోటి వారితో ఏదో ప్రమాదం జరగబోతోందని చెప్పాడు. అందరూ నవ్వారు.కాని రతిలాల్ సాయి నామ సమస్మరణఫ ప్రారంభించాడు. అరగంట గడచింది. రైలు గాణుగాపూర్ చేరింది. సాయుధులైన గుంపు ప్రయాణికులను దోచుకోవటం ప్రారంభించింది. రతీలాల్ మాత్రం సాయి నామ స్మరణ ఆపకుండా చేయసాగాడు. ఎక్కడి నుండో ఒక పఠాన్ వచ్చి రతిలాల్ పెట్టె ముందు నిలబడ్డాడు. దోపిడీ దారులెవరు అతనితో తలపడ లేదు. రైలు కదలి షోలాపూర్ చేరింది. రతీలాల్ ఉన్న కంపార్టుమెంటు తప్ప మిగిలిన కంపార్టుమెంట్లలోని వారు ఫిర్యాదు చేశారు దోపిడీ గురించి. ఇక ఆ పఠాన్ ఎవరు? ఇంకెవరు సాయియే! అనే మాట కేవలం రతిలాల్‌దే కాదు, వారందరిది కూడా! సాయి ప్రయాణములలో కూడా మనను కాపాడు గాక !





ఆధ్యాత్మికం

- యం.పి.సాయినాథ్

# డాక్టరు మాట వినండి !



**ఎన్.బి.సుధాకర్‌రెడ్డి**
**సైకాలజిస్టు**

ప్రశ్న: నా వయసు 53 ఏళ్ళు. గృహిణిగా బాధ్యతలు నిర్వహిస్తున్నాను. మావారు ప్రభుత్వ ఉద్యోగి. మా ఇద్దరు అబ్బాయిలు బిటెక్ పూర్తి చేసి ఉద్యోగాలు చేస్తున్నారు. నాకు భర్త, పిల్లలతో ఎలాంటి సమస్యలు లేవు. చాల ఆరోగ్యంగా ఉంటాను. అయితే ఏడాది నుంచి నా కుడి చెవిలో గుస్ అన్నా శబ్దం వినిపిస్తోంది. దీని వల్ల పనిపట్ల ఏకాగ్రత దెబ్బతింటున్నది. అలాగే కొంత వినికిడి శక్తి కూడ తగ్గింది. ఉప్పుడప్పుడు నిలబడితే కళ్ళు తిఉరిగినట్టు ఉంటుంది. అలాంటి సమయంలో పడుకోవాలి అనిపిస్తుంది. నీరసంగా ఉంటోంది. కొనినన సందర్భాలలో రక్తపోటు కూడ తకునకవగా ఉంటుంది. అలాంటి సమయంలో పడుకోవాలి అనిపిస్తుంది. నీరసంగా ఉంటోంది.కొనినన సందర్భాలలో రక్తపోటుకూడ తక్కువగా ఉంటుంది. రక్తపోటు పెంచడానికి కూరలు, పెరుగులో కొద్ది ఎక్కువగా ఉప్పు కలుపు కుంటుంటాను. అలా ఉప్పు ఎక్కువ అయినపుడు రక్తపోటు సమస్య తగ్గినప్పటికి చెవిలో హోరు పెరుగుతున్నది. ఇటీవల డాక్టర్‌ను సంప్రదిస్తే నాకు మెనియర్స్ వ్యాధి ఉండవచ్చుని, ఇఎన్‌టి నిపుణుడికి చూపమని సలహా ఇచ్చారు. కొంతమంది మిత్రులను సంప్రదిస్తే ఇదొక మానసిక సమస్య అని, సైకియాట్రిస్టును సంప్ర దించమని సూచించారు. ఇంతకూ నా సమస్య ఏమిటి, పరిష్కార మార్గాలు ఏవి అన్న దానిపై అవగాహన కలినపంచ గలరు. - ఒక సోదరి, కావాలి.



జవాబు : అమ్మా డాక్టరు చెప్పినట్టు మీ సమస్యను మెనియర్స్ వ్యాధిగా భావించాలి. సహజంగా నిలబడినపుడు కళ్ళు తిరగడం, భూమి తిరుగు తున్నట్టు అనిపించడం లాంటి లోపాలను వెర్టిగో అంటారు. చెవిలో రకరకాల శబ్దోలు వినిపించడాన్ని టినిటస్ అంటారు. వినికిడి తగ్గడానికి టినిటస్, వెర్టిగో, ఇతర కారణాలు మూలం కావచ్చు. అయితే ఈ మూడు లక్షణాలు ఉంటే మాత్రం మెనియర్స్ వ్యాధిగా గుర్తించాలి. మానసిక ఒత్తిడి దీనికి ఒక కారణంగా చెప్పవచ్చు. అయితే అంత మాత్రాన ఈ సమస్యను మానసిక రుగ్మతగా భావించాల్సి న పనిలేదు. అలర్జీలు, తీవ్రమైన దగ్గు జలుబు, తలకు బలమైన గాయం తగలడం లాంటి కారణాల వల్ల ఈ సమస్య తలెత్తవచ్చు. కొందరిలో వంశ పారంపర్యంగా వచ్చే అవకాశం ఉంది. కాగా ఆటో ఇమ్యూన్ వ్యాధులు ఉంటే ఈ సమస్యల తీవ్రం అయే అవకాశాలు ఉన్నాయి. దీనివల్ల కొందరిలో భయం, ఆందోళన, డిప్రెషన్ తలెత్తే అవకాశాలు ఉన్నాయి. ఈ వ్యాధి నిర్ధారణ, చికిత్స కోసం చెవి, ముక్కు, గొంతు (ఇఎన్‌టి) నిపుణుడిని సంప్రదించండి. స్నేహితులు చెప్పినట్టు కాకుండా డాక్టరు మాట వినండి.

వ్యథ




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.